TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

UNIVERSAL LIBRARY
OU_204110
UNIVERSAL LIBRARY

Telugu-Poetry-Writing Made-Easy.

Useful for Beginners
and High School Students

BY

K. KODANDA RAMIAH,
Author of Sowgandhikapaharanam,
&c. &c. &c.

Printed at the Vani Press, Bezwada.

1919.

Copy Right Registered.

Price As. 8

Telugu - Poetry - Writing Made - Easy.

కవిత్వతత్త్వము

కవిత్వమభ్యసించువారలకు

హైస్కూలు విద్యార్థులకు నుపయుక్తము.

కర్లపాలెం కోదండరామయ్యచే

రచియింపఁబడి, ప్రచురింపఁబడెను.

500 ప్రతులు.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

జి. కే. స్వామిచే ముద్రింపఁబడియె.

1919.

కాపీరైట్ రిజస్టర్డు.

వెల 8 అణాలు

విజ్ఞప్తి.

చదువరులారా!

నా స్నేహితులలో నొకరు పద్యరచన నేర్చుకొననిచ్ఛగించి నన్ను నేర్పుఁడని యడుగఁగా, నాకంతటిశక్తిచాలకున్నను, సుహృదాభిలాష నెరవేర్తమను నుత్సాహమున నప్పకవీయాది లక్షణగ్రంథసహాయమున, నా నేర్చుకొలఁది నామిత్రునకుఁ దెలిపితిని. నేఁ జెప్పిన యంశములనన్నింటిని నాయన యొకపుస్తకమున వ్రాసికొనుచువచ్చెను. అట్లు వ్రాసిన యావ్రాతప్రతినిఁ జూచిన కొందఱది సులభముగనున్నదనియు, దానిని ముద్రింపించిన లక్షణము నేర్చుకొనఁదలచువారల కుపకరించుననియు నాతోఁ బలుమారు పలుకుటచే దాని నీపుస్తకరూపమున ముద్రింపించి ప్రచురపరచితిని. నాకించిత్ జ్ఞతచే నిందు దొరలిన లోపంబులకుఁ బెద్దలు మన్నించి, నాకుఁ దెలిపినచో, నింకొకకూర్పున వానిని సవరించుకొనియెద.

ఈపొత్తమునచ్చొత్తించుటకు సరిపడుకాగితమును నాకుచితముగనొసంగి దీని వెలువడఁజేయుటయందు సహాయమొసంగిన నామిత్రులు శ్రీయుత అయ్యంకి వేంకటరమణయ్యపంతులుగారికి నావందనశతంబులర్పించుచున్నాఁడ. ఇట్టివీరివిద్యాపోషణానురక్తి నూతనముగాదని లోకమెఱుంగు. ఆంధ్రులోకోద్ధరణకై భాషాసేవఁ జేయుటకుఁ బ్రథమసోపానమగు గ్రంథాలయవ్యాప్తియందు యావజ్జీవము ధారవోయుచు, నహోరాత్రములాతత్త్వమునే మననముఁ జేయుచున్న వీరిపట్టుదలయే యందుకు సాక్షి. వీరికిఁ బరమేశ్వరుండు పుత్రపౌత్రాయురారోగ్యైశ్వర్యముల ననవరతమొసంగుఁగాత.

ఇట్లు విధేయుఁడు,

బెజవాడ,
1-1-1919.

కర్లపాలెం కోదండరామయ్య,
గ్రంథకర్త.

శుభమస్తు.

శ్రీశారదాంబాయైనమః.

కవిత్వతత్వము.

1 వ. ప్రకరణము.

ఏదైన నొకవిషయమును జక్కని స్వకపోలకల్పితములగు కల్పనలతో మేళవించి, సరసపద సముదయముచే, భావము స్ఫురించునటులఁ బలుకుట కవిత్వమనఁబడును. కవిత్వము ఛందోవ్యాకరణనియమబద్ధమును, సముచితాలంకారశోభితమును నై చెలువొందును. అది "పదరచన," "పద్యరచన"యనునిరుదెఱఁగులఁ బ్రకాశించుచుండును. వచనరచనకు వ్యాకరణమును, పద్యరచనకు ఛందోవ్యాకరణములు రెండును బాటింప నవసరము. ఇటుల ఛందోవ్యాకరణములను బాటించి కవితారచన మొనర్చు విధానమును బోధించుపద్ధతికి "లక్షణ"మనిపేరు. ఆలక్షణమును సులభముగఁ దెలియఁజేయునది యీ "కవిత్వతత్వము."

పద్యములు పదములవలనను, పదము లక్షరములవలనను నేర్పడుచున్నవి. కవితానియమములను దెలుపు లక్షణగ్రంథములయం దక్షరములు గురువులనియు, లఘువులనియు ద్వివిధముగ విభజింపఁ బడినవి.

గురు లఘువులు.

I గురువులు:—"గురు"వనఁగా గొప్పదియనియర్థము. అనఁగా నిందుఁబలుకుటకు గొప్పగ (అనగా దీర్ఘముగ) నుండు నది యనితాత్పర్యము.

ఆ-ఈ-ఊ-ౠ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ-యాదీర్ఘాచ్చులును, వీనింగూడిన హల్లులును, పూర్ణబిందువులఁగూడిన యక్షరములును, విసర్గలఁగూడినవియు, ద్విత్వసంయుక్తాక్షరములకు ముందుండెడు వర్ణములును, నకారపొల్లు(న్) నుగూడినవర్ణములును, హల్లాంత్రతవర్ణము (త్ &c) లనుగూడినవియు, గురువులు.

ఉదా:— ఆ, కా, కం, కః, కన్ను, విద్య, కన్, రాట్.

సూత్రము:—గీ॥ నిడుదలగు ప్రాణులును వానిఁ ♦ బడసినట్టి
ప్రాణములు, ద్విత్వసంయుక్త ♦ వర్ణములకు
ముందువి, విసర్గహల్లాంత్ర ♦ పూర్ణబిందు
ప్రాతియుతంబులు గురువులై ♦ క్షితిని జెలఁగు॥

II లఘువులు:— "లఘువు" అనగాఁ దేలిక. అనఁగా నింపుఁదేలికగాఁ బలుకఁబడు వర్ణమనియర్థము.

అ-ఇ-ఉ-ఋ-ఌ-ఎ-ఒ- యీ హ్రస్వాచ్చులును, వీనిం గూడిన హల్లులును, లఘువులనఁబడును. ఉదా:— అ-క-కృ.

గమనింపు:—(1)ఋకారమచ్చు. కావున దానింగూడిన హల్లులు సంయుక్తాక్షరములు కావు. అందుచే నాయక్షరమునకుఁ బూర్వమునఁగల వర్ణము గురువు కానేరదు. ఉదా:— పితృ.

(2) ఊఁదిపలుకని సంయుక్తాక్షరములకు ముందుండెడు వర్ణములు లఘువులుగనే యుండును.

ఉదా:—1. అతఁడు స్వయంభుఁడు. (ఇందు "డు" లఘువు).

2. నా॥ ఆరామామునిమీఁది ప్రేమమున ("ది" లఘువు)

(3) ద్విత్వ సంయుక్తాక్షరములు, దీర్ఘాచ్చులఁగూడి యుండుట మొదలగు గురులక్షణములఁ గూడియుండనిచో లఘువు లేకాని గురువులుకానేరవు.

(4) "మాత్ర" యనఁగా రెప్పపాటు కాలమున నుచ్చరింపఁబడఁగలవర్ణము. ఇందులఘువు నొకమాత్రయనియు, గురువు రెండుమాత్రలనియు వ్యవహరింతురు.

(5) గురువునకు గు. ∪ } ఇవిసంజ్ఞలు.
లఘువునకు ల. । }

---

2 వ ప్రకరణము.

గ ణ ము లు.

"గణము" అనగా సమూహమని యర్థము. ఇందు (నియతములగు) గురులఘువుల చేరికవలనగణము లేర్పడుచున్నవి.

ఈగణములు నిసర్గగణములనియు, ఉపగణములనియు ద్వివిధము. అందు

A. నిసర్గగణములు:—

(1) ఏకాక్షరగణములు 2. గు ∪ (శ్రీ). ల । మ.

(2) ద్వ్యక్షరగణములు 4.

గగము	∪∪	గౌరీ	వగణము లేక లగము	। ∪	రమా
లలము	।।	సతి	హగణము లేక గలము	∪ ।	గౌరి

(3) త్ర్యక్షరగణములు 8.

మగణము	U U U	శ్రీరామా	నగణము	I I I	శివుఁడు
యగణము	I U U	గిరీశా	భగణము	U I I	ధారుణి
రగణము	U I U	రుక్మిణీ	జగణము	I U I	మహేంద్ర
తగణము	U U I	ధాత్రీశ	సగణము	I I U	కమలా

సూత్రము:-శ్లో॥ ఆదిమధ్యావసానేషు య,ర,తాయాంతి లాఘవం । భ,జ,సాగౌరవంయాంతి; మ, నౌతుగురులాఘవౌ॥

తా॥ ఆదిని, మధ్యను, అంత్యమున, వరుసగాలఘువును గలిగినచో య,ర,త గణములును, అవేగురువులైనచో భ,జ,స గణములును, అన్నియు గురువులైన మగణమును, లఘువులైన నగణము నగును.

B ఉపగణములు:—

(1) సూర్యగణములు 2.

హగణము U I రామ. నగణము I I I నృపతి.

(2) ఇంద్రగణములు 6

నలము	I I I I	ముకుందా	భగణము	U I I	శ్రీపతి
[illegible]	I I U	[illegible]	[illegible]	U I U	భూపతీ
సలము	I I U I	గణనాథ	తగణము	U U I	వారాసి

(3) చంద్రగణములు 14

రగురు	U I U U	కోమలాంగా	సహము	I I U U I	దివిజాధీశ
నగగము	I I I U U	కమలనాభా	రలము	U I U I	మానిచంద్ర
తగము	U U I U	రామామణీ	నహము	I I I U I	ఖగరుతేశ
సవము	I I U I U	త్రిపురాంతకా	తలము	U U I I	రాధాపతి
భగురు	U I I U	శ్రీరమణీ	భలము	U I I I	శ్రీలలన
నవము	I I I I U	దనుజహరా	సలలము	I I U I I	మనుజాధిప
మలఘు	U U U I	శ్రీలక్ష్మీశ	నలలము	I I I I I	మనుజవర

సూత్రము:- క॥ తగ న, హాములు రవు; లింద్రములు
నగ,నల,సల,భ,ర,త ; లింక ♦,నలల,తగ,సలా
నగగ, మలఘు, నవ, తల, సహా
భగురు,రగురు,సహా,సవ,రల,♦ భల,లిందులగుః॥

3 వ ప్రకరణము.

ప్రాసములు.

(1) "ప్రాసము" అనగా నొకపద్యపాదద్వితీయవర్ణము.

(2) ఒకపద్యమునఁ బ్రథమపాదద్వితీయవర్ణ మేహల్లు, లేక, యేహల్లులఁగూడియుండునో, దానితక్కినపాదములఁగూడ నట్టివేయుండవలయును.

(3) ప్రథమప్రాసాక్షరముద్విత్వమైనచోఁ దక్కినపాదములకు నట్లేయుండవలెను. సంయుక్తమైననునట్లేయుండవలెను.

(4) ప్రాసవర్ణమునకు హల్లుప్రధానమేకాని యచ్చు ప్రధానముగాదు. కావున నొకపద్యముయొక్క వేరువేరుపాదముల ప్రాసము లొకేవిధమగు నచ్చుఁగలవిగఁగాని, లేకవానిమిత్రవర్గములో నొకదానిఁగలవిఁగఁగానియుండవలెననువిధి లేదు.

(5) అఱసున్నతోఁగూడినవర్ణముతో శుద్ధవర్ణము ప్రాసముగ నిల్వవచ్చును.

(6) బిందుపూర్వమగు వర్ణమునకు బిందుపూర్వ వర్ణమే కడవెళ్ళ నిలుపవలెను.

(7) బిందుపరమగు వర్ణమునకు దీర్ఘాక్షరమూ ప్రాసముగా జెల్లును.

(8) ఱకావడిగలవర్ణముతో శుద్ధవర్ణము ప్రాసముఁ జేయవచ్చును. ఉదా:— శా॥ ఈ క్ష్మాస్థలి గొన్నదానిఁ గలఁగం దనుం బెఱ్చోటలేకుంటఁగా। జేతుల్వేయు వృథాభరంబగుచు॥ శా. హ.

(9) ఱకావడిగల వర్ణముతో వట్రువసుడిగల వర్ణము ప్రాసమొప్పును. ఉదా:— ఉ॥...సచా। గిత్రము దప్పకుండఁగఁబ రిక్షితుకాచినయట్లు రామమా। ధాతృరఘుక్షితీశులు॥ భా. ఆ.

(10) ద్రుతమునకుగానువచ్చిన పూర్ణబిందువు పూర్వమునఁగల వర్గయుక్తాక్షరములందొకవర్ణమునకుఁబదమధ్యస్థపూర్ణబిందుపూర్వంబగునావర్ణంబుతోఁ బ్రాసముఁ జేయనొప్పును. ఉదా:— శా॥ గంగానందనుఁ బోటు మెచ్చక గురుం గాదంచు నా ధాతనూ। జుం గీటాడుచు నీతఁ డెవ్వఁడొకొ యంచుం॥ (భా. శ.)

(11) లావత్తుగలవర్ణముతో శుద్ధవర్ణము ప్రాసము జేయవచ్చును. ఉదా:— శా॥ లోకత్రాణరతిం దదాదిమమహాలోక ప్రవేశోత్కభా। పాక్షిప్త ప్రథమద్వితీయ॥ (రా. పాం.)

(12) ధ, థలకుఁ బ్రాసము చెల్లును. ఉదా:— క॥ గంధవహాసుతుఁడు గవయుఁగ। మాంధరగతి నవ్వఁడు గు॥ భా. ద్రో.

(13) ద-ధలకుఁ బ్రాసము చెల్లును. ఉదా:- ఉ॥ కాదనకి ట్టిపాటి యుపకారముతక్కుఁ డేక విప్రసం। బోధనఁ జేసి॥ భా. ఆ

(14) వట్రువసుడిగలవర్ణముతో శుద్ధవర్ణము ప్రాసము జేయవచ్చును. ఉదా:— మ॥ ఘనశౌర్యుండును సింగరాయనరలోకస్వామికిఁ బుట్టి రా। మనృపాలాగ్రణి... ॥ (వసు)

(15) సంధిలో మార్పుఁ జెందినిలిచిన వర్ణమునకు శుద్ధవర్ణము ప్రాసముగ నిల్పఁ జెల్లును. ఉదా:- మ॥...విశే। షంబును తింపఁగాఁగలర సజ్జనసజ్జభవద్విభావనా। ప్తింబరిపూర్ణమై॥ వ. సు.

(16) "ఋ-ర"లకుఁ బ్రాసము చెల్లును-ఉదా:—క॥ ఆ ఋషిపుత్రుఁడు గట్టిన । చీరలు మృగులములు......॥ (భా-అ)

(17) "ఱ-ర"లకుఁ బ్రాసముఁ జేయనగు. ఉదా:— క॥ చ ల్లాటమాడు మోహాము। లేల్లైవ ర్తిల్లునమ్మహీసురు...॥ పాం.

ఈ ప్రాసముఁ గూర్చి రాదని యప్పకవి చెప్పియుండెం గాని, పూర్వకవి ప్రయోగములు కాన్పించుట చేతను, ఆధునికకవులు విరివిగా వాడుట చేతను, నుచ్చరించుటయం దంత గా భేదము గానుపింపమిని నీప్రయోగము గ్రాహ్యమే యగు.

(18) తమంతఁ దాము ద్విత్వంబులైన వానితోఁ బ్రాసము ఁ పలఁగలిగి సంధివశమున ద్విత్వములుగ నేర్పడునవి ప్రాస ముగనుండవచ్చును. ఉదా:—ఉ॥ మున్ను గనన్న గాత్మజకు ముద్రి కపైఁ బతి పేరు సూడఁదోఁ। చెన్న పుఁజూచి నట్లు...॥ (వసు)

(19) ల-ళలకుఁ బ్రాసము చెల్లును. ఉదా:—చ॥ కలి కలు లేఁజిగుళ్ళునవ కంపుటనంటులు కప్పురంపుతి । ప్పలునన గుత్తులుగ ...॥ (వసుచ)

(20) యడాగమమున వచ్చిన యకారమునకు లఘు యకారము ప్రాసముగఁ జెల్లును.

(సంధి లేనిచోటనున్న అకారమునకు యకారము వచ్చుట యడాగమ మనంబడు. లఘుయకారమన పుట్టుకతో నున్న శుద్ధవర్ణము)

ఉదా:—ఉ॥ ఆమొదనొక్క నర్మసచివా గ్రణి యిట్లను నోయ ఖండతేజోయుతయద్భుతంబొకటి చూచితి... ॥ (వసుచ)

(21) ఒకేయనునాసికమును గూడినప్పుడు క-చ-ట-త-ప వర్గములయొక్క వట్రపోల్లు లాయావర్గముల మూఁడవయక్షర మునకుఁ బ్రాసముగ నిలువఁ జెల్లును. ఉదా:- — గీ॥ దిఙ్మహితకీర్తి యర్జున । యుగ్మభేది ॥ (అప్పకవి)

(22) ంబ-మ్మలకుఁ బ్రాసము చెల్లును. ఉదా:— గీ॥ కమ్మ తావులు వెదజల్లు నంబుజములు ॥ (అప్పకవి)

గమనింపు:— ఈ **21, 22** సూత్రములయందుఁ జెప్పిన రెండు ప్రాసములు అప్పకవీయముననే కన్పట్టుచున్నవి. కానియితరపూర్వకవిగ్రంథములనెందును నిట్టిప్రయోగములు గాన్పించుటలేదు.

(23) స-షలకుఁ బ్రాసము చెల్లుననుటలో షకారముగలపదమునకు సకారముగల రెండవరూపముగూడ నుండిననేయొప్పునుగాని లేకున్న నొప్పదని కొందఱియభిప్రాయము. అందున కుదాహరణముగ సాంబవిలాసములోని

"క॥ విసరాంబుజమిత్రునకు న్విషమశిలీముఖసహస్రనిభగాత్రునకున్ ॥"

అను పద్యముగూడ వారివాదముననే బలపరచుచున్నది. ఎట్లనిన "విషము" అనుపదమునకు "విసము" అను రెండవరూపముగూడనున్నది. కావున స-షవర్ణములయం దొకటి ప్రాసముగనున్నప్పుడు రెండవవర్ణముగలిగినట్టియు, వదేరూపముగల్గి రెండవరూపము లేనట్టియు, పదము ప్రయోగింపఁబడినట్లు సనాతనాంధ్రగ్రంథములనుండి యుదాహరణములు దొరకువరకు నిట్లేయుప యోగింపవలసియుండును.

(24) న-ణలకుఁ బ్రాసము చెల్లును. కానిదీనికిఁ గొన్ని భేదాభిప్రాయములుగలవు. అవి యెవ్వియన:— ణవర్ణముగలపదములోని ణవర్ణమునకుఁ బూర్వమునగలవర్ణము ఱ్రావడిఁ గలదిగనుండిననేగాని లేకున్నఁ జెల్లదని కొందఱియభిప్రాయము. కాని యప్పకవియుదాహరణముగనిచ్చిన శృంగారషష్ఠకములోని క॥ వినుమతిగుహ్యము నారా। యణకవచముభక్తవాంఛితార్థప్రదమై ॥ యనుపద్యముంజూడ వారియభిప్రాయమునకు వ్యాఘాతముకన్పడుచున్నది. కానిమఱికొందఱియభిప్రాయముగు "సంధికిఁ బూర్వము నవర్ణముకలిగినఁగాని, లేక నవర్ణముగలిగిన మరియొకరూపముండినఁగాని నవర్ణమునకు ణవర్ణము ప్రాసముగఁ జెల్ల" దనునది సమంజసముగఁ గన్పడుచున్నది. ఏలయన

నప్పకవి తానుదాహరణముగ నిచ్చినవితప్ప తక్కిన సనాతనాంధ్రగ్రంథములనుండి గైకొనిన యుదాహరణములన్నియు నీవాదమును స్థిరపరచుచున్నవి. కావున నీవిధముగాఁ బ్రయోగించుటయే యొప్పిదము.

(25) ల-డలకుఁ బ్రాసము చెల్లును. ఉదా:— చ॥ చిలుకలుకూయునో చెవులు చిల్లులు వోవఁగనంచు నెన్నఁడు । న్వాడలఁ ముసందునో ... ॥(ఆంధ్రనై)

ల-డలకుఁ జెల్లుననుటయేగాక, స-షలకు విధించిన ప్రకారమే చూచి ప్రయోగింపవలెను పైయుదాహరణముగూడ నీవాదమునే స్థిరపరచుచున్నది. ఏలయన "వెడలు" నకు "వెలలు" అను రెండవరూపముగూడఁగలదు.

(26) ద-డలకుఁ బ్రాసము సేయవచ్చును. సులక్షణసారగ్రంథకర్త "క॥ ద-డలకు భేదము లెన్నక। వడియును బ్రాసంబులిడఁగ వచ్చును కృతులన్"॥ అని స్పష్టముగఁ బల్కుచున్నాఁడు. మరియు శ్రీనాథుని వీధినాటకమున "ఉ॥ కందుక కేళిసల్పెడి ప్రకారమునం బురుషాయితక్రియా। తాండవ కేళిసల్పెడివిధంబున॥" నని ప్రయోగము కాన్పించుచున్నది. మరియు నప్పకవి యీప్రాస మప్రశస్తమని చెప్పుచు "ఉ॥ కెడుకొని వేడి బాష్పములు గ్రమ్మ పయింబడి పర్వభీతిమై । నడరుచు విన్నవైనహ్రాదయంబునఁ బొల్పగు శారయష్టిపై। యొదదడియాగ ...... " అని రామాయణమునుండి యెత్తి వ్రాసినాఁడు. కాని, స-ష, ల-డ, న-ణలకువలె "రెండురూపములు కలిగిగాని, లేక వృత్తికిఁ బూర్వముతక్కిన పాదములఁగల ప్రాసాక్షరమువంటివర్ణము కలిగిగాని" యుండనటువంటి పదప్రయోగములు పై యుదాహరణముల రెంటియందుఁ గన్పడుచున్నవి కావున ద-డలకుఁ బ్రాసము చెల్లును.

(27) రధరభస్వేదనే ధాతుయోగమైనప్పుడుమాత్రము లవర్ణమునకు రవర్ణము ప్రాసముగఁ జెల్లునుగాని, లేకున్నఁ జెల్లదు. ఉదా: శా॥... క స్త్రీచర్చనపాంబునన్ దనకు కేల్ గోపక సువర్ణత్వాకే । ఖాలిప్స శశికత్రిఁజూపసతేఁను ...॥ (కాకు).

---

4 వ ప్రకరణము.

యతులు.

"యతి" యనఁగాఁ బద్యచరణాదివర్ణమునకుఁ బాదమధ్య నియమితస్థానమున నుండెడివర్ణమునకు సంబంధముఁ గూర్చుట.

యతి యను పదమునకు సమానార్థపదములు:— విరతి, విశ్రాంతి, విశ్రామము, విరమణము, విరామము, విరమము, వళి, వడి, విశ్రాంతి యనునవి.

స్వరయతులనియు, వ్యంజనాక్షరయతులనియు, నుభయయతులనియు యతులు మూఁడువిధములు. అందు

1 స్వరయతులు:—

(1) స్వరమైత్రివళి:— అ-ఆ-ఐ-ఔ లును; ఇ-ఈ-ఋ-ౠ-ఎ-ఏ-లును; ఉ-ఊ-ఒ-ఓ లును దమలోదాము సంబంధములుగ యతిస్థానములనిల్చును. ఉదా:— చ॥ ఒనర హిమావకుంఠనములూడ్చి తెమల్చినపత్త్రిభంగముల్ ॥ (వసుచ)

(2) స్వరప్రధానవళి:— ఒకశబ్దముయొక్క అంత్యలఘువు సంధివశమునఁ దరువాతి యచ్చుతోఁ గూడినప్పు డా యచ్చునకే యతిఁ గూర్పవలెఁగాని హల్లునకుఁ గూర్పరాదు. ఉదా:— మ॥ అరవిందోదరమూర్తి భానుఁడపు డూష్మాంతంబుగా సంకుచత్ ॥ (వసు)

(3) లుప్తవిసర్గస్వరవళి:— సంస్కృతభాషయందుఁ గల అదంతసాంతశబ్దములతో, అత్తు మొదటఁగలశబ్దములు సంధి జేసినప్పుడు ప్రాప్తమైన ఓత్వమునకు అ-య-హ లు చెల్లును. ఉదా:— A. ఉ॥... అన్యోన్యవిరుద్ధభాషణము ♦ లాడినఁ దద్బలమాతఁడుఁ దెఢిన్ ॥ (భా.వి.) B శా॥ ... బా। హోపాటచ్చర రామదాసతవదా♦సోహ మ్మరున్నందనా॥ (మ-శ)

(4) ఋవళి:—ఋవర్ణముతోఁగాని, ఋకారముగలయితర హల్లుతోఁగాని ఇత్వేత్వములఁగూడిన రవర్ణము యతిగానమకి వచ్చును. ఉదా:— A. సీ॥ ఋత్విజుండవ్విచా♦రించిపూజించి తే॥ (భా-స). B. శా॥ శ్రీవజ్రాంగియజాతశత్రుఁడు మహీ ♦ భృన్మాత్రుఁడేచూడఁగన్ ॥ (విజ)

(5) ఋత్వసంబంధవళి:— అ-య-హ లు ఇత్వేత్వములఁగూడి ఋకారముతో యతిఁగూడఁ జెల్లును.
ఉదా:—సీ॥ ఇచ్చియిష్టాన్న సం♦తృప్తులుఁగాఁ జేయు...॥(మను)

(6) ఋత్వసామ్యవళి:—వట్టువసుడిగలయొకహల్లు వట్టువసుడిగల యేయితరహల్లుతోనైన యతిగా నిల్పఁ జెల్లును.
ఉదా:—గీ॥ పృతనభవదసినని దెగి ♦ కృష్ణరాయ. (ఆముక్త)

(7) వృద్ధివళి:—సంస్కృతపదములతలకట్టుపైఁగదియు పదాదివక్రములకు (ఎ-ఏలకు) సంధిలో వచ్చు వక్రతమములకు (ఐ-ఔలకు) నుభయముఁ జెల్లును. ఉదా:— A. ఉ॥... భో। గైకపరాయణులు పురుషు♦లంగజుఁడు ప్రతిమాన చేష్టిత... భా. వి.॥ B. శా॥ ...లో। కైకత్రాణుని రామునింగనుముని♦కీబుద్ధిగాకుండినన్ ॥ రా.

II వ్యంజనాక్షరయతులు:—

(8) ప్రాణివళి:—హల్లుతనకుఁదానే యతిస్థానమున నిలుచును.

☞ ప్రతివాల్లులోను నచ్చుభాగముకొంత వాల్లుభాగముకొంత యుండు నుగాన యతిఁగూర్చునప్పుడు దానిలోనివాల్లునకు నచ్చునకుఁగూడమైత్రి యుండునట్లు సదాగమనింపవలెను. కాని యీరెంటిలో నేదియోయొకటి మిత్రముగానుండినపనికిరాదు. ఏవిధమగుయతిఁగూర్చుచున్నను నీస్వరమైత్రి చెడకుండునట్లుచూడవలెను.

ఉదా:— మ॥ ననునువ్వొత్తుగఁ బాఱమీఁటితివినా♦నా ధైర్యసామగ్రి ... ... ॥ (వసు)

(9) వర్గయతి:— ప్రతివర్గమునఁగలవర్ణములు, నాయా వర్గముల యనునాసికముతప్పతక్కినవి, తమలోఁదాముయతు లుగ నిల్వఁజెల్లును. ఉదా:— చ॥ బలితపుగుబ్బగుబ్బలు ల పైనిర వ్రొంది మెఱుంగుదీఁగచే ॥ (వసు)

(10) బిందుసంబంధవళి:— ప్రతివర్గమునను, ననునా సికాక్షరముగాక తక్కినవర్ణములు పూర్ణబిందుపూర్వములై తమయనునాసికముతో యతిఁగనిల్వఁజెల్లును.

ఉదా:—గీ॥ మంజువాణీవిలాసనం♦పదలసవియె॥ (వసు)

(11) తద్భవవ్యాజవళి:— జ్ఞవర్ణమునకు న- ణలుసం బంధించును. ఉదా:— సీ॥ నారాయణాంబక♦జ్ఞానసారంబక.

గమనింపు:— తద్భవవ్యాజమనగా సంజ్ఞ, యాజ్ఞ, విజ్ఞాపనము, విజ్ఞా నము అనుసంస్కృతశబ్దములు తద్భవములైనప్పుడు వరుసగా సన్న, యాన, విన్నపము, విన్నాణము అని రూపములేర్పడును గనుక నీకారణమునవచ్చు జ్ఞవర్ణమునకు నవర్ణము సంబంధించునని తెలియావలెను.

(12) విశేషవళి:— క-ఖ-గ-ఘులు జ్ఞవర్ణముతో నన్యో న్యము యతిగానుండనొప్పును. ఉదా:— క॥ జ్ఞానికినుపదే శవిధిఁబ్ర♦కాశముసేయం ॥ (భా-శా)

(13) బిందుసంబంధవళి:— త-టవర్గ,లనునాసికములు

తక్క-తక్కినవి, పూర్ణబిందుపూర్వములై యనోన్యన్యముయతు
ల నిలువవచ్చును. ఉదా:— శా॥ ... చం। దాలంబండునొక
ప్పుడుందరుగ దిండ్టంబాడియుం బంటయుఀ ॥ (మను)

(14) అనునాసికవళి:— పూర్ణబిందు పూర్వములైన
ట-ఠ-డ-ఢ-త-థ-ద-ధలు న-ణలకుఁజెల్లును. ఉదా:—క॥ ...
మహీమం।డలమెల్లను జూచినాఁడ నాఁడునఁదం।ద్రా॥ (రామా)

(15) ముబిభక్తియతి:— తత్సమపుంనపుంసక పదాం
త మువర్ణములకు పు-ఫు-బు-భులు యతిగనిల్వఁజెల్లును.
ఉదా:-క॥ ... । పుట్టినసదసద్వివేకముులుగల్గినదా॥ (భా-ఆ)

(16) మువర్ణవళి:— పు-ఫు బు-భులకు మువర్ణము
యతిగనిల్వఁజెల్లును. ఉదా:— సీ॥గీ॥ పుష్పఫలప।త్రజలమా
।త్రములశరీర ॥ (వసు)

(17) మవర్ణవళి:— బిందుపూర్వమైన య-ర-ల-వ-
శ-ష-స-హాలకు మకారము యతిగనుండవచ్చును. ఉదా:—
చ॥.. సం।హారణగుణాభిరాముఁడగుమైలముభీమునఖడ్గసృష్టికిఀ॥

(18) ఋజువళి:— హావర్ణముతో యవర్ణము సంబం
ధించును. ఉదా:— గీ॥ హంసవాహనజనక దయాసము।ద్ర॥

(19) భిన్నయతి:— గుడుసుపైనుండే ।క్రియమీాదయా
ముడివచ్చినచో ఇ-ఎ-హి-హేలుదానితో యతిగసంబంధించును.
ఉదా:ఉ॥ఎట్టి।పదోష వేళజనియించినవాఁడనృగాకచం।ద్రమా॥

(20) అభేదవర్గయతి: —A· "ప-ఫ బ-భ-వ"లకు యతి
గూర్పనగు. ఉదా:— చ॥...సూనృత।వ్రతయొక బావిమేలు
మఱి బావులు నూఱిటికంటె...॥(భా.ఆ).

B· ల-ళలకుయతిగూర్పనగును. ఉదా:—చ॥ లలిత

కృశోదరంబుతర♦ళత్రివళీ యుతరోమరాజియుఁ ॥భా.

(21) ల-డలకుయతి యదుకవచ్చునని యప్పకవి చెప్పుచును దాహరణముగ "గానకళాలసత్కలాప♦డంబగోప ॥" యనితానేయిచ్చినాఁడు. మఱియు కవిజనాశ్రయమున ॥గీ॥ లలితవీణారవంబుతో♦షట్క సరియు, యనియుఁగలదు. కాని పూర్వకవిప్రణీత కావ్యములనుండి యొకయుదాహరణమునైనం జూపియుండనందునను, నట్టిప్రయోగము లెందును గానఁబడమిని, నిట్టియతిఁగూర్పరాదని కొందఱు పెద్దలనుచున్నారు. కావున నిట్టి వివాదాంశములను సాధ్యమైనంతవరకుఁ గృతులఁ జొరనీకుండఁ జూచుటయే మంచిది.

(22) ర-లమైత్రి:—ఈమైత్రి చెల్లదు. చెల్లునని సులక్షణసారమునంగలదు. కాని పూర్వకవిప్రయోగము లందుఁ జూపఁబడలేదు. సనాతనాంధ్రకవికృత భాగవతాది గ్రంథములయందును నీప్రయోగము కాన్పింపదు. మఱియు "గోలంబాలకరోమర్తుగ్రుంకి బిసవల్లీ♦ల్లుద్నిమ్మతూఁటాడి" యనియు, "గాయంపకాళ్లదౌ♦లకయమున్నే" యనియు రామరాజభూషణుఁడు వసుచరిత్రయందు వ్రాసినట్లు గొందఱు పల్కెదరు. కాని వానికి "లోలంబాలకరోమర్తుగ్రుంకిబిసవల్లీ♦ల్లుద్నిమ్మతూఁటాడి" యనియు, "కలహంసకాళ్ళద♦పులకమున్నే" యనియు సరియగు పాఠములని పెద్దలుచెప్పుచున్నారు.

(23) ప-న లకు మైత్రి చెల్లదు. చెల్లుననియు "ఆ॥ గురునితంబ్రడీలోక♦పాలుండుయాదవ॥" అని పూర్వకవిప్రయోగమున్నదనియుఁ గొందఱందురు. కాని దానికిసరియగు పాఠము "మదునితంబ్రడీలోక♦మాన్యుండయాదవ॥" అని పూర్వము ముద్రింపఁబడినగ్రంథములఁ గన్పట్టెడిని.

(24) కాకుస్వరయతి:—ప్రశ్న, నిశ్చయ, సందేహార్థంబులందువచ్చు శబ్దాంత్యాక్షరమునకు (అనఁగాఁగాక్వర్థమందువచ్చినయక్షరమునకు) అ-య హలు చెల్లును.

ఉదా:— గీ॥ ఈశ్వరేశ్వరుండ వీ♦వే రమేశ॥

(25) ఊష్మవిశ్రాంతి:— శ-ష స లన్యోన్యముయతులఁ నిల్వఁజెల్లును. ఉదా:—మ॥ స్తనయుగ్మంబతనుత్వమొందెనధరో♦ష్టంబిక్షుధర్మస్థితిన్॥ (వసుచ).

(26) సరసయతి:— శ-ష-సలు, చ-ఛ-జ-ఝలతోను; హ-యలు, అకారముతోను యతి సేయవచ్చును. ఉదా:—
1. ఉ॥ చెన్నుగనన్న దీపులినశ్శీతుల దాగిలిమూతలాడుచుర్ ॥ వసు
2. ఉ॥ ఆనరలోకపాలకుమహాహమహాసియభుజోపగూహన ॥ వసు.

(27) రేఫద్వయమైత్రి:— ఱ-రలకు మైత్రి చెల్లును.
ఉదా:—ఉ॥...పదా। ఱ్వాన్నె పసిండి మేడలకు రాబనియేమి॥ విజ.

గమనింపు:— పింగళిసూరనాదిమహాకవులు ప్రయోగించినను, అప్ప కవి మొదలగు కొందఱులాక్షణికులు రేఫద్వయమైత్రిచెల్లదని వాదించుచున్నారు. కాని ఆవిధముగా వాదించునప్పకవియే "సీ॥...ఱాతికన్న సకలాతుఁగములవిఱుఁద" అనియు నింకననేకచోట్లను దద్భేదము నేగమనింపక ప్రయోగించినాఁడు. మఱియు, నాధునికకవులలోఁ బెక్కురీప్రయోగము నవలు సమ్మతించుచుండుటచేతను, రచనాసౌలభ్యమునకొకింతసహకారియనియెంచి యు, ర-ఱ లుచ్చరించునప్పుడు శ్రుతికి విశేషభేదము తోపకుండుటచేతను నీప్రయోగ మొప్పిదమనియే తెలిపితిని.

(28) సంయుక్తయతి:—ఒకటిగాని, అంతకన్న నెక్కుడుగాని, వత్తులుగలవర్ణమున్న యెడల నావర్ణముతోఁగాని, దానికిగలయేవత్తుతోఁగాని, యతిగూర్పవచ్చును. ఉదా:— చ॥...
యూ। ర్జితరుచినింపుఁగా నుదలఁ జెందినరాపిడి ... ॥ వసు

(స్రగ్ధరాదివృత్తములలో మూఁడుచోట్లయతులు దగులు నెడఁ బ్రథమమునందు సంయుక్తాక్షరమున్నచో, దానికి రెండవచోట నేవర్ణము యతిగనిలుచునో, తక్కినచోట్లఁ దత్సంబంధవర్ణముండవలెనే గాని, ప్రథమసంయుక్తవర్ణముంజూచినిలుపరాదు).

(29) అంత్యోష్మసంధివళి:— పొల్లులతో హావర్ణముకలిసిన నదికనుపడుచున్నను, లోపించినను నా హావర్ణముతోఁగాని వత్తుయొక్క సంబంధవర్ణముతోఁగాని యతిగూర్చవచ్చును
ఉదా:—సీ॥ హిమశైలసురసరిద్ధీరవర్ణాకార.

(30) వికల్పసంధియతి:— పొల్లులు, హల్లులతో సంధి జేసినప్పుడు రెండురూపములు ప్రాప్తించినచో నా రెండువిధములకు సంబంధవర్ణములు యతిగానిలువవచ్చును.
ఉదా: — సీ॥ తపనీయగోత్రభృన్మహితధర్మ.

"మయటునిత్యం" అనువచనప్రకారము మయపదము నిత్యసంధియగును కావున చిన్మయాదిశబ్దములకు మాత్రము మయపదమే నిత్యముగనుక మవర్గము, నవర్గముగాక, తవర్గమునకు యతిచెల్లదనియెఱుంగునది.

III ఉభయయతులు:—

(31) యుష్మదస్మచ్ఛబ్దవళి:— యుష్మదస్మచ్ఛబ్దములకు నచ్చుసంధించితే నేర్పడినవర్ణమున కుభయముం జెల్లును. (ఉభయమనగా నచ్చు, హల్లు ఈ రెంటిలో దేనితో నైననుయతి యనుకవచ్చునని యర్థము). ఉదా:— క॥ ప్రస్తుతఫణిసత్రభయ। త్రస్తాత్ములమైనయుష్మదాదుల కెల్లన్॥ (భారత-ఆది)

(32) పరరూపవళి: — *శకంధ్వాదిపదమధ్యసంధియుక్తవర్ణమునకచ్చునుహల్లును జెల్లును. ఉదా:— ఉ॥...సారంగవరేణ్యముల్పులుకిహస్తములించుకసాచి ...॥ (చంద్రికా)

(*శకంధు-కర్కంధు-కుద్దాల, అలక్త-పర్కటు-లాంగలీషా-హాలీషా-మనీషా-పతంజలిః-కులిత్థల-ఉష్ణీష-కుంజర-మస్తిష్క-కులట-సారంగ-వేదండాదులు శకంధ్వాదులు)

(33) ప్రాదియతి:— ఉపసర్గలతో నదికినపుడుహల్లును, అచ్చునుజెల్లును. ఉదా:— అబ్జయోనిరజోగుణంప్రాప్తిదనరు.

ఉపసర్గలు:— ప్ర-పర-అపి-సం-అను-సు-ప్రతి-నిర్-దుర్-అధి-వి-ఉప-అభి-ఉత్-అతి-ఆ-పరి-అవ-అప.

(34) నిత్యసమాసయతి:— నిత్యసమాసశబ్దములగు కర్ణాటాది పదమధ్యసంధియుక్తవర్ణమున కుభయము జెల్లును.

ఉదా:—ఉ॥...రామాయణము(న)రచించినమ◆ హాత్ములనాత్మ
దలంచెదన్॥

కర్ణాట- వనాట- వనాళ-ద్వీప- అంతరీప- నాస్తి- పదార్థ-అనేక అన్యోన్య- జనార్దన- నాక- విశ్వామిత్ర-అపోశన-స్వాంత-ఏకాంత - నారాయణ-వాతాయన-ఉపాయన- రసాయన-రామాయణ-మార్తాండ-ద్వారాదులు కర్ణాటాదులు.

భద్రాయిత, కుమారాయిత శబ్దములు క్యజ్ ప్రత్యయాంతములగుటచే సంయుక్తమిశ్రములుగాని, నిత్యసమాసములు కావు. ఆకారణముచే వీనికి వ్యంజనయతియే చెల్లును. ఉభయము చెల్లవు.

(32) దేశ్యనిత్యసమాసయతి:—దేశ్యనిత్యసమాసశబ్దములగు*రూపఱ మొదలగు పదమధ్యసంధియుక్తవర్ణమునకు నుభయముఁ జెల్లును. ఉదా:— చ॥(గ)ర్చుఅభవదీయరక్షణము◆నందవెలుంగుచునుండునట్టి...॥(భార-అర)

*రూపఱ- పెంపఱ- పెల్లఱ-ఏపఱచుట-క్రిక్కిఱిసుట- క్రచ్చఱ -యుక్కఱ-చూపరి-ఇత్యాదులు దేశ్యనిత్యసమాసపదములు.

(33) నిత్యయతులు:—"పని" అను శబ్దముతోఁ గదికిన పూర్వపదముతుదియక్షరమున కుభయముఁ జెల్లును.

ఉదా:—క॥ పెట్టఁడునారకమార్గం। బెట్టిమహాక్రూర కర్ముఁ◆డేనియుఁ దుద ని। ట్టట్టనక నెమ్మనంబున। నెట్టనహరిఁదలపఁగలిగె ◆ నేని మహాత్మా॥

(34) రాగమసంధియతి:— "ఆలు" అనుశబ్దమునొక్క మొదట"రా"గమమువచ్చినయెడల నుభయముఁ జెల్లును.
ఉదా:— ఉ॥...యే। కాంతమునందునున్న జవ◆రాంద్ర నెపంబిడిపల్కరించులాగింతియెగాక॥ (మను)

(35) విభాగవళి:— పరిమాణార్థమగు "ఏసి" అను శబ్దము పూర్వశబ్దముతో సంధింప నుభయముఁ జెల్లును.

ఉదా:—ఋషులపాలిటి వేయింత • లేసి పనులు॥ (కాశీఖం).

(36) నామాఖండవళి:—అప్ప, అయ్య, అన్న, అరసు, అవ్వ, అమ్మ, అక్క, ఆయి ఈపదము లనుకుసంధులకు నుభయముఁ జెల్లును. ఉ॥...సాహిణిమా।రప్పను దానమున ఘనుఁడు•రాజునటంచుఁ ॥

(37) పంచమీవిభక్తివిరామము:— కంటె, కన్న అనువిభక్తు లదికిసవర్ణములకు నుభయముఁ జెల్లును. ఉదా:—1 చ॥క్రతుపునయాజకోత్తముల•కన్నఁ బ్రసిద్ధులుసర్వవిద్యలఁ॥ భా-ఆ. 2 క॥...హైహయు।కన్నఁ దోర్వీర్యగర్వమెక్కు•డగు భార్గవు॥.

(38) ప్లుతవళి:—భీతి, శోక, తర్క, గీత, దూరాహ్వాన, సంశయార్థంబులఁ బలుకునప్పటిప్లుతమునకునుభయముఁ జెల్లును.

ఉదా:— ఉ॥ ఎవ్విధిగాంతుఁ జెప్పగద•వే నెరువెద్ది శుభంబు నీకగుఁ॥ (శోకము-మనుచ).

(ఒకమాత్రకాలము హ్రస్వము; రెండుమాత్రలకాలము దీర్ఘము, మూఁడుమాత్రలకాలము ప్లుతమనఁబడును. మాత్రయనగా నొకరెప్పపాటు కాలము.)

(39) ప్లుతయుగవిశ్రామము:— ప్లుతాక్షరములు వేరు వేరు హల్లులైనను, స్వరమైత్రిఁ గలిగినచో యతిగ నిల్వఁ జెల్లును.

ఉదా:— ఉ॥... వేరొకవేల్పుగొల్వ, నీ వేగతి, కావవే, రఘుప•తీ! శరణాగత వజ్రపంజరా! ॥

(40) ప్రాసయతి:— ఒకపాదమునఁగల యతివర్ణద్వితీయాక్షరములు ప్రాసముగానుండఁ జెల్లె నేని, దానికిఁ బ్రాసయతియనఁబడును. ఈప్రాసయతి గీత, సీసములకును, లయవి

భాతి, లయవిహారి మొదలగు మాలికావృత్తములకును జెల్లును. తక్కినవానికిఁ జెల్లదు.

ఉదా:—గీ॥ దనుకడిందుపడదు♦మనసునాకు ॥రామా॥

ప్రాసయతు లదుకునప్పుడు ప్రథమమునఁ బ్రాసపూర్వాక్షరము గురులఘువులం దేది యుండునో తర్వాతస్థానములయందును నదియేయుండవలయును.

(41) అఖండయతి:— ఒకహల్లు పాదాదిని గాని, విశ్రమస్థానమునఁ గానియుండి, రెండవచోట శబ్దాంత్యమునఁ గల అదేహల్లుతోఁ గూడిన తరువాతి యచ్చునకు యతిఁ గూర్పవచ్చునని కొందఱు లాక్షణికులభిప్రాయపడుచున్నారు. దీనినే అఖండయతియందురు. కాని యిదేయుండవలెనని సిద్ధాంతీకరించినచో యతులకు నింతకుముందు నిర్ణయించిన కొన్నికట్టుబాట్లకు భంగము సంభవించును. అదిగాక శ్రుతికటువుఁ గూడ నుండునని తలంచెదను. మరియు యతిప్రాసనియమములు శ్రుతికి సుఖమునిచ్చుటకేర్పరుపఁ బడియున్నవి. కావున నీయఖండయతి మానుటయే యుక్తము.

భాస్కరరామాయణాది గ్రంథముల(" ఉ॥...రాఁవే! మన్నఁ గోరంత లేదు మణి ♦ మండన ముఖ్యములైన కానుకల్ "॥రామా॥) నక్కడక్కడ ప్రయోగములు కానవచ్చుచున్నవి. కాని యామహాకవులు ప్రమాదవశమున వానిని బల్కియుండవచ్చునని తలంచెదను.

పైనిచ్చిన "ఏ-మన్న" అనుదాని నుచ్చరించునప్పుడు "మ" అను అక్షరములోనున్న "అ" అను దానినే యూఁదిపలుకు చున్నాముగాని, మకారమును వత్తిపలుకుటలేదు. కావున నట్టియతియొప్పిదమున వలనుపడదు

యతిప్రాసనియమము లక్కర లేదను నీకాలమున నీతఁడు కొందఱుకవులుసమ్మతించినదానినిఁ గూడ నీవిధముగ వలదనుచున్నాఁడని నన్నుఁ గొందఱు పెద్దలు నిరసింతురని నాకుఁ దోఁచకపోలేదు. కానియీకట్టుబాటులు ప్రస్తుతకాలమునకే కావుగనుక నేనిట్టు చెప్పవలసివచ్చినది.

5వ ప్రకరణము.

ప్రత్యయములు.

ఉక్త, అత్యుక్త, మధ్యమ, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి ఉష్ణిక్ అనుష్టుపు, బృహతి, పఙ్క్తి, త్రిష్టుపు, జగతి, అతిజగతి, శక్వరి, అతిశక్వరి, యష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సుకృతి, అభికృతి, ఉత్కృతి, ఇవి వరుసగా 1 మొదలు 26 ఛందములకుఁ, బేళ్ళు. ఈ యిరువదియాఱుఛందముల ౧౩౪౨౧౭౭౨౬ విధము లగుసమపాద వృత్తములు పుట్టినవి. వీని నెఱుంగుటకు వృత్తసంఖ్య, ప్రస్తార, లగక్రియ, అధ్వ, నష్ట, ఉద్దిష్టములని ప్రత్యయము లారువిధములుగలవు.

అందు (1) వృత్తసంఖ్య, 26 ఛందములఁబుట్టు వృత్తములను ప్రతిపాద క్లుప్తవర్ణములను నెఱింగించును. (2) ప్రస్తారంబు, తద్వృత్తగురు లఘుస్థానంబులఁ దెలుపును. (౩) లగక్రియ ప్రతిఛందో గ్రథితవృత్తంబుల భేదంబులఁ దెలుపును (4) అధ్వంబు, ప్రస్తారంబునకు సూచికమైయుండు. (5) నష్టంబువృత్తం బిన్నియవదని తెలిసినచోఁ దద్గురులఘుస్థితిం దెలుపును. (6) ఉద్దిష్టంబు వృత్తగురులఘువులఁదెలిపినచో నీఛందంబున నిన్నియవ వృత్తమని తెలుపును.

(౧) వృత్తసంఖ్య:— (1) ఏఛందమునఁబుట్టిన వృత్తపాదములకెన్ని యక్షరములుండును ?

ఎన్నవఛందమున నని యడుగుదురో యాఛందవృత్తముల కాఛందముయొక్క సంఖ్యయెంతో యన్నియక్షరములే యుండును.

ఉదా:— 1 వ ఛందవృత్తపాదమునకు 1 అక్షరము.
8 వ ఛందవృత్తపాదమునకు 8 అక్షరములు.
18 వ ,, ,, 18 ,,

(2) పైనఁదెల్పినప్రకారము ప్రథమఛందపాదవృత్తమున కొకయక్షరమేయుండవలయునుఁగదా! కావున నీప్రథమఛందమునఁగల వృత్తము లేకాక్షరగణములవలననే యేర్పడవలయును. ఏకాక్షరగణములు 2 మాత్రమే (గు ∪, ల ।). ఈరెండుగణములచేత నేర్పడఁగలవృత్తములు రెండేయగు

ను. అనగా గురువుచేతనొకటి, లఘువుచేతనొకటి. కావునఁ బ్రథమఛందమున రెండువృత్తములే పుట్టినవి.

ఇట్లే ద్వితీయఛందమున ద్వ్యక్షరగణములవలననే వృత్తములేర్పడవలసియున్నవి. ఈ ద్వ్యక్షరగణములు నాలుగు. కావున నానావిధములగు గణములచేత 4 వృత్తములే పుట్టినవి.

పై ప్రథమ, ద్వితీయఛందవృత్తములేర్పడిన విధముంబట్టిచూడగాఁ బ్రథమఛందమున నెన్నివృత్తములు పుట్టెనో ద్వితీయఛందమునవానికి రెట్టింపు పుట్టినవికదా. ఇదేప్రకారము చూచిన ద్వితీయఛందమునకు ద్విగుణితముగఁ దృతీయఛందముననుఁ దృతీయఛందమునకు ద్విగుణితముగఁ జతుర్థమునను, నటుపై నిట్లేయొక్కొక ఛందమునఁ బుట్టినవృత్తసంఖ్యకు నినుమడిగ దానితర్వాతి ఛందమున వృత్తములు బుట్టుచున్నవని తెలిసికొనుము.

ఉదా:— 4 వ ఛందమున (8 × 2=) 16 వృత్తములు.

5 వ ,, (16 × 2=) 32 ,,

6 వ ,, (32 × 2)= 64 ,,

గమనింపు:— మరియొకవిధము:— అడిగినవృత్తసంఖ్యయెంతో అన్ని పర్యాయములు ప్రథమఛందపు వృత్తసంఖ్యయగు 2 ను 2 తో హెచ్చవేయుచువచ్చినమొత్త మాయడిగిన వృత్తసంఖ్యయగును.

(౨) ప్రస్తారము:– ఆపుట్టినవృత్తములలో నేయేవృత్తమున కేయేగణములుండును? అనగా గురులఘువు లేవరుసనుండును ?

(a) ఎన్నవఛందములోని వృత్తములనడుగుదురో దానికిఁ బై 2 లో చెప్పినప్రకారమెన్ని వృత్తములు పుట్టునో మొదట తెలిసికొనుము.

ఉదా:— 4 వ ఛందమునకు 16 వృత్తములు.

(b) కావున, మొదటగురువు దానిక్రింద లఘువు నీప్రకారమొకదాని

క్రింద నొకటి 16 వఱకు వ్రాయుము. ఉదా:— 4 వ ఛందమునకు 4 చాళ్ళు

(c) తరువాత, నాచాలునకుఁ గుడిప్రక్కన మొదట 2 గురువులు దానిక్రింద 2 లఘువులు చొప్పున నా 16 వఱకు వ్రాయుము. అనగా మొదట చాలులో వ్రాసిన సంఖ్య మేరకు రెట్టింపు చొప్పున రెండవచాలున వ్రాయవలెను

(d) ఇదేవిధముగ నదియున్నవ ఛందమో అన్ని (1 లోచూడుము) చాళ్ళు అగువరకును దేవిధమున గురులఘువులసంఖ్య రెట్టించుచు వ్రాయవలెను. అనగా 3 వ చాలునకు 4 గురువులు 4 లఘువులు, 4 వ చాలునకు 8 గురువులు 8 లఘువులు

1 U U U U
2 | U U U
3 U | U U
4 | | U U
5 U U | U
6 | U | U
7 U | | U
8 | | | U
9 U U U |
10 | U U |
11 U | U |
12 | | U |
13 U U | |
14 | U | |
15 U | | |
16 | | | |

ఈవిధముగా వ్రాయగా నేర్పడిన చాళ్ళలో నెడమనుండి కుడికివరుసగానుండిన గురులఘువులవరుసయే యానాల్గవఛందములోని 16 వృత్తములకుఁగల యొకపాదముయొక్క గురులఘువులవరుస (గణములవరుస) యని యెఱుంగునది. ఇవిసమపాదవృత్తములుగనుక తక్కిన 3 పాదములకు నాగణములేయని గ్రహించునది.

(3) నష్టక్రమము:— ఇన్నవఛందమున, నిన్నవవృత్తమునకు, గణము (గురులఘువు) లెవ్వియనియడిగినఁ జెప్పెడివిధము.

(a) ఎన్నవ వృత్తమడుగునో దానియొక్క సంఖ్యను మొదట వ్రాయుము.

తరువాత దానిని అర్థించుము. (అర్థించఁబోవునది సరిసంఖ్యయైనచో లఘువునుంచవలెను). ఆ అర్థించఁగా వచ్చిన దానిని తిరిగి యర్థించుము. (అర్థించఁబోవునది బేసిసంఖ్యయైనచో దానికి 1 కలిపి తరువాత దానిని అర్థించుము. (ఆలాగు 1 టిని కలిపినప్పుడెల్ల గురువును నిల్పవలెను.)

ఉదా:— 4 వ ఛందమున 12 వ వృత్తమునకు గణము లెవ్వి? వృత్తసంఖ్య 12 కావున

12ను అర్థించితే		6...	।
6	,,	3...	।
3 + 1	,,	2...	∪
2	,,	1...	।

ఉత్తరువు:— । । ∪ ।

ఈవిధముగా నది యెన్నవ ఛందమో అన్ని స్థానములు లేర్పడువరకు నర్థించవలెను. ఆలాగు నర్థించునప్పుడు 1 మిగిలినప్పుడు గాని, యితర బేసిసంఖ్య వచ్చినప్పుడు గాని 1ని కలిపి అర్థించవలెను. 1 యే మిగిలి యింకఁ గొన్ని స్థానములు పూర్తిగావలసినప్పుడు 1 ని మనము కోరినన్ని స్థానములు లేర్పడువరకు, కలుపుచు నర్థించుచు బోవలయును.

(౮) ఉద్దిష్టము:— ఒక వృత్తపాదము నిచ్చి, యిది యేఛందముయొక్క యెన్నవ వృత్తమని యడిగినప్పుడు చెప్పెడి విధము.

(a) మొదట, నీవృత్త మెన్నవ ఛందములోనిదని తెలిసికొనుట సులభము. ఎట్లనగా నాపాదమున నెన్ని యక్షరములున్నవో అది అన్నవ ఛందములోనిదని పైనఁ జెప్పియున్నాము. (పైన ౧ లోఁ జూడుఁడు).

ఉదా:— "వసుదేవసుతుఁ"॥.

ఈవృత్తపాదమున 6 వర్ణములున్నవి. కాబట్టి యీవృత్తము 6 వ ఛందములోనిది.

(b) ఈవృత్త మాఛందమున నెన్నవ వృత్తమో యింకఁ దెలిసికొనవలయును. అందుకు, ఇచ్చిన వృత్తపాదము నొకచో వ్రాసి, దాని క్రిందఁ గ్రమముగ గురులఘువుల సంజ్ఞల నాయా యక్షరములను బట్టి వాని క్రింద వ్రాయుము. అంతట వాని క్రింద నెడమనుండి కుడివైపునకు నేకాదిద్విగుణితముగ (అనగా మొదటి యక్షరము క్రింద 1; రెండవ యక్షరము క్రింద మొదటి దానికి రెట్టింపు అనగా 2; 3 వ యక్షరము క్రింద రెండవదానికి రెట్టింపు అనగా 4; ఈవిధముగా రెట్టించుచు) అంకెలను వ్రాయుము. అంతట నావ్రాసిన వానిలోని లఘువుల క్రింది యంకెలను మాత్రము కూడి ఆ మొత్తమునకు 1 టిక

లిపి తేవచ్చిన మొత్తపుసంఖ్యయే అడిగిన వృత్తసంఖ్యయని తెలియును.

ఉదా:—వ సు దే వ సు తుఁ—ఇచ్చిన వృత్తపాదము
| | ∪ | | ∪—గురులఘువులు
౧ ౨ ౪ ౮ ౧౬ ౩౨—ఏకాది ద్విగుణితము
౧+౨+౮+౧౬=౨౭—లఘువుల క్రింది సంఖ్యల మొత్తము
౧—కలుపు

మొత్తము...౨౮—ఇదియే వృత్తసంఖ్య.

గమనింపు:— ఇచ్చినవృత్తపాదమున నన్నియు గురువులైనచో నది ప్రథమవృత్తమనియు, నన్నియు లఘువులైనచో నది చివరవృత్తమనియు నెఱుంగుము.

6వ ప్రకరణము,

వృత్తములు.

పాదనియమముగలిగిన పద్యములన్నియు వృత్తములనియు, జాతులనియు ద్వివిధము. నిసర్గగణములచేత వృత్తములును, ఉపగణములచేత జాతులు నేర్పడును. ఇందువృత్తములకు యతులుమాత్రము చెల్లును. ప్రాసయతులు చెల్లవు. ఇవి సమపాదవృత్తములుగాన నొకపాదమునకుఁ జెప్పినలక్షణమే తక్కిన 3 పాదములకు నని యెఱుంగవలెను. గ్రంథవిస్తరభీతిచేఁ, బూర్వకవులు ముఖ్యముగా వ్రాసియుండిన వృత్తములఁ గొన్నింటిమాత్రమే యిటఁ బేర్కొంటిని. ఇవిగాక విశేషముగఁ దెలిసి

9 వ ప్ర క ర ణ ము.

ఉపజాతులు

ఉపజాతుల లక్షణము:— ప్రథమపాదమున గురువున్నం దక్కిన పాదములఁగూడ గురువేయుండవలె ననువిధిలేదు. వీనికి యతులుగాని, ప్రాసయతులుగాని వాడవచ్చును.

(1) తేటగీతి:— ఇదిసమపాదములుగలది. ప్రతిపాదమునకు వరుసగా నొకసూర్యగణము, 2 ఇంద్రగణములు, తరువాత 2 సూర్యగణములు గలిగి, నాల్గవగణాదిని యతిదాకును.

ఉదా:— తే॥గీ॥ ఇనుఁ డొకం డింద్రు లిద్దరు ♦ నినులిరువురు
వరుసగాఁగూర్చి, యతి నాల్గ♦వ గణమునకు
నమరఁ దేటగీతిచరణ♦మై తనర్చు
పుండరీకాక్ష! దానవ ♦ శౌండశిక్ష॥

(2) ఆటవెలఁది:— దీనికిఁ గందమునకువలె 1, 3 పాదములకును, 2, 4 పాదములకును లక్షణము నొకటిగనుండును. మొదటిపాదమునకు వరుసగా 3 సూర్యగణములును పైన 2 ఇంద్రగణములును, 2 వ పాదమునకు 5 సూర్యగణములును గలిగి ప్రతిపాదమునకు 4 వ గణాదిని యతిదాకును.

ఉదా:— ఆ॥వె॥ ఇనులుమువ్వు రింద్రు♦లిద్దఱొకపాద
మందు; నొకట సూర్యు♦లైదుగూను
గూర్పఁగా సగంబు♦కోమ రారు; రెట్టించి
నంతపూర్ణమగును ♦ నాటవెలఁది॥

(3) సీసము:— వరుసగా 6 ఇంద్రగణములపై 2 సూర్యగణములుగలిగి, ప్రథమతృతీయగణములకును, పంచమసప్తమ

గణములకును, వేరువేరుగ యతులనదికినట్టి 4 పాదములను గూర్చి, తుదిని తేటగీతిగాని, ఆటవెలఁదిగాని చేర్పవలయును.

ఉదా:—సీ॥ దివిజేశులార్వురు ♦ దిననాథులిర్వురు
క్రమమునఁ బ్రతిచర♦ణమున నుండి;
యాదిమ గణమున♦కరయుఁ ద్వితీయగ
ణమునకు, నంత బం♦చమగణమున
కేడవగణమున♦ కేర్పడ వేర్వేర
యతి, ప్రాసయతుల నె♦య్యదియు నైనఁ
గదియు పాదంబులు♦ కరిరిపు! నాలుగు
గూర్పంగవలయును♦ నేర్పుగాఁడ
నాటవెలఁదియైనఁ♦ దేటగీతియు నైన
దానితుదిని సమక♦వలయు సీస
మనఁగ నదియ యొప్పు♦ నంబుజదళనేత్ర!
మారజనక! శ్రీర♦మాకళత్ర!॥

గమనింపు:— సీసపాదములు (ఎన్నైన) మాలికగాఁ గొన్నింటిఁ గూర్చి, తుదిని గీతిపద్యమును జేర్చిన, సీసమాలిక యందురు. ఇట్లే చంపకమాలాది వృత్తపాదములనుగూడఁ గొన్నింటిఁ గూర్చి, మాలిక యని పేరిడవచ్చును. తేటగీతిపాదముల మాలికగా వ్రాయునాచారము సనాతనాంధ్రగ్రంథములఁ గనుపట్టదు. కాని యాధునికకవులు విరివిగ వాడుచున్నారు.

10వ ప్రకరణము.

గద్యము.

గద్యమన వచనమనఁబడును. వచనమునఁ దోఁచినరీతిని బదములు ప్రయోగ్యముగ నించినఁ జాలును. దీనియందు యతిప్రాసాది నియతిలేదు. కావున నుదాహరణమును జూపమానితిని. మనుచరిత్రాది గ్రంథములందుఁ జూడనగును.

ప్రబంధరచన

ప్రబంధమును రచించుటకుఁ బ్రారంభించునప్పుడు ప్రబంధనామమునకును, ప్రబంధపతినామమునకును మొదలనుండు వర్ణములవలన వధూవరులకుఁ జూచెడిరీతిని సకలకూటములును జూచి తారాబలచంద్రబలసంపత్తిగలిగి, వివాహప్రశస్తలగ్నమునందుఁ గృతిరచనకు నాందిపద్యముఁ గూర్పవలయును. అప్పుడును, ప్రబంధమాతృకా ప్రకారముగను శుభాశుభ ఫలముల నెఱింగి రచింపవలయును.

మహాప్రబంధమనియుఁ, క్షుద్రప్రబంధమనియుఁ ప్రబంధములు రెండువిధములు.

(1) మహాప్రబంధము:— దీనికిఁ బుర, ఋతు, ప్రయాణ, వనవిహార, వారికేళి, కన్యాంగసౌందర్యకథన, చంద్రోదయ, విప్రలంభ, [illegible], అభ్యుదయ, సురాపానజ వికార, సూర్యోదయ, వివాహ, గృహప్రవేశ, పుత్రోదయ, సాగర, శైల, మృగయా, వన, అరణ్య, మంత్ర, విజయ, తపస్వ్యాశ్రమ, దండయాత్ర, జారసంవాద, దశావతార, నాయక గుణవర్ణనము లను నిరువదియేను వర్ణనములలో నవసరమైన, నెక్కుడు భాగమైనఁ జేర్చి, ఆశ్వాసములుగ నేర్పఱచి, కవివంశావతారమును, షష్ఠ్యంతములును వ్రాసి, ఆశ్వాసాదియం దొక కందమును, నాశ్వాసాంతమునఁ జంపకమాలాది మొదటి నాల్గు వృత్తములలో నొకటియుఁ గంద మొకటియు, నితరవృత్తములలో నొకటియుఁగా మూఁడు చమత్కృతులతో లిఖియించి, గద్యము రచింపవలసినది.

(2) చాటుప్రబంధములు:—ఇవి సంఖ్యాబద్ధములనియు, సంఖ్యారహితములనియు ద్వివిధము.

(a) సంఖ్యాబద్ధములు.

సంఖ్య.	నామము.	సంఖ్య.	నామము.
1	ముక్తకము	12	భాస్కరమాల
3	లోక్యము	16	శశికళ
4	వారిధిమాల	27	తారావళి, నక్షత్రమాల
5	పంచరత్నములు	32	రాగమాల
8	వారణమాల	64	విద్యామాల
9	నవరత్నమాల	96	తత్త్వమాల
10	అవతారమాల	100	శతకము.

పైనఁజెప్పిన పద్యసంఖ్య నొకటేవిధమగు పద్యములతో నొక్క మకుటమే కడవెళ్ళఁ బ్రతిపద్యమునకునుగూర్చి పేరిడవలయును.

(b) సంఖ్యారహితములు:— రగడ, ద్విపద, దండకములు వలయునన్ని పదములఁ గూర్చి చెప్పవచ్చును.

ఒకరగడ 4 చరణములును, ఒకవృత్తము 4 చరణములు నుగలిపి యేకసమాసముగాఁజెప్పినచోఁ గలికోత్కళిక యనఁబడును. తెనుఁగుభాషయందు లేనట్టియు, నాంధ్రదేశమునవిరివిగ వాడుకలోనుండినట్టియు అన్యదేశభాషలలోని కొన్నిపదముల సందర్భానుకూలముగఁ దెనుఁగుకవిత్వమునఁ గూర్చిచెప్పనగు.

అలంకారములు, శుభాశుభ గణ, వర్ణములు, బంధకవిత్వవిషయము, వ్యాకరణాంశములు, మొదలగునవి చేర్చి ద్వితీయభాగముగఁ బ్రచురింపఁబడును.

సంపూర్ణము.



1 వ పటము.

సూక్ష్మదర్శకయంత్రముద్వారా నీటిబొట్టు.

1,2,3,4, సూక్ష్మజీవులు.

1. చుక్కలవలెనున్నవి.
2. జంటచుక్కలుగనున్నవి.
3. కణికలవలె ఉన్నవి.
4. మెలితిరిగియున్నవి.
5. శాకపదార్థము క్రుళ్లుచున్నది.
6. ఒక పురుగుగ్రుడ్డు.

7. } చిక్కని సూక్ష్మమైన పాము
9. } వంటిపురుగు.

8. దారపోగు.

10. కణికలవంటిసూక్ష్మజీవులవృద్ధిని చూపు గొలుసులు.

11. } చుక్కలవలె నుండు సూక్ష్మ
12. } జీవుల గొలుసులు.

13. ఒక నీటిపురుగు.

1,2,3,4, పటములు విజ్ఞానసర్వస్వము(The Telugu Encyclopedia)నుండి తీసికొనబడినవి.



2-వ పటము.

ఆవు పేడకలిగిన నీటిబొట్టు.

1. బూజుపోగులు.
2. చుక్కలవలెనుండు సూక్ష్మజీవులు.
3. సూక్ష్మజీవుల గొలుసు.
4. కడ్డీకవలెనుండు సూక్ష్మజీవి.
5. పురుగుల కళేబరములు.
6. [illegible]



3-వ పటము.

చెన్నపట్టణము, కన్యాచత్రము అగ్రహారము కొళాయి నీటిలోని నీటిబొట్టు.

1. నీటియందుండిన పదార్థపు మట్టిముద్దలు నాచుకలుములు.

2. వివిధ జాతులగు సూక్ష్మక్రిములు.

Cholera

(Its causes, effects, prevention & cure)

BY

Dr. A. LAKSHMI PATHI, B.A. M.B. & C.M.

EDITOR, NATURAL SCIENCE SECTION,
THE TELUGU ENCYCLOPEDIA
AUTHOR OF 'BIOLOGY'
AND 'MALARIA'

THIRD EDITION

Madras

THE VIJNANA CHANDRIKA MANDALI

1914

Copyright Registered.

విజ్ఞానచంద్రికాగ్రంథమాల. 10

కలరా

అది వ్యాపించువిధము ; దాని నడ్డగించు మార్గములు; చికిత్స

ఇది

'జీవశాస్త్రము' 'చలిజ్వరము' అనుగ్రంథములకర్తలును

ఆంధ్రవిజ్ఞానసర్వస్వపు ప్రకృతిశాస్త్రభాగపు సంపాదకులును

అగు

ఆచంట - లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి., సి.ఎం., గారిచే

రచియింపఁబడియె

మూడవకూర్పు - ఆరవవేయి

చెన్నపట్టణము

వాణీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె

1914

పోస్టేజి వేరు] [వెల 0 - 6 - 0

మొదటికూర్పు 1910

రెండవకూర్పు 1912

మూఁడవకూర్పు 1914

పీఠిక

1908 స॥ ఆగస్టు నెలలో నేను చెన్నపట్టణమున వైద్య శాస్త్రము చదువు దినములలో మునగాల పరగణా జమీాందారు లగు శ్రీరాజా నాయని వేంకట రంగారావు బహద్దరు వారు తమ పరగణాలో కలరా వ్యాపించియున్నదనియు దాని నివారణ నిమిత్త మేయేజాగ్రతలు పుచ్చుకొనవలెనో తెలియ పరుపు మనియు, తగినమందులను పంపుచు వానిని ఉపయోగించు విధములను తెలుపు మనియు కోరుచు నొక యుత్తరమును వ్రాసియుండిరి.

ఆ సమయముననే తెనుగు జిల్లాలలో ననేక భాగముల యందు ఈవ్యాధి ప్రబలియున్నందున, అదేవిధముగ జాబులు వచ్చుచుండెను. వారల కందరకు వేరువేరుగ జవాబులు వ్రాయుటకంటె ఈవిషయమునుగూర్చి చిన్నచిన్న వ్యాసములనువ్రాసి, ఏదయినొక పత్రికమూలమున ప్రకటించుటవలన నందరకును నుపయోగపడు నని తలచితిని. అట్లు 15 దినములకొకవ్యాసము చొప్పునవ్రాసి "ఆంధ్రదేశరంజని" అను పత్రికకు పంపుచుంటిని. కాని నాలుగువ్యాసములను వ్రాయువరకు నా పరీక్ష సమీాపించినందున అప్పటి కీ విషయమును ముగించుటకు తగు సావకాశము లేకపోయినది. నాకు గల విశ్రాంతికాలము మిక్కిలి కొద్దియయినను విజ్ఞాన చంద్రికా మండలివారి యొత్తుడు

నామాంతరములు.

కలరాకు విషూచి, వాంతిభేది, గొట్టాలమ్మ, తుడుపులమ్మ, మొదలగు అనేక నామాంతరములుగలవు. ఇందు కడపటిమూడు పేర్లును దాని ముఖ్యమైనగుణములనుబట్టి పుట్టినవి. మన దేశమునందలి ప్రజలు తమకు తెలియని విషయముల గూర్చి విశేషముగా నాలోచనలు, వాదములను పెట్టుకొనక వాని కన్నిటికి కారణ మేయక్షిణియో, ఏదో యొక దయ్యమో లేక దేవరయో అని చెప్పుకొనుట సాధారణప్రసంగమేకదా; అట్లే గొట్టము వెంబడిని కొట్టినట్లగు విరేచనములకు కారణమేమనిన సులభముగ చెప్పదగిన జవాబు "గొట్టాలమ్మ" యనియు గ్రామములోని ప్రజల ననేకులను ఒక్కసారిగా తుడిచిపెట్టుశక్తి యేదన "తుడుపులమ్మ" యనియు చెప్పవచ్చును గదా? ఈవ్యాధిని గూర్చి తమకు గల భయము చొప్పున దానినుండి తప్పించి కొనుటకు వేరుమార్గము తెలియనప్పుడు హిందువులు దేవతలను, అమ్మవార్లను, తురకలు పీర్లను, క్రైస్తవులు మేరీయమ్మలను పూజించుచు ఉత్సవములు జరుపుకొనుచుందురు. ఇది యెవరైనకాదనిన 'ఒరే వీడు నాస్తికుడురా. వీనికి దేవుడు లేడు, గురువు లేడురా. వీనిని వెలివెయ్య వలసినదిరా' అందురు.

ఇది ఇక్లాండునిచ్చి కలరాయొక్క నిజచరిత్రను తెలిసికొనిన వారికి తమ మూఢత్వములు పోయి దాని దండయాత్రల నుండి తప్పించు కొనుటకు కొంత వరకు సాధ్యమగు నని తలచి ఈ చిన్నపుస్తకమును వ్రాయ బూనితిమి. చిరకాలము నుండి బంగాళా దేశము కలరాకు పుట్టినిల్లని చరిత్రవలన కానవచ్చు చున్నది. అక్కడనుండి అప్పటప్పట హిందూ దేశ మంతటను అదివ్యాపించు చుండెను. వ్యాపక ప్రదేశములు.

1817 వ సంవత్సరమునందు ఈవ్యాధి ఆశియా ఖండమంతటను ఒక్క రీతిగా వ్యాపించి, తూర్పున జపాను వరకును, దక్షిణమున మారీషన్ లంకవర కును, పశ్చిమమున కాస్పియన్ సముద్రమువరకును ఆవరించెను. కాని 1830 వ సంవత్సరము వర కును ఐరోపాఖండమును ఈవ్యాధి ముట్టి యుండ లేదు. ఆ సంవత్సరములో ఆఫ్గనిస్థానము పరి షియాల మీదుగా రష్యాకు బోయి అక్కడ నుండి ఐరోపా దేశమంతయు తుడిచిపెట్టి, 1832 వ సంవత్సరముననే వేసవి కాలములో అట్లాంటిక్ మహాసముద్రమునుకూడ దాటి కెనడ, యూనయి టెడ్స్టేట్సు దేశములకు జేరెను. ఈ దండయాత్ర

1889 వ సంవత్సరము వరకు నిలువ లేదు కాని యిటుతరువాత ఐరోపా దేశమునకు ఈ వ్యాధి లెక్కకు నాలుగైదుసారులుమాత్రమువ్యాపించెను.

ఇట్లు ప్రపంచమునందలి ఇతర దేశములయందు కలరా ఎప్పుడెప్పుడు వ్యాపించుచుండునో లెక్క వేయుటను మిక్కిలి సులభముగా తెలిసినను, మన దురదృష్టమేమోకాని మనదేశమునందాతుడుపు లమ్మయొక్క ఘోరకృత్యములను లెక్కించ నలవి గాదు. అప్పుడిప్పుడనక ఏకాలమునందు జూచి నను ఎక్కడనో ఒకచోట ఇండియాదేశమునం దీవ్యాధి నివసించుచుండెను గాని ఒక దినమైనను ఈదేశమును విడిచియున్నదని చెప్పవలను పడదు.

మనిషి మోసి కొనిపోవుట.

కలరాను ఒక స్థలమునుండి మరియొక స్థలము నకు మనిషి మోసికొని పోవును. ఏలయన అది వ్యాపించు మార్గములను గాలించి వెతుకగా, మానవసంఘముల రాకపోకల కుపయోగపడు గొప్పగొప్ప రస్తాలదారినే అదియు వ్యాపించు టయు, అట్టి రాక పోకలచే సంబంధము గలిగి యుండని కొన్ని మారుమూలప్రదేశములను అని యెన్నడును త్రొక్కిచూడ కుండుటయు పరిశీలింప, అది ముఖ్యముగా మానవుని చేతనే గొనిపోబడు

చున్నదని తెలియగలము. ఇందుకు నిదర్శనముగా ఐరోపా మొదలగు ఖండముల యందు వర్తక వ్యాపారముల కొరకు వచ్చెడి జన సమూహముల రాక పోకల సందడిగల సముద్రతీరపు పట్టణముల యందు మాత్రమే ఇది ప్రారంభించు చుండుట చూడగలము. పిమ్మట ఇది క్రమక్రమముగా మెట్ట దారిని లోపలకు వ్యాపించును. ఇండియాదేశము నందు ఈవ్యాధి మితిలేకవ్యాపించి యుండుటచే దానిమార్గముల కనిపెట్టుట మిక్కిలి కష్టమైనను జనుల రాకపోకలచేతనే ఇది వ్యాపించు నని తెలిసి కొనుటకు కొన్ని నిదర్శనములను చూపెదము.

ఈ దేశమునందు అక్కడక్కడ గల పుణ్య క్షేత్రములు ఈవ్యాధిని వెదజల్లు విత్తనపుగంపలు. యాత్రాపరులు తమతో నాగంపలనుండి కలరా విత్తనముల నెత్తికొని పోవుదురు. హరిద్వారము కాశి, మొదలగు చోట్ల లక్షలకొలది క్రొత్తజనము దిన దినమును వచ్చుచు బోవుచుందురు గదా! ఇందుచే ఈస్థలములయం దెల్లప్పుడు కలరా విడు వక యుండునని చెప్పవచ్చును. గోదావరిపుష్క రస్నాన పుణ్యముతోపాటు ఆ ప్రాంతముల వారికి

పుణ్యక్షేత్రములు; విత్తనపుగంపలు.

కలరా విత్తనములుగూడ లభించుచుండుట మన మందర మెరిగినదియే. యాత్రాపరులలోనొకరు మూట కట్టుకొనివచ్చిన వ్యాధిని భక్తు లందరును సంగ్రహించుకొని వారివారి ఇండ్లకు బోవునపుడు తాము పోవు మార్గముల యందు కొంచెము కొంచెము పంచి పెట్టుకొనుచు తుదకింటికి గూడ చేర్చెదరు.

రైలుయొక్క వేగముతో పరుగెత్తును.

కలరా సాధారణముగా మనిషికంటె వేగముగ పోజాలదు. కాని ఇప్పుడు మన దేశమునకు లభించిన నాగరికత్వముచేత మనము సంపాదించుకొనిన వాయువేగముగల రయిలుబండ్లు మొదలగు వాని సదుపాయములచే గలిగిన రాకపోకల సౌలభ్యమునుబట్టి, మన తండ్రితాతల కాలమునకంటె మన కాలమునందు కలరావ్యాధి మిక్కిలి వేగముగ ఒకచోటినుండి మరియొక చోటికి పరుగెత్తుకొని పోవుచున్నది. కాశిలో పుట్టిన మరునాటికే అయిదారు వందల మయిళ్ల దూరమునందు గల చోట్లకు గూడ కొంతవరకు రయిలు మీదను, పిమ్మట పడవల మీదను, తుదకు బండ్లమీదను, ప్రయాణము చేసిచేసి, అతి గూఢ ప్రదేశములకు

సయితము ప్రయాణీకుడు దీనిని ఇప్పుడు కొనిపోవు చున్నాడు.

ఇతర దేశములతో సంబంధములేని ప్రదేశ ములయందు ఈ వ్యాధి వ్యాపింప నేరదని దృఢ ముగా జెప్పుటకు నిదర్శనమేమనగా: కలరాయొక్క పుట్టినింటికి మిక్కిలి సమీపమున నున్నను, అండ మాను దీవులనిది యెన్నడును త్రొక్కిచూడలేదు. ఏలయన అక్కడికిపోవు ప్రయాణీకుల నెవ్వరిని పరీ క్షమీదగాని విడువరు. ఈ ప్రయాణీకు లీవిత్తన ములను కొనిపోకుండ డాక్టరులు కావలియుందురు. ఇట్లే పసిఫిక్ మహాసముద్ర మధ్యమున నుండు అనేక లంకల యందును, ఆస్ట్రేలియా, న్యూజీ లెండు మొదలగు దేశములయందును ఈ వ్యాధి ఎప్పుడును వ్యాపించి యుండలేదు. డాక్టర్లు కావలియుందురు.

ఎల్లప్పుడు కలరా వ్యాపించియుండెడు బంగాళా మొదలగు దేశముల యందు సైతము ఈ వ్యాధి అన్ని ప్రదేశములయందును సమముగా వ్యాపించి యుండదు. ఇంతేగాక అన్ని ఋతువులయందును సమముగ నుండదు. అన్ని సంవత్సరములందును తప్పక ఉండునని చెప్పుటకు వీలులేదు. ఇట్టి దేశకాలపాత్రములు.

ప్రదేశము లందుగూడ ఎన్నఁడును కలరాను ఎరుగని భాగములు కొన్నిగలవు. కొన్నికొన్ని సంవత్సరముల యందును, కొన్ని మాసముల యందును దాని యుద్రేకము హెచ్చుచుండును. ఒక ప్రదేశమునందు దాని అభివృద్ధికి తగిన కాలము మరియొక ప్రదేశమునందు ఆవ్యాధియొక్క నశింపునకు తగిన తరుణమై యుండును. ఏకకాలమునం దన్ని ప్రదేశములందు వ్యాపించు నను నియమము లేదు. ఒక రస్తామీదనేయుండు కొన్నికొన్ని గ్రామముల నది మధ్యమధ్యవిడిచి పైనుండు గ్రామములను ముట్టడించుట కలదు. ఒక పట్టణమునందే కొన్ని వీధులను తీవ్రముగ తుడుచుచు మరికొన్ని వీధులను ముట్టకయే యుండవచ్చును.

జనసమ్మర్దము అపరిశుభ్రత స్నేహితులు.

మొత్తముమీఁద చూడగా పల్లపు ప్రదేశములును, ముఖ్యముగా నదులుకాలువలు గలచోట్లు ఈ వ్యాధియొక్క వ్యాపనమునకు తగినవిగా తెలియవచ్చుచున్నది. ఉన్నత ప్రదేశములును, మెరక భూములును దీనివృద్ధికంతగా తగినవికావు. జనసమ్మర్దము, అపరిశుభ్రత, చెడ్డనీరు యివియన్నియు ఈవ్యాధికి స్నేహితులు. అయినను కలరాయొక్క వ్యాపకమునకు ముఖ్యాధారమైన వాహనమునిశ్చయముగా మన

ముపయోగించెదు నీరు అని ఇప్పుడు స్థిరపడినట్లు క్రింద చదువగలరు.

కలరా మననోటిమార్గమున ప్రవేశించును. ఆహారమును, త్రాగునీరును కలరావ్యాధికి వాహనములు. మనముత్రాగెడు నీరు

అప్పటప్పట ఈవ్యాధియొక్క కారణములను గురించియు, స్వభావమును గూర్చియు అనేక సిద్ధాంతములు పుట్టుచుండెనుగాని అందనేకములు ప్రస్తుతపు శాస్త్రజ్ఞానమును బట్టి మిక్కిలి హాస్యాస్పదముగతోచక మానవు.

కలరావ్యాధిని పుట్టించు సూక్ష్మజీవి ఒకవిధమైన పురుగని చెప్పవచ్చును. మేము పురుగని వ్రాసిన తోడనే రోకలి బండవలెగాని, చలిచీమవలెగాని, ఉండెడి యేదోయొక పురుగని మీరూహింపవలదు. ఈపురుగు అంగుళములో ఎనిమిది వేలవంతు పొడవును, ఆ పొడుగులో ఆరవ వంతు లావును గలిగి యుండును. మనరక్తమందలి ఎర్ర కణముయొక్క పరిమాణములో రమారమి మూడవ వంతుండును. ఇది సూక్ష్మకంపక యను నొకజాతి సూక్ష్మజీవి. సూక్ష్మజీవి యనగా మిక్కిలి చిన్నదైన ప్రాణి. జీవశాస్త్రముయొక్క రెండవకూర్పునందలి కలరాసూక్ష్మ జీవియొక్క పురుగు.

32-వ పుటచూడుము. దీని యాకారము కొంచె మించుమించుగా కామా (,) వలెనుండును. క్రింది పటముజూడుము.

తెడ్లవంటి తోకలతో నీదును.



కలరా సూక్ష్మజీవులు.

రోగి విరేచనము లో నొకబొట్టును నీలి మందు మొదలగు కొన్ని రంగులలో కొన్ని కొన్ని రీతులను కొంత కాలమూర నిచ్చి సూక్ష్మదర్శినితో పరీక్షించిన కామావంటి దాని శరీరముయొక్క ఒకకొనయందు మిక్కిలి సూక్ష్మమైన పొడుగాటి తోకవంటి మృదురోమ మొకటి (ఒక్కొక్కపుడు రెండుగాని) అంటియున్నట్లు కనబడును. ఈతోకలు సూక్ష్మజీవియొక్క శరీరము కంటె రెట్టింపు మొదలు అయిదురెట్లవరకు పొడుగుగలవిగా నుండును. కాని మిక్కిలి సున్నితమైనదగుటచే అతి తీక్ష్ణమైన దృక్ఛక్తిగల సూక్ష్మదర్శనులతో మాత్రమే దీనిని కనిపట్టగలము. ఈ తోకలెల్లప్పుడు మిక్కిలి వేగముగా కొట్టుకొనుచుండును. నిరంతరము తెడ్లవలె నాడుచుండెడు

ఈశోకల సహాయముచే నీసూక్ష్మజీవు లెల్లప్పు డును చురుకుగ నీదుచుండును.

కలరా సూక్ష్మకంపక నిరంతరము ద్విఖండన విధానముచే అనగా మధ్యకు రెండు ముక్కలుగా తెగుచుండుటచే సంతాన వృద్ధి జెందుచుండును. జీవశాస్త్రము 16-వ పుట చూడుము. ఇట్లు తెగిన రెండు ముక్కలును తల్లులై వీనినుండి రెండు పిల్లలు పుట్టును. ఈప్రకారము నాలుగు ఎనిమిదియై, ఎనిమిది పదియారై, పదియారనేక పదియారులై, అతిశీఘ్రమునవే వృద్ధి నొందుచుండును. ఇట్లు తల్లులును పిల్లలును, విరామము లేకుండ పిల్లల బెట్టుటచే ఇరువది నాలుగు గంటలలోపల దానికి తగిన యాహారము దొరకినయెడల ఒక్క తల్లి సూక్ష్మజీవినుండి ఒకకోటి అరవైలక్షల పిల్ల సూక్ష్మజీవులు పుట్టునని లెక్కింపబడినది.

దినమునకు కోటి ఆరు లక్షల పిల్లలు

ఈవ్యాధి మనము తిను యాహారము త్రాగునీరు మూలముననే వ్యాపించుచున్నదనుటకు నిదర్శనము లెవ్వి ?

ఆహారము.

తంజావూరు రయిలుస్టేషనులో అమ్మిన ఉప్పు పిండిని రైలులో చెన్నపట్టణము వచ్చుచుండెడు డిప్టికలెక్ట రొకరు కొనుక్కొని తినెను. తాను తినగా

మిగిలిన కొంత ఉప్పుపిండిని చెన్నపట్టణమునకు వచ్చిన తరువాత తనఅన్న వంటవానికిచ్చెను. ఇద్దరికిని మరునాడే కలరా వచ్చెను. వీరి విరేచనములను సూక్ష్మదర్శనితో శోధనచేయగా కలరా సూక్ష్మజీవులు స్పష్టముగ కనపడినవి. ఆహారము మూలమున కలరా వచ్చుననుటకు ఇంతకంటె నిదర్శనము కావలెనా?

ఒకటే నూతి నీరు త్రాగిన వేరు వేరు పేటల లోని జనులు చచ్చుట.

1. 1854 సం॥ ఆగస్టునెలలో లండను పట్టణమందొక పేటలో కలరా వ్యాధి మిక్కిలి మిక్కుటముగనుండెను. అప్పుడు డాక్టరుస్నోగారు ఈవిషయమును కనిపెట్టియున్నారు. శెప్టెంబరు రెండవ తేదిని ఆపేటలోని పెద్దవీధి 49 నెంబరు ఇంటిలో ఒకబిడ్డ మూడు నాలుగురోజులు కలరాచే పీడింపబడి కాలముచేసెను. ఈరోగియొక్క విరేచనములు మొదలగునవి వారి ఇంటి ప్రక్కనుండు ఒక మురుగు గుంటలో వేయబడెను. ఆమురుగు గుంట అడుగున ఒక పగులుండి ఆ పగులుగుండ దాని ప్రక్కను గజము దూరములో ఉండెడి యొక నూతిలోనికి ఊటదిగె నని తరువాత కనిపెట్టిరి. ఆగష్టు 31 వ తేది రాత్రి ఆనూతి నీళ్లు ఉపయోగించిన మనుష్యులకు అందరకు కలరా తగిలి అనే

కులుమృతి నొందిరి. శెప్టెంబరు 2వ తేదిని ఆపేటకు దూరములోనున్న మరియొక పేటలో నుండెడి యొక స్త్రీ కలరావల్ల మృతినొందెను. ఆ పేటలో అంతకు పూర్వమెన్నడును కలరా లేక పోవుటచేత అక్కడి వైద్యులకు ఆశ్చర్య కరముగా దోచి తగు విచారణచేయ మొదలిడిరి. పైన వ్రాయబడిన పెద్దవీధిలోని నూతి సమీపమున ఆమె కొంతకాలము నివసించుచుండెననియు, ఆమె కానీటియందు మిక్కిలి యభిలాష గలిగి యుండుటచేత మరియొక పేటకుబోయి నివసించుచుండినను, ఆనూతి నీటినే తెప్పించుకొని త్రాగుచుండెడి వాడుక గలదు అనియు తెలియవచ్చెను. ఆగష్టు 31 వ తేదీయందును, శెప్టెంబరు 1 వ తేదీయందును కూడ ఆ నూతినీరు దెప్పించి త్రాగెను. శెప్టెంబరు 1 వ తేదిని ఆమెకు కలరాతగిలెను. ఆరోజుననే ఆమెను చూడవచ్చిన ఆమెమేనగోడలు గూడ ఆనీటిని కొంచెము త్రాగెను. ఆమెకుకూడ కలరాతగిలి మృతి నొందెను. ఆనీటిని త్రాగిన యొకనొకరుగూడ కలరాచే పట్టుబడెను గాని కొంతవరకు బాధపడి జయించెను. మిక్కిలి శ్రద్ధగా గాలించి వెదకి నప్పటికిని ఈ మనుష్యులకు ఆనూతి నీటిసంబంధముతప్ప ఒకరొకరికివేరేసంబంధమేమియు కానబడలేదు. వారు

నివసించు పేటలో ఆ ఇంటియందు తప్ప మరియే ఇంటియందును కలరాయుండియుండలేదు. కాబట్టి ఈ కలరాను పుట్టించెడు కారణమెద్దియో ఆనూతి నీటినుండియే వచ్చి యుండవలెనని దృఢమైన నమ్మకము గలుగుచున్నది.

కలరా సూక్ష్మజీవి నీటిమూలముననే వ్యాపించుననెడు సిద్ధాంతము స్థిరపరచుటకై సర్ పేట్రిక్ మాన్సన్‌గారు ఈక్రిందిప్రకారము వ్రాయుచున్నారు.

ఒకవీధిలో నొక ప్రక్క ఇండ్లలో కలరావ్యాపించి రెండవప్రక్క ఇండ్లలో లేకపోవుట.

2. జర్మనిలో హేంబర్గు, ఆల్టోనా, అను రెండుపట్టణములు ఒకదాని నొకటి చేరియున్నవి. రెండుపట్టణముల మునిసిపాలిటీవారును ఒకటేనది నుండి ప్రజలకు కావలసిన నీటిని సప్లయిచేయుచుండెడివారు. అల్టోనా పట్టణపు మునిసిపాలిటివారు మిక్కిలి శ్రద్ధతో వడపోయించి పరిశుభ్రమైన జలమును ప్రజలకు ఇచ్చుచుండిరి. కాని హేంబర్గు పట్టణపు మునిసిపాలిటీ వారట్లుచేయక నదిలోనుండి తోడించిన నీటిని కాలువల గుండ వడ బోయకుండగనే ప్రజలకిచ్చుచుండిరి. హేంబర్గు పట్టణమునందు కలరా సోకినప్పుడు 8605 గురు అనగా జనసంఖ్యలో వేయింటికి 13½

చొప్పున మృతినొందిరి. అదే సమయమున అల్టో
నాలో కలరా వ్యాపించియున్నపుడు 328 గురు
అనగా జనసంఖ్యలో వేయింటికి ఇద్దరుచొప్పుననే
మృతినొందిరి. హేంబర్గుయును అల్టోనాయును
ఒకదానినొకటి జేరియుండుటచేత రెండును ఒకే
పట్టణములోని రెండుపేటలవలె నున్నవని చెప్ప
వచ్చును. ఒకభాగమున రెండు మునిసిపాల్టీలకు
ఒకవీధి సరిహద్దుగానుండెను. ఆవీధికి ఒకవైపున
హేంబర్గు మునిసిపాల్టీలోచేరిన ఇండ్లును, రెండవ
వైపున అల్టోనా మునిసిపాల్టీలో చేరిన ఇండ్లును,
గలవు. ఆ వీధియందు హేంబర్గు ప్రక్కనుండెడు
ఇండ్లలో కలరావలన లెక్కలేకుండ చనిపోవు
చుండిరి ; అల్టోనా ప్రక్కనుండెడు ఇండ్లలో ఒకని
కైనను కలరా సోకలేదు. ఆవీధియొక్క రెండు
ప్రక్కలనుండు ఇండ్లును ఒకటేరీతిని కట్టబడియుం
డెను. ఆ ఇండ్లయందు నివసించు వారందరును
ఒక తరగతివారే. ఈ రెండు ప్రక్కలనుండు జను
లకు భేదము ఒక్కనీటి సప్లయి విషయములో
తప్ప మరి ఏవిషయము నందును గానరాకుండెను.
కలరా లేని ప్రక్క నుండెను. ఇండ్లలోని వారు

అల్టోనా నీరు త్రాగుచుండిరి. కలరాసోకిన ప్రక్క నుండెడు జనులు హేంబర్గు నీరు త్రాగుచుండిరి. ఇంకను విచిత్రమేమనగా, హేంబర్గు ప్రక్కనుండెడు కొన్ని ఇండ్లలో సయితము కలరా సోకియుండలేదు. దీనికి కారణమేమని శోధింపగా ఆ ఇండ్లకు వచ్చునీటి గొట్టము అల్టోనా పట్టణపు పెద్ద గొట్టములో నుండి పుట్టుచుండెనని కనిపెట్టబడినది.

నీటియొక్క అశుభ్రతతో పాటు కలరా హెచ్చును.

3. దీనిని బట్టి చూడగా నీటియొక్క శుభ్రత అశుభ్రతలను బట్టి కలరాయొక్క వ్యాపకము హెచ్చుచు తగ్గుచుండునని స్పష్టముగ తెలియగలదు. ఈవిషయమై చక్కగ చదువరులకు బోధించు నిమిత్తమై ఇంకొక యుదాహరణము నిచ్చెదము. 1854 వ సం॥ మున లండను పట్టణము నందు కలరా వ్యాపించియుండెను. ఆ పట్టణము నందలి దక్షిణ భాగమునందలి పేటలకు రెండు కంపెనీల వారును నీరు సప్లయి చేయుచుండిరి. రెండు కంపెనీలవారును కూడ తేమ్సు నదినుండి నీటిని గొట్టముల ద్వారా రప్పించుచుండిరి. అందొక కంపెనివారు తాము నీటిసప్లయిచేయు పెద్ద కాలువను పట్టణము ఎగువవైపునవుండు నదీభాగమునుండియేర్పరచుకొనిరి. రెండవకంపెనీవారు అట్లు

గాక పట్టణము దిగువ వైపుననుండి యేర్పరచుకొనిన కాలువలగుండ నీటిని సప్లయి చేయుచుండిరి. అట్లు చేయుటచే మొదటి కంపెనీవారు సప్లయి చేయుచుండెడి నీరు పరిశుభ్రమైనదిగను, రెండవ కంపెనీవారు సప్లయి చేయుచుండెడి నీరు మలినమైనదిగను ఉండెను. మొదటి కంపెనీవారు సప్లయి చేయుచుండెడి భాగములయందు జన సంఖ్యలో 1000కి 2½యును రెండవకంపెనీ వారిచే నీటి సప్లయి కాబడినఇండ్లలో 1000 జనమునకు 15 గురు చొప్పునను కలరాచేత మృతి నొందిరి. ఈ రెండు కంపెనీలవారి నీటిగొట్టములను ఒకదాని ప్రక్కనొకటి పోవుచుండుటచే ఒకవీధిలోనికి కొన్ని యిండ్లకు ఒక కంపెనీవారును, మరికొన్ని ఇండ్లకు రెండవ కంపెనీవారును నీరిచ్చుచుండిరి. మొదటికంపెనీవారి ఇండ్లలో కలరాబొత్తుగ లేని కాలమందు రెండవకంపెనీవారిఇండ్లలో కలరా భయంకరముగ నుండెను.

కలరా సూక్ష్మజీవులు నీటిమూలమున మనశరీరములోనికి వ్యాపించునని మేము చెప్పియున్నను పరిశుభ్రమైన నీరువానికి తగిన నివాసస్థానముగాదు. పరిశుభ్రమైన నీటిలో వానికి తగిన ఆహారము లేక పోవుటచేత అవి వృద్ధి నొందక కొద్దికాలములోనే

నీటియందుండుమురికియే కలరాసూక్ష్మజీవులకుఆహారము.

నశించును. కలరా సూక్ష్మజీవులకు నీటియందలి మురికియే ఆహారము. ఇవి తమకు నోరులేకున్నను ఈమురికినెట్లు తమశరీరములోనికి వ్యాపింపజేసికొని జీర్ణముచేసికొనునో తెలిసికొనగోరువారు జీవశాస్త్రము రెండవప్రకరణములో ప్రూతిభుక్కుల ఆహారపద్ధతి చూడనగును. మనదేశమునందలి గంగా యమున మొదలగు కొన్నినదుల యందలి నీటి శుభ్రతనుగూర్చి అలహాబాదు కెమికల్ యగ్జామినరు హన్కిన్గారు ఈప్రకారము వ్రాయుచున్నారు.

గంగనీటిలో కలరాపురుగు చచ్చుట.

"కలరావలన చనిపోయినవారి కళేబరములను గంగానదిలో విడచుట తరుచు తటస్థించుచున్నది. కావున కలరాపురుగు ఆనీటిలో తరుచుగ ప్రవేశించును. కాని పెద్ద పెద్ద ఘట్టములదగ్గర తీర్థస్నానకాలమునందును, వర్షకాలమునందును తప్ప, కలరాపురుగునకు అనుకూలమగు మాలిన్యము ఈనది జలమందుండదు. అందుచేతనే ఈనదీజలమందు కలరా పురుగొక్కటి పడినను దానికితగిన ఆహారమక్కడలేనందున అది వెంటనే చచ్చును. గంగానదీప్రవాహమున కొట్టుకొనిపోవు మట్టిని సూక్ష్మదర్శనితో పరీక్షించునెడల చిన్న చిన్న రాతినలుసులును

ఇసుకయు తప్ప జంతు సంబంధమైన పదార్థమేమి యు అందు కనుపించదు. ఐనను యాత్రదినములలో స్నానములు చేయు పెద్దఘట్టములదరిని మానవుల చర్మపు పొరలును, చమటనుండియు వెంట్రుకలనుండియు పుట్టుచుండెడు పలువిధములైన జంతు సంబంధమైన పదార్థపు టణువులును కానబడును. అందుచే ఒక్కొక్కప్పుడు కలరా సూక్ష్మజీవులు యాత్రాపరుల స్నానములచే గంగానది యొక్క యొడ్డుదరిని రేవులలో కొంతవరకు వృద్ధినొందగలిగినను ప్రవాహముయొక్క వడిచేతను, వాయువుయొక్క ప్రసారముచేతను, కొట్టుకొనిపోయి నదీమధ్యముననుండు పరిశుభ్రమయిన నీటిలోనికిజేరి తమకు దగిన యాహారమక్కడ లేకపోవుటచే మృతినొందును. ఇది గాక సూర్యరశ్మి కలరా సూక్ష్మజీవులకు ప్రబలమైన విరోధి."

పైన వ్రాసిన ప్రకారము గంగానదినీటిలో ప్రవాహము మధ్య కలరా సూక్ష్మజీవులు లేక పోయినను, మన గ్రామాదుల యందలి మురికిగుంటలలో వానికి తగిన ఆహారము కుప్పలుకుప్పలుగ నుండుట చేత అవి పండుగభోజనములుచేయుచు అతి శీఘ్ర

మన గ్రామములందలి మురికి గుంటలలోని మలినము కలరాకు పండుగ భోజనము.

ముగ నెదిగి నిమిష నిమిషమునకు వందలు వేలకొ
లది పిల్లలగాంచును. ఈసూక్ష్మజీవులయందు స్త్రీ
పురుష భేదము లేక పోవుటచేత, ఇది మగది ఇది
ఆడది యనక, ప్రతిదాని నుండియు రెండేసి పిల్లలు
పుట్టుచుండునని పైన చదివియున్నారు. నలుసువంటి
యొక కలరా పురుగును దెచ్చి మన చెరువులోని మలి
నమైన నీటిలో విడిచినయెడల మరునాటి యుదయ
మునకు ప్రతినీటిబొట్టునందును ఈపురుగులు లక్షల
కొలది యుండుటచే నిరంతయు కలక బారునంత
సంతానవృద్ధి జెందును.

అంట్లు తోముటకుపయోగించిన నీటిమూలమున కలరా వచ్చుట.

కలరా సూక్ష్మజీవులు గల నీటిని త్రాగుటవలన
మాత్రమేగాక అట్టి నీటిని గృహోపకరణములను
తోముకొనుటకు ఉపయోగించిన గూడ ఈవ్యాధి
వానిగుండ వ్యాపించగల దనుటకు నిదర్శనములు
గలవు. ఈవిషయమై యొక డాక్టరిట్లు వ్రాయు
చున్నారు. "ఒకానొక గ్రామములో నొకనాడు ఈ
జాడ్యముచే ఏడుగురు చచ్చిరి. అప్పుడు ఆగ్రామ
మునందు కలరా ఎట్లు వ్యాపించినదని తెలిసికొను
టకై నేనుపోయి యుంటిని. విచారణమీద ఈ
ఏడుగురును వేరువేరు నూతుల జలమును త్రాగి

నట్లును తెలిసినది. కానివారందరును ఒక్క భాష యొద్ద తోమినపాత్రల నుపయోగపరచి బుజువు పడినది. దీనివలన వీరి కీవ్యాధి సోకినట్లు దృఢముగ నమ్మదగియున్నది. లేనిచో ఆగ్రామమునందితరులకు ఎవ్వరికిని లేక ఈపదుగురికి మాత్రము కలరా వచ్చుటకుకారణమేమి?”

ఈకలరా సూక్ష్మ జీవులు పరిశుద్ధ జలమునందుమరుగునీళ్లలో చిరకాలము జీవింపజాలవని వ్రాసియుంటిమి. అపరిశుద్ధ జలమునుండి సహితము వానిని నశింపచేయుట ఎక్కువ కష్టతరముగాదు. ఏలయన కలరా సూక్ష్మజీవులు 100-డిగ్రీల వేడితగిలిన జీవింపనేరవు. మనము సామాన్యముగా మరగించు నీటియొక్క వేడిమి 100 డిగ్రీలుండును. కనుక నీటిని పొంగునట్లు కాచునెడల అందు ఈ జీవులు అన్నియు మృతినొంది యుండుననుటకు సందేహము లేదు.

కలరాసూక్ష్మ జీవులు చచ్చును.

ఇందుకు నిదర్శనమేమనగా ఒకసారి యొకసేనయందు కలరా మిక్కుటముగావ్యాపించియుండెను. అప్పుడు వానికారణమును గూర్చివిచారణజరిగెను. శిపాయాల కంపెనీల కన్నిటికిని ఒకటేవిధమయిన ఆహారము సప్లయికాబడెను. కాని ఆ కంపెనీలలో

కలరాజాడ్యము మిక్కుటముగ వచ్చినప్పుడందొక్క కంపెనీయందు మాత్రము జాడ్యము లేక యుండెను. ఇట్లు ఒక్క కంపెనీ మాత్రమే యీజాడ్యమునుండి తప్పించుకొనుటకు కారణమును మొదట ఎవ్వరును కనుగొన లేకపోయిరి. పిమ్మట విచారింపగా ఆ కంపెనీ కధికారియైన ఉద్యోగస్థుడు తనకంపెనీ జనులకు త్రాగుటకు కావలసిన యుదకమును చక్కగ కాపించి ఇచ్చుచుండె నని తెలియవచ్చినది. ఇందుచేత ఆకంపెనీలోని జనుల కెవ్వరికిని కలరా రాకపోవుటకు కారణము స్పష్టపడుచున్నది. మనగ్రామములందు జబ్బుగానున్నవారికి వేడినీళ్లు దాహమునిచ్చు ఆచారముగలదుగదా. పైనజరిగిన సంగతినిబట్టిచూచిన కలరాసోకియుండు సమయములయందైనను జబ్బులేకుండునట్టి మనుష్యులుకూడ ఆయాచారమునే యవలంబించుచు కాగి చల్లారిన నీటినే త్రాగుటవలన ఈభయంకరమగు వ్యాధినుండి తప్పించుకొనగలరని తెలిసికొనగలరు.

కలరాకు ఇతర వాహకులు-ఈగలు, దోమలు.

పైనజెప్పిన ప్రకారము నీరేగాక కలరా సూక్ష్మజీవులనుమోసికొనిపోవు ఇతరవాహకులును కొందరుగలరు. ఈవాహకు లెవ్వరన ఈగలు దోమలు

మొదలగు చిన్న చిన్న పురుగులు. చెడుగాలిని పీల్చు టచేత కలరా జాడ్యము కలుగనేరదని శాస్త్రజ్ఞు లిప్పుడు దృఢపరచియున్నారు. అప్పుడప్పుడు మన ము తిను ఆహారమువలనగూడ కలరా సంభవించు టగలదు. చెడువాసన లున్న చోట్లను ఈగలువిస్తరిం చియున్నచోట్లను ఇది తటస్థించుచుండును. కలరా వచ్చి యుండెడివారియొక్క విసర్జించెడు మలమూత్రా దులమీద నీ యీగలువ్రాలి, వానియందు కుప్పలు కుప్పలుగనుండు కలరా సూక్ష్మజీవులతమ శరీరము లపై ధరించి వానిని స్థలాంతరములకు జేర్చును. ఈ కారణముచేత ఎల్లప్పుడుమురుగుకాలువలనుండి మి ఠాయిదుకాణము మీదికిని, మిఠాయిదుకాణమునుం మురుగుకాలువమీదికిని గంతులువేయుచు రాయ భారము జరుపు ఈగల సందడిని జూచుచు మనమెన్న డునుఅట్టి సంపర్కముగల పదార్థముల భుజియింప ఈయీగలు మరుగుదొడ్లనుండి తమ కాళ్లతో కల రాసూక్ష్మజీవుల నీడ్చుకొనివచ్చుటయేగాక రోగుల యొక్క మలమును తినునట్టి, ఈజంతువుల మలము నందుగూడ కలరా సూక్ష్మ జీవులు మరింత చురుకు తనముగలవై విషపూరితములై యుండును. 1896వ

సంవత్సరములో బంగాళాదేశములోని యొక జయిలులో కలరా పుట్టినపుడు ఈసంగతి రుజువు పరచబడినది. అప్పుడు అచ్చటి ఉదకమును పరీక్షించిచూడగా అందు కలరా సూక్ష్మ జీవులేవియు కనుపించలేదు. కాబట్టి ఈజాడ్యమువచ్చుటకు కారణము మరియొకటి యేదియో యుండవలెనని చాలవరకు విచారణ జరగినపిమ్మట అక్కడ ముసురు చుండెడి ఈగలే దీనివాహకులని డాక్టరులెంచుకొనిరి. ఈసంగతి రుజువుపరచుటకుగాను చెరసాలయందచ్చటచ్చట కుండలతో కాచిన పాలుంచబడెను. కాచినపాలలో సూక్ష్మజీవులు లేవనుట మీకు తెలిసియేయున్నది. కొంతకాల మాపాలట్లుండనిచ్చినతరువాత, వానిని పరీక్షించిరి. అందుకొన్ని కుండలలో ఈగలు పడి పాలలో మునిగియుండెను. అట్టికుండలన్నిటి యందును కలరాసూక్ష్మజీవులును సమృద్ధిగనుండెను. ఈగలుబ్రవాలనికుండలలో కలరా సూక్ష్మజీవియొక్కటైనను లేదు. దీనినిబట్టిచూడ ఈగలు కలరావ్యాధియొక్క వ్యాపకమునకు సహాయకారు లనుటకు సందియము లేదు.

కలరా రోగినుండి వెలువడు విరేచనములలో పైని వివరించిన ప్రకారము ఒకజాతి సూక్ష్మజీవులు ఎల్లప్పుడు కనబడుచుండుటచేత, ఈసూక్ష్మజీవులు కలరావ్యాధికి కారణము లని ఊహింప తగియున్నది. అయినను ఈ సూక్ష్మజీవులే ఈ వ్యాధికి కారణము లని పూర్ణముగా ఋజువు పరచుటకుగాను ఈ సూక్ష్మజీవులుగల నీటిని కొందరికిచ్చి త్రాగించి చూడవలెను. ఇట్లు త్రాగినవారలకు నిజమయిన కలరా సోకినయెడల ఈసూక్ష్మజీవులే వారి కలరాకు కారణము లని నిశ్చయముగా జెప్పవచ్చును. కాని అట్లు మానవులకు ఉద్దేశపూర్వకముగా కలరా సూక్ష్మజీవులనిచ్చి పరీక్షించుట మిక్కిలి ఘోరమయిన పాపకృత్యముగదా! మానవునిక్రిందిజాతి వగు పశువులు కుక్కలుమొదలగు జంతువులచే కలరా సూక్ష్మజీవులుగల నీటిని త్రాగించిన వాని కిట్టిరోగములు వచ్చుటలేదు. కాన ని సూక్ష్మజీవి మానవుని మాత్రము హింసించునదిగా కనబడుచున్నది. పశ్వాదుల జీర్ణరసములలో కలరా సూక్ష్మజీవులు జీర్ణమయి నశింపై పోవునని కనిపెట్టిరి. అయినను జాబ్లాట్స్కీ అనునాతడు ఉడతలకు ఈకలరా సూక్ష్మజీవులుగల నీటినిత్రాగనిచ్చి శోధనలుచేసి, మానవులకు గలుగు

కలరా సూక్ష్మజీవులేనా కలరాకు కారణములు.

నట్టి వ్యాధియే వానియందును గలుగుచుండుటయు, వాని పేగులందును మలమూత్రాదుల యందును కామాలవలె నుండు నీ కలరా సూక్ష్మజీవు లుండు టయు కనిపెట్టియున్నాడు.

కలరా సూక్ష్మ జీవులుగల నీటిని త్రాగినను వ్యాధి రాక పోవుట.

ఒకానొకప్పుడు ఒకవైద్యశాలలో ప్రమాదవశమున నొకకలరా రోగియొక్క విరేచనము కొద్దిబిందెలనీళ్లుగల ఒకమంచినీటితొట్టిలో కలియుట తటస్థించెను. ఇది పన్నెండుగంటలు ఎండలో నుండెను. మరునాడుదయమున పందొమ్మండుగురు రోగులు మనిషి ఒక్కంటికి అరగిద్దెడు చొప్పున అవుషధముతో పాటు ఆనీటిని త్రాగుట తటస్థించెను. ఆపందొమ్మండుగురిలో అయిదుగురికి ముప్పదియారుగంటలలోగా కలరా సోకినట్లు డాక్టరు మెక్కమారాగారు వ్రాయుచున్నారు. కాబట్టి కలరా పుట్టుటకు కలరాసూక్ష్మజీవులు మనకడుపులో ప్రవేశింపవలయు ననునది ఒక ముఖ్యమయిన అంశమయినప్పటికిని, కలరాసూక్ష్మజీవులు మనకడుపులో ప్రవేశించినంత మాత్రమున తప్పక కలరా వచ్చితీరవలయునని నిర్ధారణగా చెప్పుటకు వీలులేదు. ఏలయన కలరా సూక్ష్మజీవులుగల నీటిని పందొమ్మండుగురు త్రాగినప్పుడు అందులో అయిదుగురు తప్ప తక్కినవారు తప్పించుకొనిపోవు

టకు కారణమేమి? దీనిని బలపరచుటకై మరి రెండు మూడు అంశములు గనబడుచున్నవి.

శోధకులు కలరా సూక్ష్మజీవులను మ్రింగుట.

1. అనేకసారులు శోధన నిమిత్తమై కొందఱు శోధకులు పరీక్షార్థము కలరా సూక్ష్మజీవులుగల నీటిని త్రాగియున్నారు. వారిలో ననేకులకు కామా వంటిసూక్ష్మ జీవులతో నున్నవిరేచనములు కలిగెనుగాని నిజమయిన కలరా చిహ్నాలు ఎక్కడనో ఒకరిద్దరికి తప్ప తరుచుగ కలగలేదు. ఈకారణము చేత కొందరు కలరాకు కారణము కామాసూక్ష్మజీవులు కావని తలచుచున్నారు. మరికొందరు కామా సూక్ష్మజీవులుగాక ఏదోఇంతవరకు మనకు తెలియని సూక్ష్మజీవికూడ దానితో చేరియుండవలెననియు, ఈరెండును చేరియున్నప్పుడుగాని నిజమైన కలరా రాదనియు వ్రాయుచున్నారు. కలరాసూక్ష్మజీవులు పెరుగుటకు తగినట్టి కొన్ని ఇతర కారణములు ఒక మానవునియందుండిన గాని వానికి కలరా సోకదని కొందరును కలరా సూక్ష్మజీవులయొక్క రౌద్రము మనము వానిని పెంచినపుడు తగ్గిపోవుచున
అట్టిపెంపుడు కలరా సూక్ష్మజీవు
లను శోధకులుత్రాగుటచే వా
యదనియు మరికొందర

కలరా రోగి యొక్క విరేచనముల లో సూక్ష్మజీవులు లేకపోవుట.

2. ఇదిగాక చూచుటకు నిజమయిన కలరాయని తోచిన రోగుల యొక్క విరేచనములలో ఒకానొకప్పుడు మిక్కిలి శ్రద్ధగ పరీక్షించి నప్పటికిని కామా సూక్ష్మజీవులు కనబడలేదని కొందరు వాదించుచున్నారు. అట్టివాదమును పెక్కులంగీకరింపక వారిశోధనలయందు ఏదోయొక విధమయిన లోపముండి యుండవచ్చుననియు, ఒకొ్కకరోగియొక్క విరేచనములలో వీరు పరీక్షించినప్పుడు లేకున్నను ఎప్పుడో మరియొకప్పుడైనను, ఈకలరా సూక్ష్మజీవులుండి యుండవచ్చుననియు చెప్పుచు పైవారివాదమును త్రోసివేయుచున్నారు.

ఇతరులవిరేచనములలో కూడనీ సూక్ష్మజీవులు కనబడుట.

3. కలరా ఎన్నడును సోకియుండని కొందఱి జనుల విరేచనములో కలరాసూక్ష్మజీవులు అప్పుడప్పుడు కనిపెట్టబడినవి. ఇందుకు జవాబుగా కలరా సూక్ష్మజీవులు వారిపేగులలో పెరుగుటకు తగిన సదుపాయ మేదియో నొకటియున్నదనియు వాని విషములు వారి రక్తములోనికి వ్యాపించుటకు తగిన సదుపాయములేనియో లేవనియు చెప్ప

కాఫర్ అను డాక్టరు కలరా సూక్ష్మ
ాడు ముఖ్యాంశములు ఉండవ
1 కామా సూక్ష్మజీవులు.

2. ఇరుగుపొరుగు ప్రదేశముల ఆరోగ్యస్థితి.

3. రోగియొక్క సహజమయిన దేహస్థితి.

ఇందు మొదటిది ఉన్నను రెండుమూడు స్థితులు లేనప్పుడు వ్యాధికలుగనేరదు.

కోతులు మొదలగు జంతువులకు కలరా యెన్నడును రాదు.

కలరా సూక్ష్మజీవులను కోతులు చెవులపిల్లులు కుక్కలు మొదలగు క్రిందితరగతి జంతువుల రక్తములో ప్రవేశింప జేసినను, నిజమయిన కలరా వానికి సోకకుండుట కలరా సూక్ష్మజీవులవల్లనే కలరా వచ్చుచున్నదను వాదమునకు వ్యతిరిక్తమయిన అంశములలో బలమయినదని తెలిసికొనగలరు.

కలరాసోకుటకు అనుకూలమయిన స్థితిగతులు.

అధికాయాసము, మనోవిచారము ఈరెండును గల సమయములలో తగిన ఆహారముగూడలేని యెడల అట్టివారియందు కలరా శీఘ్రముగ ప్రబలును. పరిపూర్ణమయిన దేహారోగ్యము ననుభవించెడు వారియొక్క జీర్ణాశయమునందును పేగులయందును కలరా సూక్ష్మజీవులు పెక్కులుగనున్నను వ్యాధిని కలుగజేయనేరవని కొందరు నిశ్చయించి యున్నారు. పరీక్షార్థమె కొందరు శోధకులు కలరా సూక్ష్మజీవులతో క్రిక్కిరిసియున్న పానకములను త్రాగినను రోగపీడితులుగాకుండుటను గూర్చి చదివియున్నారుగదా. మన జీర్ణకోశమునందు స్రవించు జీర్ణరస

పెంపునకు మిక్కిలి అనుకూలమైన తోటములని, ధృఢముగ జెప్పవచ్చును.

నిద్రలేమి. నాటకములనుచూచుట, హరికథలువినుట, జూదములు, మొదలగు వానిచే రాత్రులయందు నిదర్లేమివలన గలుగుబడలికయు, వీనివలన గలుగు నజీర్తియుగూడ ఈసూక్ష్మజీవులతో పోరాడుటకు మనకుండు శక్తిని వేయింతలు తగ్గించును.

రెండవ ప్రకరణము.

కలరా సూక్ష్మజీవియొక్క వాహనములు.

మొదటి ప్రకరణములో కలరావ్యాధి యొకా నొక విధమయిన సూక్ష్మజీవి వలన గలుగుచున్న దని తెలిసికొని యున్నాము. ఆసూక్ష్మజీవియొక్క సంపర్కము మూడు విధములుగ గలుగుచున్నది. మైలపడుట అననేమి.

i తాకుట వలనను

ii నీటిమూలమునను

iii గాలిమూలమునను;

ఇట్లు ఏవిధముచేతనయినను కలరా సూక్ష్మజీవుల సంబంధమయిన సంపర్కమును. అనగా, మాలినమును సంపాదించుకొనుటయే మైలపడుట అని చెప్పుదుము.

i. తాకుటవలన గలుగు సంపర్కము. తాకినమైల.

తాకుటవలన సంపర్కము రెండువిధములగలుగవచ్చును.

i. వ్యాధిలేని ఒకమనిషి వ్యాధిగల మరియొక మనిషినిగాని వాడుపయోగపరచిన బట్టలు పాత్ర

ము॥ బట్టలు పడకలు మొదలగు వాటినిగాని తాకి కలరా సంబంధమైన మలినమును స్వయముగా సంపాదించుకొనుట.

2. వ్యాధిగల మనిషిని తాకిన, మనుష్యులు కుక్కలు, పిల్లులు, ఈగలు, దోమలు, మొదలగు జంతువులు ఆరోగిపద్దనుండి మలినమును తెచ్చివ్యాధిలేని మరియొక్క మనిషికి అంటించి వానిని మైలపరచుట

ఈ రెండువిధములచే గలిగిన మైలకు తాకిన మైల అనిపేరు.

11. నీటిమూలమున కలుగు సంపర్కము.

నీటిమైల. కలరా వ్యాధివలన మైలపడిన ఏమనిషి అయినను చెరువులోగాని, నదిలోగాని, కాలువలోగాని, దేహమును కడుగుకొనిగాని, బట్టలుతుకుకొనిగాని, ఈవ్యాధి కారణములగు సూక్ష్మజీవులను ఆనీటిలో కలిపినయెడల అట్టినీటిని, ఆరోగి మైలపరచినవాడగుచున్నాడు. అట్టినీటిని ఉపయోగించు జనులందరును మైలపడినవారగుదురు. ఇట్టిసంపర్కమునకు నీటిమైల అని పేరు.

111. గాలిమూలమున గలుగు సంపర్కము.

గాలిమైల. కలరా సూక్ష్మజీవులంతగా, గాలి ద్వారావ్యాపింపక పోయినను, మసూచికము, పొంగు, ఆటల

మ్మ, గనదలు, మొదలగు కొన్ని వ్యాధులను కలుగజేయు సూక్ష్మజీవులు గాలిలో ప్రయాణము చేయును. ఇట్టి సూక్ష్మజీవుల సంపర్కముచే మైలపడినగాలిని, పీల్చుజనులందరును మైలపడిన వారగుచున్నారు. కలరా సూక్ష్మజీవి గాలిలో నెగిరిపోవునప్పుడును, ఎండలో ప్రయాణము చేయునప్పుడును, శీఘ్రముగా చచ్చిపోవుటచేత మైలపడిన గాలి యెప్పటికప్పుడు శుద్ధియగుచున్నది. కావుననిట్టి గాలి మైలమూలమున కలరా అంతగా వ్యాపించదు.

పై వివరించిన మూడు విధములచేతను మనకు మైలసోకవచ్చునుగదా? అట్టిమైల మనలను సోకకుండ జేసికొనుటకు ఒక్కొక్క మైలకు వరుసగ కొన్ని కొన్ని పద్ధతులను చెప్పెదము.

1. తాకినమైలకు శుద్ధి.

1. కలరా సూక్ష్మజీవుల సంపర్కముచే మైల పడిన మనిషినిగాని, జంతువునుగాని, వస్తువులనుగాని మనముతాకకూడదు. కాని ఇది సులభముగ సందర్భపడునా లేక అసందర్భమా, ఆలోచించుదము. మైలపడిన వానినెవ్వరును తాకకూడదు.

కలరా వ్యాధిగల ఒకమనిషిని ఎవ్వరును తాకకుండుట సాగదు. ఏలయన "పరోపకారార్థమి

దంశరీరం" అనునట్లు ఒకరికొకరు సహాయపడవల సినదే. అట్టిసందర్భములో, తమదగ్గర బంధువులకు గాని, స్నేహితులకుగాని, కలరా మైలసోకినప్పు డు వారిని ఎవ్వరు తాకకూడదను సూత్రము ప్రకా రము వారిని అసహాయులుగా చావనిచ్చుట మిక్కి లి అధర్మముగదా. అట్టిసమయమున ఏమిచేయవ లెను? ఒకానొకమనిషికి కలరావచ్చి నప్పుడు, ఇం టిలో ఉన్నవారందరును ఆరోగినితాకి మైలపడ క ఎవ్వరోఒకరుగాని, ఇద్దరుగాని, సాహసించి మైల పడి, తాము తిరిగి భోజనము మొదలగునవిచేయ క పూర్వమే యీదిగువ నుదహరించు ప్రకారము మైలనుండి విముక్తులు కావలయును. లేదా ఇట్టి పనులకై ప్రత్యేకముగ ఏర్పడియున్న వైద్యులకును నౌకర్లకును రోగి నొప్పగించి తామూరక యుండ వలెను.

శుద్ధిచేసికొను టఅననేమి. ఏవిధముననైనను అంటుకొనిన మైలనుండి వి ముక్తుడగునట్లు చేసుకొనుటయే శుద్ధి చేసుకొనుట అనిచెప్పుదుము. ఇట్టి శుద్ధిచేసికొను విధములు అ నేకములు గలవు. డాక్టరుకు చక్కగ తెలియును. మిక్కిలి ఉపయోగకరమైన వాని నొకటి రెండింటిని క్రింద వివరించెదను.

కలరారోగిని తాకిన ప్రతిమనిషియును తనపని తీరినతోడనే చేతులను మొదటసబ్బు, కుంకుడుకాయ, శీకాయ మొదలగువానితో తోమి మిక్కిలి శుభ్రముగ కడుగుకొని పిమ్మట మందునీళ్లలో ముంచి అయిదు నిముషములకు తక్కువకాకుండ నుంచవలెను. ఇందులకుపయోగించుమందు నీళ్లు పెక్కులు గలవు. అందు మూటిని క్రిందవివరించితిమి.

కలరారోగిని తాకినమనిషికి శుద్ధి యెట్లు.

1. కార్బాలికుమందునీళ్ళు

(Carbolic lotion)

కార్బాలికుఆసిడ్డు 1 పాలు.
వేడినీళ్లు 40 పాళ్లు.
చక్కగ కలపవలెను. లేనియెడల చేతులమీద పుండ్లుపుట్టును.

2. లైసాలు 1 పాలు. కలపవలెను.
నీళ్లు 100 పాళ్లు.

3. సాపీరపుమందునీళ్లు.

(Per Chloride of Mercury lotion)

3. సాపీరము 1 పాలు.
నవాసాగరము 1 పాలు.
నీళ్లు 100 పాళ్లు.

కుండలోపోసి కర్రతో కలపవలెను. లోహపు పాత్రము లుపయోగింపకూడదు.

ఈ మందునీళ్లలో సూక్ష్మజీవులను చంపుగుణముకలదు. ఈమందునీళ్లను క్షణములో తయారుచేసికొనుటకు తగినమాత్రలు మందుల షాపులలో దొరుకును.

తానదివరకు కట్టుకొనియున్న బట్టలను విసర్జించి మడిబట్టలను కట్టుకొనవలెను. తానువిడిచినబట్టలను మరుగుచుండు నీళ్ళలోవేసి ఉడకవేసి ఎండలో నారవేయవలెను. లేదా వానిని వేరుగాపెట్టి చాకలివానికి వేసినయెడల వాడు ఉడకవేయును.

బడిపిల్లలు మైల నింటిలోకలుపుట.

ఇప్పుడు వాడుక మారిపోయినదిగాని మాచిన్నతనములో బడికివెళ్ళివచ్చినందువలననే మేముకట్టుకొనిన బట్టలు మైల పడిపోయిన వని ప్రతిదినమును ఇంటికిరాగానే ఆబట్టలను విడచి తడిగోచిపెట్టుకొని మడిబట్టలను కట్టుకొనెడు వారలము. కాని మా పెద్దలెందు కట్లుచేయించు చుండిరో ఆకారణము మాకు తెలియనందున మామనఃపూర్తిగాకాక బలవంతముమీద మేమట్లుచేయుచుంటిమి. అందుచేత రహస్యముగా ఎవ్వరును చూడనప్పుడెల్లను, మైలను ఇంటిలోకలిపి, ఇంతపని నెవ్వరునుచూడకుండ చేసి

తిమిగదా అని లోలోపల సంతోషించెడి వారలము. ఏలయన అట్టి పనివలని అపాయమెట్టిదో మాకు ఎవ్వరును నచ్చచెప్పెడివారుకారు. మైలను ఇట్లు కలుపుటవలన కలరా మొదలగు అంటు వ్యాధుల వ్యాప్తికి మేము కారకుల మగుదుమని మాకు నచ్చచెప్పినచో మేమెన్నడును మైలను ఇంట్లో కలిపియుండము.

ఈ ప్రకారము మైలను తాక కుండుటయు, మైలనుండి శుద్ధిచేసికొనుటయు మనదేశస్థులకు క్రొత్తగాదు.

అపరిశుభ్రముగానుండి ఇట్టి మైల మొదలగు వాని సంపర్కము చేరియుండ దగినవారనెడు సంశయముచేతకాబోలు, శుచిగనుండుమనవారలు, అశుచిగనుండు మాలవాండ్రు మొదలగువాండ్రను, తాకకుందురు. అదిమిక్కిలి మంచిఅలవాటే. బహుశః ఇందుచేతనే ఎల్లప్పుడును మిక్కిలి శుచిగానుండు అగ్రవర్ణముల వారికి కలరా సూక్ష్మజీవుల మైల అంతగాసోకదు. కాని ఈవిధమయిన మైల తాకుటవలన సోకకుండవలె నను నెడల, కలరా సంపర్కములేని పవిత్రవాడును, కలరా సంపర్కముగల వానినెవ్వనిని, తాకకూడదు. అట్టి సంపర్కముగల

మడిగనుండు మాలవానికి మైలపడిన బ్రాహ్మణునకును గలపోలిక.

వారు బ్రాహ్మణులయినను వారినిగూడ తాకకూడదు. మైల సంపర్కము లేనివానిని మాలవానిని కూడ నొకానొకప్పుడు తాకినను తాకవచ్చును.

తాకకూడుట, తాకకూడకపోవుట అనునవి బ్రాహ్మణుడా మాలవాడా అనుదానినిబట్టి చూడకూడదు. బ్రాహ్మణుడయిననేమి మాలవాడయిననేమి సూక్ష్మజీవుల సంబంధమయిన సంపర్కము వానికి ఉన్నదా లేదాఅని చూచుకొనవలెను. ఎట్టివారినైనను సంపర్కముచే మైలపడిన వారిని ఊరిబయట పాకలువేయించి యందు కాపురముంచవలెను. ఇందు తప్పేమున్నది?

సర్కారువారికి తోడ్పడవలెను.

ఇట్టి అంటువ్యాధులయొక్క సంపర్కమును సాధ్యమయినంతవరకు లేకుండ చేసికొనుటకే మన వారలు అశుచిగా నుండు మాల మాదిగలను ఊరిబయట వేరుగ నివసింపజేసిరి. ఇట్లే ఇప్పుడు పట్టణములలో సర్కారువారు అంటువ్యాధి సోకిన రోగులను ఊరుబయటపాకలలో నివసింపజేయుచున్నారు. అట్టివాడుక మన ఆరోగ్యము కొరకే యేర్పరుపబడినది. కావున వారికి సంబంధమైన పనులలో ప్రజలందరము సహాయముచేయవలెను.

జంతువుల సంపర్కముచే గలుగు మైల.

ఒక మనిషి కలరా రోగిని తాకుట చేతనేగాని, ఈగ దోమ మొదలగు ఇతర జంతువులను తాకుట చేగూడ వానికి మైల సోకుచున్నది. ఒక యీగయొక్క జీవితపుకథను మీరు వినినయెడల పైన వ్రాసిన మానవ సంపర్కమున కంటె జంతు సంపర్కము మూలమున నీ సూక్ష్మజీవుల సంబాధమయిన మైల ఎక్కువ భయంకరముగ వ్యాపించుచున్నదని మీకు తెలియగలదు. అల్ప జంతువుల కలన గలుగు తాకుడు మైల.

ఈగయొక్క అవతారములు.

ఈగలు సామాన్యముగా నొక్కొక కాన్పునకు 120 మొదలు 150 వఱకు గ్రుడ్లనొక ముద్దగా బెట్టును. ఈగ్రుడ్లు 2-వ పటములో చూపిన ఆకారము ఈగయొక్క అవతారములు.

2-వ పటము.

ఈగ గ్రుడ్లు.

గలిగి, తెల్లగ నిగనిగలాడుచు, జిగురు జిగురుగా నుండును. ఈగ తన గ్రుడ్లనెప్పుడును పేడకుప్పలు మొదలగు క్రుళ్లు పదార్థములుగల చోట్ల పెట్టును. వీలయినప్పుడు మనశరీరముమీది పుండ్లలో గూడ నిది గ్రుడ్లు పెట్టును. కొన్ని ఈగలు చిన్నపిల్లల ము

కన్నులలోను చెవులలోకూడ గ్రుడ్లుపెట్టును. ఇవి యిక్కడ వేసవిలో 24 గంటలలోపలను శీతకాలములో రెండుమూడు దినములలోపలను 3-వ పటములో చూపినట్లు 12 కణుపులుగల తెల్లని తోక

3-వ పటము,



ఈగ పురుగు.

పురుగులుగా పరిణమించును. ఈపురుగులు తలవైపున సన్నముగను వెనుకవైపున లావుగను మొద్దుగను ఉండును. ముందువైపున రెండు దట్టమైన పెదవులుగల ముట్టెయుండును. ఈముట్టె మిక్కిలి కఠినమైనదగుటచే నివి చరచర పుండ్లలోపలికి తొలిచి

4-వ పటము,



ఈగ గూడు.



5-వ పటము, ఈగ.

కాని పోగలవు. ఇవి యిట్లు 5 దినములుండిన పిదప 4-వ పటములో చూపినట్లు గూడు కట్టుకొనును. ఇప్పుడు వీని తెల్లనిచర్మము నలుపెక్కి గట్టిపడి పెల్లగా నేర్పడును. ఈగూటిలోనివి నిరాహారముగా మూడుదినములుండిన తరువాత 5-వ పటములో చూపిన ప్రకారము గూటిని పగుల్చుకొని రెక్కలు గల ఈగలుగా వెలువడును. ఇట్లు గ్రుడ్డునుండి ఈగ పుట్టుటకు సగటున 10 దినములు పట్టును. ఈ దేశములో సామాన్యముగా సంవత్సరముపొడుగున ని యీగలు గ్రుడ్లు పెట్టును. మగ ఈగల కండ్లు రెండును దగ్గరగానుండును. ఆడవాని కండ్లనడుమ ఎడము హెచ్చుగానుండును.

ఇట్లు సగటున 10 దినములలో తల్లి ఈగనుండి తల్లి యంత పెద్దవియగు 120 పిల్ల ఈగలు పుట్టునని చూచితిమిగదా! ఈ 120 ఈగలలో సగము మగవి సగము ఆడవిఅని తలచినను, 60 ఆడుఈగలనుండి 60 x 120=7200 పిల్లలు మరి పది దినములలో పుట్టును. ఇట్లు ఒకనెల ముగిసెడులోపలనే ఒకతల్లి ఈగనుండి 4, 32,000 ఈగల సంతానము పుట్టుచున్నది. అయినను ఈలెక్క అంతగాసరియయినది కాదు. ఏలయన సాధారణముగా మనుష్యులలోవలెనే

ఈగలలోకూడ మగపిల్లలకంటె ఆడుపిల్లలు ఎక్కు
వగాపుట్టును. ఈలెక్కలన్నియు సరిచూచి ఒకా
నొక శాస్త్రజ్ఞుడు ఒకఆడఈగకు నెల 1 కి 10 లక్ష
లకంటె మించినసంఖ్యగల కుటుంబ మేర్పడుచున్న
దని వ్రాసియున్నాడు.

ఇట్లభివృద్ధి నొందు ఈగల పటాలములు కల
రా మొదలగు సూక్ష్మజీవుల సంబంధమైన మైలను
మానవులకు తాకించుటలో ఎంతవరకు తోడ్పడు
చున్నవో మీకు తెలియగలదు.

ఆవుపేడ ఈగలకు విం.

ఇదిగాక ఈ యీగలగుడ్లు మురిగిన పదార్థము
లు ఆహారముగా చిక్కనిగాని పెరుగనేరవు గదా.
పరిశుభ్రముగ నుండు ఇండ్లలోను, గ్రామముల
లోను ఇట్టి ఆహారము వానికి కరువగుటచేతనే అవి
నాశనమును జెందుచున్నవి. ఊరుచుట్టును మురుగు
చుండెడు మందబయళ్లుగల గ్రామములలో ఈ
యీగల సంపద ఎక్కువగుటకు కారణమిప్పుడు
మీకు తెలియగలదు. బురబురలాడు వీధులు గలిగి
నట్టియు మురుగుచుండు తాటిపండ్లుగల యట్టియు
వర్షకాలము ఈయీగల వృద్ధికి ఎందుచేత తగియు
న్నదో కూడ తెలిసికొనుడు. దినమునకు పదిసార్లు
ఆవుపేడ నీళ్లతో శుద్ధిచేసికొను బ్రాహ్మణుల వంట

ఇండ్లలో నియోగులు తక్కినజాతులవారి వంట ఇండ్లలోకంటె నెక్కువగనుండును. ముఖ్యముగా వీరి భోజనపుటిండ్లలో పిదపిదలాడుచుండు తేమ నాశ్రయించుకొని ఈ రోగి లెల్లప్పుడును ముసురు చుండును. మనకంటికగపడు ని రోగములెగాక సూక్ష్మదర్శినిసహాయముచే మాత్రము చూడదగిన యసంఖ్యాకములగు ప్రాణులెన్నియో పుట్టి మురికిని తిని బ్రతుకుచుండును. కావున నీ ఆవుపేడ నీళ్లతో వారు తమ ఇండ్లను మైలచేసికొనుచున్నారు. కాని శుద్ధి చేసికొనుట లేదని నేను చెప్పగలను.

జంతుసంపర్కముచే గలుగు మైలకు శుద్ధి.

ఇండ్లచుట్టును మురుగుచుండు పదార్థములను లేకుండచేసి కొనుట. గ్రామములకు నలువైపుల నుండు బురదమయములగు బందలు ఆవలు మొదలగువానిని పూడ్చివేయుట. ఇండ్లు కట్టుకొనుటకు సహజముగ ఎత్తయిన ప్రదేశములు ఏర్పరచుకొనవలెనేగాని ఊరుచుట్టును గోతులు పెట్టి ఆగోతుల నిండ నీరునిలుచునట్లు చేయరాదు. ఇట్టిజాగ్రత్తలచే ప్రజల ఆరోగ్యము హెచ్చును. ఈగలుదోమలు మొదలగు అల్పజంతువుల వృద్ధితగ్గును. ఈరెంటిమూలమునను కూడ అంటు వ్యాధుల వ్యాప్తి క్షీణించును.

ఊరుచుట్టు నుండు గోతులు.

2. నీటిమైలకు శుద్ధి.

చల్లచుక్కవేసి నీటిని శుద్ధిజేయుట.

ఏ నీటియందైనను కలరాసూక్ష్మజీవులు ప్రవేశించినయెడల అట్టినీరు మైల పడినదగుచున్నది. శూద్రులఇండ్లలో బ్రాహ్మణులు మంచినీళ్ళు త్రాగవలసి వచ్చినయెడల అట్టినీటిని బ్రాహ్మణున కిచ్చుటకు పూర్వము దానిలో కొంచెము చల్లచుక్కవేసి శుద్ధి చేయుదురు. అట్టి శుద్ధివలన నేమిప్రయోజనమో మనకు తెలియదుగాని కలరాసూక్ష్మజీవులు గల నీళ్లను ఎట్లు శుద్ధిచేయవలెనో అట్టిశుద్ధివలన ఏమిప్రయోజనమో తెలిసికొనుట సులభము. ఇట్లు శుద్ధి చేయుటకు అనేకమార్గములుకలవు.

1. కలరావల్ల మైలపడిననీళ్లలో కొన్నిమందులు వేసి సూక్ష్మజీవులను చంపుట.

2. మైలపడిన నీటిని మరిగించి అందుండు సూక్ష్మజీవులనుచంపుట.

3. సూక్ష్మజీవులుగల నీళ్లను వడపోసి శుద్ధి అయిన నీటిని వేరుగాను సూక్ష్మజీవులను వేరుగాను విడదీయుట. అట్లు విడదీయు వడపోతలనుగూర్చి ఆరోగ్యశాస్త్రములో చదువగలరు. కుండలు ఇసుక బొగ్గులు మొదలగునవి ఇందు సాధనములుగా నుపయోగింపబడును.

1. మైలపడిననీటిని మందులచే శుద్ధిచేయుట. మందులచే నీటి నిశుద్ధి చేయుట

౧. పొటాశియంపర్‌మాంగనేటు అనుమందును మైలపడిననీళ్లలో 1000 పాళ్లకు 5 పాళ్ళు చొప్పునవేసి ఆనీటిని ఒకపూటనిలవయుంచిన ఆనీరుశుద్ధియగును.

ఇట్టి పద్ధతిని మైలపడిన నూతులను బాగు చేయుటకు ఉపయోగింతురు.

మైలపడిన నూతులు విభూతి తీర్థము, గోమయము, పసుపునీళ్ళు మొదలగువానివలన ఎంతమాత్రమును శుద్ధికానేరవని యెరుంగునది.

2 బురదగల నీళ్లలో సూక్ష్మజీవులున్నయెడల అందు ఇంటుపకాయగంధము, పటికిపొడుము మొదలగునవి కలిపిన అట్టిబురద సూక్ష్మజీవులతో పాటు బిందె అడుగునకు దిగును. అడుగుభాగముననున్న నీరు సూక్ష్మజీవులమయమై యున్నందున మైలగానే యుండును. ఇండుపకాయగంధము; పటికపొడుము.

2. నీటిని మరిగించి అందుండు సూక్ష్మజీవులను చంపుట. నీటినిమరిగించి శుద్ధి చేయుట.

ఈ విధానము మిక్కిలి సులభమయినది. ఎక్కడున్నను ఏవేళయందును, ఏమందు అక్కరలేకనే చేసికొనవచ్చును. ప్రాణమునందు ఆశఉన్నవారందరును కలరానుండి తప్పించుకొనవలెనని

మరిగిచల్లారిన నీటినిత్రాగిన చాలును. వారి కిది అభయహస్త మిచ్చును.

ఇంకొకమాట. కలరాసూక్ష్మజీవులకు విషములైన మందులను వేనినైన నీటిలోవేసి శుద్ధిచేయవలెనని మనముప్రయత్నించునప్పుడు అట్టినీటియందు మనము కలుపు విషములు మనదేహమునకు గూడ కొంతవరకైనను విషములుగా నుండవచ్చును. కావున అట్టినీటిని శుద్ధిచేయు విధములన్నిటిలోను దానిని చక్కగ మరిగించుటయే మంచిది.

నీటిని వడపోసి శుద్ధిచేయుట.

ఎంతపరిశుభ్రమైన గుడ్డతో ఎన్నిమడతలువేసి వడపోసినను కలరా సూక్ష్మజీవులుగల నీటిని మనము వడపోతవలన శుద్ధిచేయ లేము. ఎంతసన్నని సందులున్నను హానిగుండ కోట్లకొలది సూక్ష్మజీవులు అవలీలగ దూరిపోగలవు. వాని పరిమాణము అంగుళములో 48000 - వ వంతేగదా! కావున నీ సూక్ష్మజీవులను తొలగించురీతిని వడపోయవలెనన్న దానికి ప్రత్యేకమైనసాధనములు కావలెను. మనము సాధారణముగా చేయునట్లు గుడ్డతో వడపోసి యా నీరు శుద్ధమైనదని భ్రమపడకూడదు. కంటికి నిర్మలముగా కనబడు నీరుఅంతయు శుద్ధిఅయిననీరుకాదు. ప్రక్కపుటలోని వడపోతయంత్రములనుచూడుము.



6. వ పటము.

నీరు వడపోయు యంత్రము యొక్క ఆకారము 6-వ పటములో చూపబడినది. కలరా మొదలగు అంటువ్యాధి గల ప్రదేశములలో నివసించువారెల్లప్పుడును నీటి నిట్టియంత్రములతో వడపోసి కాసిగాని చక్కగపొంగ కాచిగాని త్రాగవలెను.



7. వ పటము.

నీరు వడపోయు యంత్రములోని నిర్మాణము 7-వ పటములో చూపబడినది. 1. మూత. 2. నీరు పోయు స్థలము 3. ఈ నీటిని వడపోయు గొట్టము, దీనిలో మిక్కిలి సన్నని రంధ్రములుండును. ఈ రంధ్రములగుండ పరిశుభ్రమైన నీరు క్రిందికిదిగి కల్మషము పై పాత్రములో మిగిలిపోవును. 4. నిర్మలమైన నీరు చేరెడి భాగము. 5. నిర్మలమైన నీటిని తీసికొను కొళ్లాయి.

నీటి మైల పడకుండ చేయు టెట్లు?

గోటితో చిదుమతగిన దానిని గొడ్డలితో కొట్టనేల ? నీటిని మైలపడకుండ చేసికొనుట సులభమయిన మార్గము లుండగా పరిశుభ్రమయిన నీటి నేల మైలపర్చవలెను? మైలపర్చిన నీటిని తిరిగి శుద్ధ చేసికొనుట కేల కష్టపడవలెను? అడుసు త్రొక్క నేల, కాలు కడుగ నేల?

కావున నీటిని మైలపడకుండ చేసికొనుటకు ఎయ్యవి సాధనములో తెలిసికొనవలెను.

బిందెడు మడినీళ్లలో మైల నీటి చిను కొకటిపడిన యెడల బిందెడు నీళ్ళును మైలపడిపోవుననుట మన మందర మెరిగిన సంగతియే. ఏలయనగా తగిన ఆహారము చిక్కినచో ఒక్కొక్కకలరా సూక్ష్మజీవి 24 గంటలలోపల అనేకలక్షల సూక్ష్మజీవులుగా వృద్ధిచెందునని మొదటి ప్రకరణములో చదివి యున్నారు. కావున మీకు వేరుసమాధానము చెప్ప నక్కరలేదు.

బిందెలోనీళ్లలో రవంత మైలగలిసిన యెడల గలుగు అపాయమును చూచితిమి. కాని మనవారలు బిందెయొక్క వెలుపలివైపున మైల నీటి బిందువొక్కటి పడినప్పుడును కూడ బిందెలోని నీరు మయిలపడినట్లు ఎంచుచున్నారు. ఇదిగాక మాల

వాని యొక్కగాని, బహిష్టులయిన బ్రాహ్మణ స్త్రీల యొక్కగాని వాసన బిందెకు కొన్ని గజములదూరములో తగిలినను ఆ బిందెలోని నీటిని కొందరు మైల పడినట్లు ఎంచుదురు.

మనవారలలో కొందరు ఎంతజాగ్రత్తగా నుందురో చూతుము.

ఒకరు త్రాగెడు చెంబులో మరియొకరికి నీరు త్రాగనీయకూడదందుము. మరియొకరు త్రాగిన యెడల వారియం దేమైన మైలయున్నచో, ఆమైలయా చెంబుద్వారా తమకు వ్యాపించునేమో అను భయము చేతనే కదా? ఇది మంచి ఆచారము. ఇట్టి మయిల తమకు తాకునేమో అని భయము కలిగినప్పుడు, నీరు త్రాగెడువానిని చేయిపట్టుమని చెప్పి, తమ చేతిలోని చెంబు పైకియెత్తి నీటిని ధారగా పోయుదురు. యిట్టి మయిల యేదియును తమకు తాకకుండ ప్రతివారును ఎంతజాగ్రత్త పుచ్చుకొనినను తప్పలేదు.

> చెంబు ద్వారా మయిల అంటును.

ఇంతటి మడి మయిలల జ్ఞానముగల హిందువులు మన చెరువులలోని నీటిని మయిల పరచరాదు. కలరాయొక్క సంపర్కముచే మయిలపడిన రోగి, తన మయిలను చెరువులలోన కలిపిన అనేకము

> నీటిని మయిల పరచిన వారికి ఆత్మహత్యానరహత్యాదోషములు వచ్చును.

లయిన నరహత్యలు చేసిన పాపమునకు పాలుపొందుచున్నారు.

కలరారోగి సంబంధమయిన మయిలను వారి బంధువులు స్నేహితులు నౌకర్లుమొదలగువారు, బట్టలమూలమునగాని మలమూత్రాదుల వలనగాని, తాకుటవలనగాని సర్వజనోపయోగమగు జలాధారములలో కలిపినయెడల ఆత్మహత్య నరహత్య పాపములను కట్టుకొందురు. ఏలయన తాముచేసిన తప్పుపని వలన తమకును తమగ్రామములలో నితరులకును కలరాతగిలి మరణము సంభవింపవచ్చును.

చేదలు, బట్టలు; వీనివలనగలుగు మయిల.

తమచేదల ద్వారాగాని బట్టలద్వారాగాని నూతులలో నిట్టి మయిలజేర్చక, నీరు తోడుకొనుటకు శుద్ధిచేసిన చేదలను ఉపయోగించుచు, శుద్ధిచేసికొనిన మనుష్యులచే తోడించుకొనవలెను. మయిలపడిన వార్లందరును, మయిలపడినచేదలతో మడిమయిల అను జ్ఞానము లేనివారై నూతులను ఉపయోగించినచో అట్టినూతులు నిమిషములో మయిలపడి విషపాత్రములతో తుల్యమగును.

పశువులు; పందులు మొదలగువానివలనగలుగు మయిల.

కావున గ్రామమునందలి చెరువులను నూతులను, బహుజాగ్రత్తతో ప్రతిగ్రామస్థుడును కాపాడుచు, తమవలనగాని, తమయొక్క పశువులు, పం

దులు, కుక్కలు, కోళ్ళు, బాతులు మొదలైన వాని వలనగాని, నీటికి మయిలయొక్క సంపర్కము కలుగకుండ చూడవలెను.

చెన్నపట్టణమునకు నీరునిచ్చు చెరువు పట్టణమునకు 12 మైళ్ళ దూరములో నున్నది. ఇట్టి సంపర్కమేమియు లేకుండ దాని నెల్లప్పుడును కాపాడుచుందురు. కావుననే ఈ చెరువు నీటిని త్రాగుట ప్రారంభించిన తరువాత ఈ పట్టణములో కలరా అనునది మిక్కిలి అరుదయ్యెను. ఎక్కడనో ఇతర గ్రామముల నుండి వచ్చినవారలయిన ఒకరిద్దరు రోగులు తప్ప, కలరాచే నీ పట్టణమునందలి జనులు మృతినొందుటయే లేదు. దీని కంతకును ఈ నీటియందు కలరా మయిల లేక పోవుటయే కారణము. చెన్నపట్టణములో కలరా.

3. మయిల పడినగాలికి శుద్ధి.

10 సంవత్సరములకు పూర్వము గాలి మూలము న కలరా వ్యాపించును నను నమ్మకము హెచ్చుగ నుండెను. కలరావలన గాలి మయిల పడినదని తలచి, అట్టిగాలిని శుద్ధిచేయు నిమిత్తమె, సర్కారువారు కలరా రోజులలో వీధులలో తారును కాల్చి పొగ వేయు చుండెడివారు. ఇప్పు డది యనవసర మని విడిచివేసిరి. ఒక వేళ వీధులలోని గాలి మయిల పడినను మైలపడిన గాలికిశుద్ధి

దానిని వాయుదేవుడే చక్కని గాలి పంపించి శుద్ధి చేయవలెను గాని, మనము వేయు తారుపొగలచే శుద్ధికానేరదు. ఇండ్లలోనిగాలి కలరాచే మయిలపడిన యెడల గంధకము, తారు, హారతి కర్పూరము, గుగ్గిలము, మొదలగునవి కాల్చి వానిపొగను ఇంటినిండ వ్యాపింపజేసి మయిలగాలిని గొంతవరకు శుద్ధిచేయ వచ్చును. ఇందుకు రెండు అభ్యంతరములుగలవు.

ఇండ్లలోగంధకము మొదలగునవి పొగవేయుట.

1. ఈ పొగను ఇంటినిండ వ్యాపింపజేయవలెనని సందులు లేకుండ తలుపులు మొదలగు వానిని చక్కగ మూసివేయవలెను. అట్లు మూసినను మన దేశమందలి పెంకుటిండ్లయొక్కయు తాటాకు ఇండ్ల యొక్కయు పైకప్పులయందు సందులగుండ ఈ పొగ దూరిపోవును. కావున ఇట్టి పొగమూలమున గాలిని శుద్ధిచేయుటకు మన ఇండ్లంతగా తగి యుండలేదు.

2. సూక్ష్మజీవులను చంపుటకు శక్తిగల యీ పొగ, మన ఆరోగ్యమునకుగూడ అపాయకరముగా నుండవచ్చును. కావున ఇట్టిపొగను ఇంటినిండ వ్యాపింపజేయునప్పుడు ఎవ్వరును ఇంటిలో నుండకూడదు. పిమ్మట తగినకాలమువరకు తలుపులు మొదలగునవి తెరచిపెట్టి, పొగ అంతయును ఇంటిలోనుండి

పోయినతరువాత, మన మాయింటిలోనికి పోవలెను. లేనిచో అపాయము కలుగవచ్చును.

గాలిని మయిలపడకుండ చేయుట క్రింది అంశములు మిక్కిలి ముఖ్యమైనవి. గాలినిమయిలపడకుండ చేయుటెట్లు?

1. జనసమ్మర్దము లేకుండుటకుగాను ఇండ్లనుదూరదూరముగా కట్టుకొని, ఇంటింటికిని మధ్యమున తగినంత ఖాళీస్థలమును విడిచిపెట్టి తోటలను పెంచుకొనుట.

2. ఊరియందు నివసించు పశువులు మొదలగు జంతువులకు విరివియైన కట్టడములను ఊరికి దూరముగా కట్టుకొనుట. అవి ఊరిలో నుండక తప్పనిచో అట్టిస్థలములను ఎప్పటికప్పుడు శుభ్రము చేసికొనుట. అట్టికట్టడములలో గాలి చక్కగా ప్రవేశించుటకై పెద్దపెద్దకిటికీలను పెట్టుకొనుట.

3. మురుగుదొడ్లను జలదారులను తరుచుగా శుభ్రము చేయించుకొనుట.

4. ఊరిమధ్యను చుట్టుప్రక్కలనుండు కొలుములు, గోతులు, పంటకాలువలు, బందము మొదలగు వానిలో క్రుళ్ళునీరు నిలవకుండ జేసికొనుట.

ఈపై జెప్పిన దానివలన గాలిని మయిలపడకుండ చేసికొనుటకు కొంతవరకు సాధ్యమగును.

మూడవ ప్రకరణము

కలరావ్యాధియొక్క గుణములు.

కలరా వ్యాధి యొక్క గుణములు.

సూక్ష్మజీవులు కడుపులో ప్రవేశించినది మొదలు వ్యాధిగుణములు కనబడు వరకు ఎన్నిదినములు పట్టునో నిశ్చయముగా జెప్పుటకు వీలు లేదు. రెండు దినములు మొదలు అయిదుదినములలోగా బహుశః వ్యాధి పరిణమించును. అయినను అక్కడక్కడ దీని పరిణామకాలము రెండు రోజులకంటె తక్కువగా నుండుటయు అయిదు రోజులకుమించి రెండు వారములవరకు వ్యాధి పరిణమింపకుండుటయు గూడ అరుదుగ గలదు.

కలరాయొక్క గుణములు కొందరు రోగులలో నొకవిధముగను, మరికొందరియందు వేరొకవిధముగను ఉండవచ్చును. అనగా కొందరి కది మిక్కిలి యకస్మాత్తుగ తనచిహ్నములజూపును. మరికొందరికీవ్యాధి సోకినతరువాత మున్ముందుగా రెండు మూడు దినములవరకు నీరసము, ఏదోయొక విధమున జబ్బుగా నున్నట్లుతోచుట, తలతిరుగుట, చెవులలో ధ్వనులు, బొడ్డుపై భాగమున కడుపులో నొప్పి

మొదలగు నీ చిహ్నములతో ప్రారంభించును. ఒకా నొకప్పుడు సామాన్యమైన అజీర్తి విరేచనములతో ప్రారంభింపవచ్చును. అట్టి చిహ్నములనుబట్టి కలరా వ్యాధియొక్క కాలమును మూడుదశలుగ విభజింప వచ్చును.

1. ఆరంభదశ.

2. వాతపుదశ.

3. ఉష్ణదశ.

1. ఆరంభదశ :—ఈదశలో పైనిజెప్పిన ప్రకార ము అకస్మాత్తుగగాని, కొన్నిఇతర చిహ్నములతో కూడిగాని విరేచనములు ప్రారంభించును. సామా న్యముగా కడుపులోనొప్పి, విరేచనము పల్చగనుం డుట, ఒకొక్కప్పుడు వాంతులు, తలనొప్పి, విచార కరముగా నుండుట, ఇవి మొదట ఒకటి రెండు రో జులవరకు నుండును. ఆరంభదశ.

2. వాతపుదశ :—ఈదశయందు భయంకరము లైన విరేచనములు ముఖ్యమైన గుణము. ఆరంభ దశలో విరేచనములు కొద్దిగనున్న యెడల అవి యి ప్పుడు హెచ్చుగును. లేనియెడల ఇప్పుడు ప్రారంభిం చును. విరేచనముయొక్క మామూలురంగు నశిం చిపోయి, అది గంజినీళ్లవలె ఖిక్కిలి పలుచగను, వాతపుదశ; విరేచనములు.

తెల్లగను ఉండును. ఈవిరేచనములు చప్పగగాని, కొంచెము ఉప్పగగాని ఉండునని వ్రాసియున్నారు. ఇందు కొన్ని లవణములును శ్వేతధాతువు (Albumin) ను ఉండును. కడుగువలె మిక్కిలి తేలిక గానుండు నీ విరేచనములను నిలువయుంచి పరీక్షించినయెడల దీని అడుగునకు సన్నని ఇసుక నలుసుల వలె నుండు కొంచెము కందునర్ణముగల విరుగుడు చేరుచుండును. ఈ విరుగుడునందు రక్తమునందలి తెల్ల కణములును, కంది యెరు పెక్కిన పేగులయందలి పైపొరలముక్కలును, అనేకములైన సూక్ష్మజీవులును, కన్పట్టును. ఒకానొకప్పుడు పేగులు పుండుపడి వానినుండి స్రవించెడునెత్తురుతో కలియుటచేత విరేచనము కొంచెము ఎరుపెక్కియుండినను యుండవచ్చును. విరేచనములు మిక్కిలి పలుచగనుండి కడవలతో దిమ్మరించినట్లును, చిమ్మటి గొట్టములతో చిమ్మినట్లును, ఉండును. విరేచనము లగునప్పుడు కడుపులో బొళ బొళ మనియు గురు గురు మనియు ధ్వనులు గలిగి యుండును. సామాన్యముగా కడుపు బిగబట్టినట్లు నొప్పులుగాని పొర్లి పొర్లి వచ్చు నొప్పులుగాని ఉండవు. అరుదుగ నుండుటయు గలదు. సామాన్యముగా విరేచన

ములు ప్రారంభించినతోడనే బహునీరసముగనుండి మనిషిని పడగొట్టును. తక్షణమే కాలు చేతులు చలువలు గ్రమ్మవచ్చును. ఉమ్మి చిక్కబడి దాహ మధిక మగును. నాలిక తెల్లబారును. కాలుచేతు లీడ్చుకొనిపోవును.

విరేచనములు ప్రారంభించిన ఒకటిరెండు గంట వాంతులు. లలోగా వాంతులు ప్రారంభమై ఒకవాంతిమీఁద మరియొకటి తరుముకొనివచ్చినట్లుగా నగును. వాం తిలో మొదట అరగీఅరగని అన్నము వెలువడును. పిమ్మట విరిగిన పాలలోని నీళ్లవలె నుండును. తరు వాత విరేచనముయొక్క కడుగువంటిరంగే వాంతు లకును గలుగును. వాంతి అగుటకు పూర్వము సాధా రణముగా నధికమైన వికార ముండదు. వాంతి అగు టకును మిక్కిలి కష్టపెట్టదు. ఊరకే దిమ్మరించు నట్లుగా పెద్దపెద్దవాంతులు మడుగులు గట్టిన ట్లగును. వీనితోపాటు నిస్సత్తువ అధికమై కాలుచేతులలో ఈడ్పులుహెచ్చి కొంకర్లుపోవును. కండలన్నియు కొయ్యలవలె నిగుడుకొనును. రోగి. యిట్టి దశ లో గిజగిజ తన్నుకొనుచు ఇటునటు దొర్లాడును. చేతులను ఈవైపునుండి ఆవైపునకును ఆవైపునుండి ఈవైపునకును విసరికొట్టుచు బహు ఆయాసముతో

మిక్కిలి విసుగుతో అతి దాహముతో ఎదురు రొమ్ము మంటతో కాళ్ల ఈడ్పులతో నలిగిపోవును. అంతట కాళ్ళుచేతులు చలువలుగ్రమ్మి రోగి మూర్ఛిల్లినట్లు పడిపోవచ్చును.

శరీరము లోని నీరు హరించి పోవును.

విరేచనముల మూలమునను, వాంతుల మూలమునను, శరీరమునందలి నీరంతయు వెడలిపోవుటచేత ముఖము మొదలగు మెత్తనిభాగము లన్నియు వాడి ముడతలు పడును. చెక్కిళ్లు దిగుచుకొని పోవును. ముక్కు సన్నగించి వదలిన ట్లుండును. కండ్లు గుంటలుపడును. వ్రేళ్ళుచాకలవాని వ్రేళ్లవలె నీటిలో నానినట్లు ముడుచుకొని పోవును. శరీరము కాంతివిహీనమై నలుపారి చల్లని చెమటతో కప్పియుండును. గొంతుక బొంగురుపోవును. మూత్రము హరించిపోవును.

గొంతుక బొంగురుపోవును: నాడిసన్నగించును.

ఉచ్ఛ్వాసనిశ్వాసముల వేగ మధిక మగును. ఊపిరివిడుచుటకు అతి ఆయాసముగ నుండును. ఊపిరి గాలి మిక్కిలి చల్లబడును. క్రమముగా గొంతుక యొక్క బొంగురు హెచ్చి, రహస్యపుమాటల వలె దిగును. నాడి సన్నగించి నీరసముగ, అతివేగముగ, పరుగెత్తుచుండును. పిమ్మట కొంతకాలము వరకు నాడివచ్చుచుపోవుచుండును. మినుకుమినుకు మనుచు

కనుపట్టుచు తుదకు బొత్తిగ నగుపడకుండ నుండ వచ్చును. శరీరవేడిమి వేగముగ ననేకడిగ్రీలుతగ్గిపోవు ను. 93 లేక 94 డిగ్రీలవరకును పడిపోవచ్చును. చంక లోనున్న వేడిమికంటె నోటిలోని వేడిమి ఇంకను నాలుగైదు డిగ్రీలు తక్కువగ నుండుటయు గలదు. ఇట్టి సమయములయందుకూడ ఆసనమునందలి వేడిమియు, శరీరములోపలనుండెడు ఇతర అవయవముల వేడిమియు, క్రమక్రమముగ నధికమై సామాన్యముగ 101 మొదలు 105 డిగ్రీలవరకు హెచ్చును. శరీర వేడిమి తగ్గుట.

షరా:— సామాన్యముగా మానవశరీరముల వేడిమి ఫారన్‌హీటు ధర్మామీటరు * అనుగాజు కొలతపుల్లతో పరీక్షించిచూచిన 98½ డిగ్రీ లుండును. ఈకొలతపుల్లకు మనశరీరవేడిమి చక్కగ అంటుటకై కొన్ని నిమిషములు ఆపుల్లను చంకలోగాని, నోటిలో నాలుకక్రిందగాని ఉంచి పరీక్షించుదురు. చంకలోవేడిమికంటె సామాన్యముగా నోటివేడిమియు, ఆసనవేడిమియు, ఒకడిగ్రీకి మించకుండ అధికముగ నుండును; అనగా 99 డిగ్రీలు ఉండవచ్చును.

---

* దీనిని తెలుగులో ఉష్ణతామాపకము అందురు. దీని నిర్మాణమునుగూర్చి పదార్థ విజ్ఞానశాస్త్రమునందున 195 పుట చూడుము. (రెండవకూర్పు).

మూత్రము హరించును.

ఈ వాతపుదశలో కొంతసేపటికి విరేచనములు కట్టునుగాని వాంతు లెప్పటివలెనే యుండును. మూత్రము క్రమక్రమముగ తగ్గి తుదకు మొదలంట హరించిపోవును. ఈదశయందు రోగి వెక్కిలి విసుగుదల గలిగి యుండి మాట్లాడుట కిష్టములేనివాడైనను మనస్సు నిర్మలముగానే యుండును. కలరాగుణములు ప్రారంభించిన తరువాత ఈదశ అయిదారు గంటలలోగా ప్రారంభించి పండ్రెండు గంటలు మొదలు ఇరువదినాలుగు గంటలవరకును విడువకయుండ వచ్చును. సామాన్యముగా ఈదశ

మనోనిర్మలత్వము.

నుండి తెప్పరిల్లకయే క్రమముగా స్పృహదప్పి యొకానొకప్పుడు సంధించిపరాకు మాటలలోదింపి రోగిమృతినొందుట గలదు. ఒకానొకప్పుడు ఆరంభదశలేకయే వ్యాధి ప్రారంభించుటలోనే వాతపుదశ ప్రారంభించి విరేచనము లఘకముగ కాక మునుపే ఒడలు చలువలు గ్రమ్మి క్రుంగిపోవుటయు గలదు.

ఉష్ణదశ; జ్వరము.

3. ఉష్ణదశ:—వాతపుదశలో దిగినతరువాత పది పండ్రెండు గంటలలో రోగి మృతినొందనియెడల క్రమముగా వాంతులు విరేచనములును, సంఖ్యయందును, పరిమాణమునందును తగ్గును. చేతియందు

నాడి తిరిగి యాడుటకు ప్రారంభించును. శరీరము నందుండు వేడిమి కొద్దిగ వెలుపలకు స్ఫురించును. ఈ చిహ్నము చూచిన తోడనే మనము రోగిని గూర్చి ధైర్యము బూనవచ్చును. ఇట్టి రోగులయందు ఇంతకు పూర్వము హరించిన మూత్రము కొన్ని గంటలకు తిరిగి స్రవించి రోగిని అపాయమునుండి తప్పించును. ఇట్టివారలు కొద్దిరోజులలోనే శరీర బలమును తిరిగి సంపాదించుకొందురు.

ఇట్లు గాక ఒకానొకప్పుడు శరీరము వెచ్చబడి, నాడి స్ఫుటపడి ముఖవైఖరి బాగుపడి, విసుగు దలమాని, మూత్రము స్ఫురించి, విరేచనములు హరించి, జీర్ణరసము లుద్భవించునట్టి సమయములో ఉష్ణము మరింత అధికమై జ్వరము అంకురించును. కొద్ది జ్వరమైన యెడల కొన్ని ఘడియల లోనే దిగిపోవును. లేదేని సామాన్యముగా నాలుగైదు రోజులును, అరుదుగ పదునైదు రోజుల వరకును ఈ జ్వరము బాధింపవచ్చును. ఇప్పుడు విరేచనములు కొంచెము పసరెక్కి చెడువాసనగ నుండును. మూత్రము రెండురోజులు మొదలు ఆరు రోజులవరకు ఒక్కొకప్పుడు రాకయుండును. మొదట నది వచ్చునప్పుడు కొద్దిగను, ఎఱ్ఱగను, మలి

నముగను శ్వేతధాతువు గలదిగను ఉండును. క్రమముగ నధికమై తెల్లనైన దగును. మొదట మూత్రమునందు లవణాదులు మిక్కిలి తక్కువగ నున్నను క్రమముగ కొన్నిరోజుల వరకును ఇవి మూత్రమునందు మామూలుకంటె నెక్కువగ నుండవచ్చును.

నాలుగవ ప్రకరణము

చికిత్స

ఫలానా ఔషధము కలరావ్యాధికి నిశ్చయమైనమందు అనిచెప్పుటకు వీలు లేదు.

చలిజ్వరమునకు క్వాయినా మందు అనియు మలబద్ధమునకు ఆముదము మందు అనియు నిర్ధారణగా చెప్పినట్లు కలరావ్యాధికి ఫలానా ఔషధము తగిన మందు అని నిశ్చయముగా చెప్పుటకు వీలు లేదు. ఏ యే మందులు కలరాసూక్ష్మజీవులను తప్పక చంపగలవో ఆమందులు కలరావ్యాధికి తగినమందులని చెప్పనగును. మనశరీరములో ప్రవేశించిన కలరాసూక్ష్మజీవుల నిట్లు చంపి వ్యాధిని కుదుర్చు మందులెవ్వియు ప్రస్తుతము మనకు నిశ్చయముగా తెలియవు.

కాని ఈ సూక్ష్మజీవులవలన పుట్టువిషములు మన శరీరమునందు వ్యాపించి మనకు హానికలుగచేయుచున్న సమయములో అట్టివిషములకు విరుగుడుగా నుపయోగించుమందు లెవ్వియయినను మనకు తెలిసినచో అట్టివాని నుపయోగించి మనపేగులలో నీ సూక్ష్మజీవు లున్నను వానిని మనము లెక్కచేయక యుండవచ్చును. అట్టివిరుగుడు మందులుకూడ ఇంత

వరకు మన కెవ్వియును నిర్ధారణగా తెలియవు. *

కలరారాకుండ టీకాలు వేయుట.

మశూచికమునకు విరుగుడుగా నుపయోగించు నుద్దేశ్యముతో టీకాలు వేయుచున్నారు. ఈ టీకాలువేయుటకు ఉపయోగించు రసము మశూచికపు సూక్ష్మజీవులవిషములనుండి పుట్టినది. టీకాలు వేయుటవలన ఈవిషము మనశరీరములో కొద్దికొద్దిగా ప్రవేశపెట్టబడి అట్టి విషమునకు మనశరీరము క్రమక్రమముగా నలవాటుపడును. అలవాటుపడినమీదట ఎట్టివిషమైనను సామాన్యముగా మనకుహానికలుగచేయదు. టీకాలమూలమున మశూచికపు విషమునకలవాటుపడిన వారి శరీరమునందు, మశూచికపు సూక్ష్మజీవులు ప్రవేశించినను వారిశరీరములో నా సూక్ష్మజీవులతీవ్రము తగ్గిపోయి మశూచికము అంతగా వచ్చుటలేదు.

ఈప్రకారము కలరా సూక్ష్మజీవులకుకూడ విరుగుడులను తయారుచేయుటకు వైద్యులనేకులుప్రయత్నించిరి. ఇప్పుడును ప్రయత్నించు చున్నారు గాని ఇంతవర కెవ్వరును పూర్ణముగా జయము నొందినట్లు చెప్పజాలము.

---

*ఆంధ్రవిజ్ఞానసర్వస్వములో (The Telugu Encyclopedia) అంటువ్యాధులు 204-223 పుటలు చూడుము.

1. వ్యాధియొక్క కారణమును బట్టిచూడగా సూక్ష్మజీవులను నశింపుచేయుటకై చేయు చికిత్స. కలరా సూక్ష్మజీవులుపేగులలో నున్నప్పుడు వానిని చంపుటకు ప్రయత్నించుట ముఖ్యమైన పనిగా తోచును. ఇందునిమిత్తమై శాలాలు (Salol) 5 మొదలు 15 గ్రెయినులు, లేక గ్వాయికాలు కార్బనేటు మొదలు 10 గ్రెయినులు లేక హారతికర్పూరం 2 మొదలు 5 గ్రెయినులు మొదలగునవి కొందరిచ్చెదరు.

*కొందరు ప్రథమదశయందు వచ్చినరోగికి జాడించి ఒకటిరెండు విరేచనము లగునట్లు ఒకపలం ఆముదముగాని, అరపలంమొదలు ఒకపలమువరకు మగ్నగంధకితము (Magnesium Sulphate) అను ఉప్పును గుక్కెడు నీళ్లతోచేర్చి దానినిగాని, మొట్టమొదట నిచ్చి విరేచనమైన తరువాత రసభస్మము (Calomel) గ్రెయినులో6-వ వంతుచొప్పున గంట గంటకు ఇచ్చుచు వచ్చెదరు.

కొందరీ రసభస్మమునే మొదట 5 గ్రెయినుల

* నేనుసామాన్యము గారసభస్మము (Calomel) గ్రెయినులో ఆరవవంతును కస్తూరిగ్రెయినులో సగమును,హారతి కర్పూరము ఒకగ్రెయినును కలసినమాత్రలను గంట కొక్కటి చొప్పున ఇచ్చెదను. ఈమాత్రలు ప్రారంభదశలో మిక్కిలి ఉపయోగకరముగా కానుపించుచున్నవి.

మోతాదుల రెంటి నిచ్చి తరువాత 3 గ్రెయినుల మోతాదులను 6 గంటల కొకటి చొప్పున ఇచ్చుట మంచిదని వ్రాయుచున్నారు.

కాని రసభస్మము హెచ్చు మోతాదులుగా నుపయోగించుటవలన ప్రయోజన మంతగా కాన రాదు. సూక్ష్మజీవులను చంపుటకు మాత్రమే ఉద్దే శించి ఇచ్చినయెడల గంట గంటకు గ్రెయినులో 6-వ వంతు మోతాదుల చొప్పున ఇచ్చుటయే మంచిది.

వేడిగనుండు వగరు పదార్థములను 2 గంటల కొకసారి పేగులలోనికి ఆసన మార్గమున పిచికారీ చేసిన మంచిది. సలసలకాగి చల్లారిన నీళ్లలో వేయిం టికి 5 పాళ్లు టానిక్ ఆసిడ్డును, నల్లమందు అరకు 5 పాళ్లును తుమ్మజిగురు 30 పాలును చేర్చి కలిపి ఆ ద్రావకమును గోరువెచ్చగా నుండునట్లుగా మెల్ల మెల్లగా పేగులలోనికి ఆసనమార్గమున నెక్కింప వలెను. ఈ టానిక్ ఆసిడ్డు కలరా సూక్ష్మజీవులకు బలవద్విరోధియగుటచే వానినక్కడ నశింపుచేయు ననియు అందుచే ఈప్రయోగము మిక్కిలిఉపయోగ కర మనియు ఒకరు వ్రాయుచున్నారు.

సూక్ష్మజీవులను నశింపుజేయు నుద్దేశముతో ఇవి

గాక మరికొన్ని ఔషధములు ప్రస్తుతము తరుచుగ వాడుకలో నున్నవి.

1. పొటాసియము పర్మాంగనేటుఅనుమందును నలుసంతముక్కను అర్ధశేరు నీళ్లలో వేసిన యెడల ఆ నీళ్లుయెర్రచంద్రకాంత పుష్పవంటి ఒక విధమైన చక్కని మెరుపు వర్ణము (Pink) గల దగును. ఆ నీళ్లలో కల్మష మేమయిన నున్నయెడల అట్టి కల్మషమును ఈ మందు తినివేయును. ఆ నీళ్లలోనికల్మషము హెచ్చుగ నున్నయెడల ఈ మెరుపు వర్ణము మారి మలినమైన వర్ణమగును. కల్మషము బొత్తిగ లేని యెడల మెరుపు రంగు ఎప్పటికిని అట్లే యుండును. ఈ మందునే నూతులలోని కలరా సూక్ష్మజీవులను చంపి నీటిని శుభ్రపరచుటకు ఉపయోగింతురు. పరిశుభ్రమైన నీటిలో పొటాసియము పెర్మాంగనేటును శేరునీటిని రెండు గురిగింజలెత్తు చొప్పున వేసి (4000మొదలు 8000లకు 1 పాలు చొ) కలిపి ఆ నీళ్లను రోగికి మాటిమాటికి త్రాగుట కిచ్చిన యెడల, ఆ నీరు కడుపులోనికి పోయినప్పుడు అక్కడి కలరా సూక్ష్మజీవులను చంపునని కొందరి అభిప్రాయము. ఒకవేళ ఈ నీళ్లు వాంతియై పోవుచుండినను నష్టము లేదు. ఈ మందునీళ్లు కడుపులోనికి పోయి

పొటాసియం పర్మాంగనేటు తో చికిత్స.

లోపలి భాగములను కడిగి శుభ్రముచేసికొని తిరిగి వచ్చుచుండుటచేత కొంత గుణముకలదు.

ఈ పొటాసియము పర్మాంగనేటునే కియొలిన్ అను నొక తరహా పరిశుభ్రమైన మట్టితో చేర్చి మాత్రలుచేసి ఒక్కొక్క మోతాదునకు ఒకటిలేక రెండు గ్రెయినులు చొప్పున గంట కొక్కొక్కమాత్రచొప్పున ఇచ్చినను ఇయ్యవచ్చును. వైద్యుడు తన కనుకూలించిన ప్రకారము మాత్రలనుగాని ద్రావకమును గాని ఉపయోగింప వచ్చును.

నిమ్మకాయ పులుసుతో చికిత్స.

2. కలరా సూక్ష్మజీవులు పుల్లని ద్రావకముల లోచచ్చును. పరిశుభ్రమైన నీళ్లలో నిమ్మకాయ రసమునుపిండి, త్రాగుటకనుకూల మగునంత పుల్లగాచేసి, ఆ నీటినిమాటిమాటికి త్రాగించినయెడల, ఆ నీళ్ళు కడుపులోనికిపోయి కలరా సూక్ష్మజీవుల ను చంపునని కొందరియభిప్రాయము. ఈచికిత్సవలన ననేక రోగులకు కుదిరినదని వాడుకగలదు. కొన్ని చోట్ల నిమ్మకాయనీటికి బదులుగా పుల్లని తరవాణి నీళ్లనుగాని, పుల్లని కల్లు నీళ్లనుగాని (Veniger) ఇచ్చెదరు. నేను సాధారణముగా నీ నిమ్మకాయ నీటి లో నొకపాడుముపట్టంత సూరేకారమును త్రాగి

పప్పు డెల్లనుచేర్చి యిత్తును. ఇందుచే మూత్రము జారీగా అగునని కొందరి అభిప్రాయము.

11. వ్యాధియొక్క గుణములను బట్టిచూడగా గుణములను ఈక్రిందవ్రాసిన 8 విషయములు ముఖ్యమైనవిగాబట్టి చికిత్స చేయుచును.

1. విరేచనములను ఆపుట.

2. వాంతికట్టించుట.

3. శరీరముయొక్క వేడిమి తగ్గిపోకుండ కాపాడుట.

4. విరేచనముల మూలమున శరీరమునందలి నీరంతయు పోవుటచే శరీరమునందలి నెత్తురు చిక్కబడును. అట్లు చిక్కబడిన నెత్తుటినిపలుచన చేయుటకును, తగ్గిపోయిన నెత్తుటిని తిరిగి పూర్తిచేయుటకును ప్రయత్నించుట.

5. నీరసించిన నాడికి బలమునిచ్చుట.

6. కాళ్లుచేతులు కొంకరులుపోకుండను ఈమూర్ఛ కొనిపోకుండను చేసి రోగియొక్క బాధను నివారణ చేయుట.

7. హరించిపోయినమూత్రమును తిరిగి స్రవింప చేయుట.

8. పథ్యము.

1. విరేచనములను ఆపుట.

విరేచనములను ఆపుటకు చికిత్స.

ఇందు కొరకు సామాన్యముగా లెడ్ అసిటేటు 20 పాళ్లును, నల్లమందు 1 పాలును, హారతి కర్పూరం 10 పాళ్ళునువేసి కలియనూరి ఒక్కొక్క మాత్ర 3 గ్రెయినుల చొప్పున మాత్రలుకట్టి అరగంటకొక మాత్ర విరేచనములు కట్టువరకు ఇచ్చెదరు. మరికొందరు

డైల్యూటు ఆరోమేటిక్ సల్ఫ్యూరిక్ ఆసిడ్డు. } 15 చుక్కలు

నల్లమందు ద్రావకం 15 చుక్కలు

గ్రుక్కెడు నీళ్లతోచేర్చి 3 గంటల కొకసారి ఇచ్చెదరు. ఇతరులు

కాంఫర్ డ్రైన్ 10 చుక్కలు

*డైల్యూటుసల్ఫ్యూరిక్ ఆసిడ్డు 15 చుక్కలు గుక్కెడు నీళ్లతో 3 లేక 4 గంటల కొకసారి ఇచ్చెదరు.

ఈ మందులు కొంతవర కుపయోగమే కాని వీని కంటె ఈక్రింద వ్రాయబోవు మందు కలరాయొక్క ప్రారంభ స్థితిలోని విరేచనములకు మిక్కిలి యుపయుక్తమని తోచుచున్నది.

---

* అనగా సల్ఫ్యూరిక్ ఆసిడ్డు-9 పాళ్లు మంచినీళ్ళు-11పాళ్ళు.

ఆరోమేటిక్ సల్ఫ్యూరికు } 20 చుక్కలు
ఆసిడ్ గ్లైల్యూటు

కవిరిద్రావకం(Tincture Catechu) 60 చుక్కలు

ఓమద్రావకము లేకసోపువిత్తుల } 15 చుక్కలు
ద్రావకము (Spirits Anethi)

నల్లమందుద్రావకము(Tincture Opii) 10 చుక్కలు

స్పిరిట్సు ఈథరు (Sqirits Aether) 15 చుక్కలు

మొత్తము 120 చుక్కలు

ఈ మందుకొక్క మోతాదు పెద్దవాండ్రకు 60 మొదలు 120 చుక్కలు. ఒక మోతాదును 3 గంటల కొకసారిగాని, విరేచనములు హెచ్చుగ నుండిన యెడల ఒక్కొక విరేచనమునకు ఒక్కొక మోతాదు చొప్పునగాని ఇయ్యవలెను.

ఆడవాండ్రకు అరమోతాదులతో ప్రారంభింపవలెను. 12 సంవత్సరములలోపు వయస్సుగల పిల్లలకు సంవత్సరము వయస్సునకు 5 చుక్కలుచొప్పున ఈయవలెను. సంవత్సరములలోపు పిల్లలకు నెల వయస్సునకు అరచుక్క చొప్పున ఇయ్యవచ్చును. అయినను పిల్లల కిచ్చునప్పుడు జాగ్రతగా చూచుచుండవలెను. ఈ మందును ఎల్లప్పుడు ఒక్కొక మోతాదు ఒక ఆవున్సు అనగా గ్రుక్కెడు నీళ్ల

తో చేర్చి ఇయ్యవలెను. కొంచెము నెయ్యి ఎక్కువ చేర్చినను జబ్బులేదు. ఈ మందును సాధారణముగా కలరా విరేచనములకేగాక ఇతర విరేచనములకుగూడ వైద్యుడు తన అనుభవము కొలదిని ఉపయోగించుకొనవచ్చును.

ఇది సాధారణముగా ప్రతి ఇంగ్లీషు మందుల అంగడిలోను ఆసుపత్రిలోను దొరుకును. ఒక మోతాదునకు సాధారణముగా ఒకటి రెండు అణాలు ఖరీదు ఈయవచ్చును.

మొదటి దశలో పైనచెప్పిన మందు లన్నియు కొంతవర కుపయోగకరముగా నుండవచ్చును. కాని కొందరకొలది ఆ మందు కాదని ఇది అదికాదని యింకొకటి లెక్కలేకుండ నియ్యకూడదు. అనవసరమైన మందులను మితిలేకుండ నిచ్చినయెడల అవి రోగికి హానికలుగచేయవచ్చును. ఏలయన, కడుపులో అట్టి సమయమున ఏది పడినను వాంతిబాధ అధికమగును. ఒకవేళ అది ఇమిడినను శరీరమునందలి రక్తప్రవాహము అప్పుడు మిక్కిలి మందమై యుండుట చేత ఆమందులు జీర్ణము కానేరవు.

విరేచనము లధికముగా నుండక కడుపునొప్పియు కాళ్ళు తీపులును మిక్కిలి అధికముగా నున్న

మొదల నల్లమందు కొంతవరకుపయుక్తము. దానిని కూడ పైజెప్పిన కారణములచేత నోటిమార్గమున నిచ్చుటకంటె నేర్చినవైద్యుడు దానికి బదులుగా మార్ఫియాను గుణిగింజలో 8 వ వంతు మొదలు నాలవ వంతువరకు నెత్తురుకోనికి బోలుసూదిగల గాజుపిచికారీతో ఎక్కించుట యుక్తము.

విరేచనమును నిలుపుటకై వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారు ఈ క్రింది ప్రయోగములను వ్రాసియున్నారు. ఆయుర్వేదీయ చికిత్స.

౧. " శుద్ధిచేసిన ఇంగిలీకము.
నల్లమందు.
తుంగముస్తలచూర్ణము.
కొడిశపాలవిత్తులచూర్ణము.
జాజికాయచూర్ణము
హారతికర్పూరము.

వీని నన్నింటిని సమభాగములుగ గ్రహించి ఖల్వములో వేసి చక్కగ నీళ్లతో మెత్తగ మాత్ర లగు వరకు నూరి పెసలవలె మాత్రలు చేసి నీడను యెండించి సీసాయందు జాగ్రతచేయవలయును. విరేచనములు అధికమగుచుండెనేని, రెండేసి గంటలకు రెండు మాత్రలు చొప్పున విరేచనములు నిలుచువరకును

ఇయ్యవలెను. ఈ ఔషధమునకే భైషజ్యరత్నా వళి యను ఆయుర్వేదీయ గ్రంథమందు "కర్పూర రసము" అని పేరుపెట్టబడినది.

౨. తుంగముస్తలచూర్ణము.

కొడిశపాలవిత్తులచూర్ణము.

మిరియాలచూర్ణము.

ఎండు మిరపకాయల చూర్ణము.

హారతికర్పూరము.

నల్లమందు.

వీనిని సమభాగములుగ గ్రహించి ఖల్వములో ఉంచి నీళ్లతో మాత్రయగువరకు మెత్తగ మర్దన చేసి కందిగింజవలె మాత్రలుచేసి సీసాలోవేసి జాగ్రతగా నుంచవలెను. పైని వ్రాసిన ప్రకారము వీనిని ఉపయోగింపవలెను. ఈ మాత్రలనె మా ఆయుర్వేదవైద్యశాలయందు 'ఘనసారవటి' యని వాడెదము.

ఒకతులము ఎండుమెరపకాయ గింజలను మూకుటిలోవేసి దోంమాడ్చి అందు పావుశేరునీళ్లుపోసి కొంచెముసేపుంచి యానీటితో నాగింజలను బాగుగ గలిపి వడగట్టుకొని మంచిపాత్రయందు భద్రము చేయవలెను.

విరేచనములు ఆరంభమైనతోడనే ఒక్కొక్క గంటకు గుక్కెడు కషాయమును త్రాగవలెను. ఈ కషాయమునే పైనిజెప్పిన రెండురకముల మాత్రలకు అనుపానముగ కొంచెము పంచదారతో కలిపి ఇయ్యవచ్చును.

3. శుద్ధ రసకర్పూరము.
శుద్ధ రససిందూరము.
శుద్ధ ఇంగిలీకము.
శుద్ధిచేసిన వత్సనాభి.
పాపుదారు.
గోరోజనము.
మిరియాలు.
కస్తూరి.
జున్ను (లేక అడిపచ్చికాన).
నల్లమందు.

ఈ వస్తువులను సమభాగములుగ గ్రహించి, కస్తూరినల్లమందుగాక, మిగిలిన అన్నివస్తువులను ఖల్వము లోవేసి చనుబాలతో మెత్తగానూరి బిళ్లగాచేసి ఆ బిళ్లలను, లేత రావియాకు మడతలో ఉంచి పైన దారముతోకట్టి పిడకలనిప్పులో ఉడుకునంతవరకు ఉంచవలెను. అటుపిమ్మట కుమ్ములోనుండి తీసి పైని

ఆకులను విప్పివేసి లోపలబిళ్లనుతీసికొని తిరుగఖల్వములోనుంచి చనుబాలతో బాగుగా రెండుమూడు గంటలు నూరి తిరిగి బిళ్ళచేసి పై ప్రకారము రావి ఆకులమడతలో ఉంచి ఉడుకునట్లు పుటము వేయవలెను. ఈ రీతిని ఏడుసార్లునూరుచు పుటము వేయవలెను. ఎనిమిదవతడవ, కస్తూరి నల్లమందు చేర్చి, బాగుగ మూడు జాములు చనుబాలతో నూరి, కందిగింజల వలె మాత్రలుచేసి నీడను ఎండించి సీసాలో భద్రపరచవలెను. విరేచనములు అధికమై నాడి బలహీనమై సర్వశరీరము బలములేకయుండి, మూత్రము వెడలక నిశ్చేష్టితులై యుండెడి రోగులుకూడ వేలకొలది ఆసన్నమృత్యువుచుండి తప్పించుకొని పోవుచున్నారు. ఇయ్యది మా సప్తపూరుషములనుండి యనుభవసిద్ధమగు ఔషధరాజము ఇయ్యది ఏస్థితిలోనుండు కలరానైనను బోగొట్టుటయేగాక బాలింతలకు గలుగు గ్రహణి, అతిసారములు, ఇతరులకుంగల చిరకాలాతిసారములు గ్రహణీ రోగములను కూడ మాన్పును. కలరా రోగులకు ఈ మాత్రిలను రెండేసి గంటలకు రెండు మాత్రలు చొప్పున విరేచనములు నిలుచువరకును ఇయ్యవచ్చును. మోతాదులను వయోధర్మముల ననుసరించి మార్చుకొన

వలెను. ఇతర అతిసార గ్రహణి రోగులకు, రోజుకు 3 సార్లుకాని లేక వ్యాధిననుసరించిగాని బుద్ధిమంతులగు వైద్యులు ఉపయోగపరచవలెను. ఈ మాత్రలనే మా వైద్యశాలయందు "కస్తూరి గ్రహణిమాత్రలు" అని వాడెదము.

౮. మరియుకొందరు దేశీయ వైద్యులు భాండవ కర్పూరము (రసభస్మము లేక ఇంగిలీక భాండవము) అనుదానిని వారికితోచినట్లుకలరా రోగులకుపయోగించెదరు. ఇయ్యది కలరా రోగులకు మంచిదైన ను ఉపయోగించెడివారలు, కొంచెము జ్ఞానము గలిగి కలరాయొక్క ప్రారంభదశయందు రోగియొక్క స్థితిని చక్కగ పర్యాలోచనచేసి తగుమోతాదు అనగా నాలుగు మొదలు ఎనిమిది గురిగింజల యెత్తువరకును దీసికొని దానిని చక్కని మాతో ఒక గురిగింజ ప్రమాణముగల మాత్రలుచేసి, ప్రతి యొకగంటకు ఒకటిగాని రెండుగాని మాత్రలు వ్యాధిబలమును చూచుకొని ఉపయోగించిన మిక్కిలి మేలు చేయును. క్రూరస్వభావము గల దీనిని కుశలులగు వైద్యులు రోగిదశను నిరీక్షించి ఉపయోగించుట ఉచితముగాని సామాన్యులు దీనికై సాహసించిన అతి ఘోరముగా పరిణమించును.

మోతాదునుకూడ 4 గురిగింజలు మొదలు 8 గురిగింజలకంటె అధికముగా నుపయోగింప కూడ దని నా మతము."

2. వాంతికట్టించుట.

వాంతికట్టించుట.

మంచుగడ్డముక్కలు చప్పరించుట కిచ్చుటచేతను మిక్కిలి శీతలోదకములను గొంచెము గొంచెముగా నిచ్చుటచేతను వాంతి కొంతవరకు కట్టవచ్చును. కాని కాగిచల్లారి గోరువెచ్చగానున్న నీళ్లలో శేరు నీళ్లకు తులము ఆవాలపిండిచొప్పున వేసి కలిపి అప్పు డప్పు డిచ్చుటవలన గొంచెము సేపటిలో వాంతికట్టు నని ఒకరు వ్రాయుచున్నారు. మరియొకరు రసభస్మ మును పెద్దపెద్ద మోతాదులతో అనగా 15 లేక 20 గ్రెయినులవరకు ఇచ్చుట వలన వాంతితగ్గునని వ్రాసియున్నారు. తక్కిన ప్రయోగము లన్నియు ఉపయోగింపని యెడల దీని నిచ్చి చూడవచ్చును. కాని నీళ్లతో చేర్చి మెత్తగనూరిన ఆవపిండిపట్టు బొడ్డుమొదలు ఎదురురొమ్మువరకు వేసి 40 నిమిష ములు మొదలు ఒక గంటవరకు ఉంచుటవలన వాంతి అణగి రోగికి ఉష్ణమునుగూడ నిచ్చును. ఇది మిక్కిలి ఉపయోగకరము. దాహ మధికముగ నున్నచో మంచుగడ్డముక్కల నియ్యవచ్చును. శేరు

నీటికి తులము చొప్పున జీలకఱ్ఱవేసి కాచి చల్లారిన నీటిని కొంచెము కొంచెముగ దాహమున కిచ్చుటచే ఉపయోగింప వచ్చును. వీనిచే వాంతి కట్టని యెడల కొకెయినును గ్రెయినులో నాల్గవ వంతు ఇచ్చిచూడవచ్చును. క్రియసోటు, హైడ్రోసయానిక్ ఆసిడ్ డైల్యూటు వీనివలన అంతగా ఉపయోగము లేదు. మంచుగడ్డ ముక్కలతో చేర్చి సోడా లెమనేడు మొదలగు పొంగునీళ్లను కొంచెము కొంచెముగా నిచ్చుటవలన వాంతి కొంతవరకు తగ్గవచ్చును.

గోపాలాచార్యులవారు ఇట్లు వ్రాయుచున్నారు.

"వాంతిని నిలుపుటలో మంచుగడ్డకంటె మంచిది లేదని నా యభిప్రాయము. ఆవపిండిని ఎముకరొమ్ము నుండి బొడ్డువరకు పట్టువేయుట ఉచితము. జీలకఱ్ఱ కషాయము నియ్యవచ్చును. ఏలకులను పొట్టుతో కషాయముచేసి, జీలకఱ్ఱ కషాయమువలెనే ఈయవచ్చును. పంచదారపానకములో కొంచెము పులుసెక్కునట్లు నిమ్మకాయ రసమును పిండి ఆ పానకమును ఒక గుక్కెడు చొప్పున ఇచ్చుచుండవచ్చును. లేత పమిడిపత్తికాయ తేనెతోగాని నిమ్మకాయ రసముతోగాని సానమీద నరగతీసి అప్పుడప్పుడు

ఆయుర్వేదీయ చికిత్స.

నాలుకమీాద కొంచెము కొంచెము రాయుచుండుట మంచిది. నెమలి ఈకలను ఏలకగింజలను ఉసికిగింజలోనిపప్పును తెల్లపట్టుగుడ్డను సమపాలుగా తెచ్చి మూకుడులోవేసి చక్కగా మాడ్చి చల్లార్చి మెత్తగా నూరి శీసాలోవేసి భద్రపరుచు కొనవలెను. ఇది వాంతులకు పదేపదే తేనెతో కలిపి నాలుకకు రాయుచుండ వలెను. మూడుతులముల ఓమమును మూకుడులోవేసి మాడ్చి అందు ఒక శేరు నీళ్లుపోసి కొంచెము సేపుంచి వడియకట్టి, వాంతి నిలుచువరకును ఒక్కొక్క గ్రుక్కెడు ఇయ్యవలెను.

పై రీతిగనే బియ్యపునూకలనుగూడ మాడ్చి నీళ్లుపోసి వడియకట్టి ఇయ్యవచ్చును. వరిపేలాల పిండిని వేడినీళ్లలో కొంచెమువేసి తేటగా కలిపి వడగట్టి అప్పుడప్పుడు వాంతి నిలుచువరకు ఇయ్యవచ్చును. వాంతులు విశేషముగా నున్నప్పుడు పై ద్రవ పదార్థముల నధికముగ నుపయోగించిన, వాంతి అధికమైనను కావచ్చును. కావున వానిని కొంచెము కొంచెముగ ఇచ్చుటమంచిది. వాంతిని కట్టించు ఏ వస్తువునుగాని మంచుగడ్డతో మిళితముచేసి ఇచ్చుట ఉత్తమ మని నామతము. చనుబాల నిచ్చుట

గూడ ఉత్తమము. మంచి సూర్యావర్తిని గూడ వాంతిని నిలుపుటకు ఉపయోగింప వచ్చును.

ఎక్కిళ్లు నాపుటకు జీలకఱ్ఱ బెల్లము సమముగా నూరి ఉండచేసి ఉంచుకొని కొంచెము కొంచెము ఎక్కిళ్ళు నాపుటకును ఇయ్యవలెను. ఎక్కిళ్లను ఆపుట.

ఏలకులు.

ఆకుపత్రి.

నాగకేసరాలు.

దాచినచెక్క.

వీనిని సమముగా గ్రహించి మంచినీళ్లతో కషాయము పెట్టి వడకట్టి ఆకషాయమును అప్పుడప్పుడు ఎక్కిళ్ళు తగ్గువఱకును ఇయ్యవచ్చును. మఱియు వాంతులు తగ్గుటకై ఉపయోగించు మందుల నన్నిటిని ఉపయోగింపవచ్చును. మంచినీళ్ళు దరులలో గల పీతబొక్కలలోని చల్లని నీళ్లనిచ్చుటకూడ మంచిది. వెలగపండు పై బెరడును సానరాతిమీద తేనెతో అరగదీసి ఆగంధమును మాటిమాటికి నాలుకకు రాయుచుండవచ్చును."

3. శరీరమునకు ఉష్ణముకలిగించుట.

కర్పూరతైలముగాని సారా మొదలగు ఇతర ద్రావకములుగాని క్లోరోఫారముగాని శరీరమంత ఉష్ణముకలిగించుటకు చికిత్స.

లను మెల్లగా మర్దనచేయవచ్చును. కాలుచేతులు చలువలు క్రమ్మినప్పుడు శరీరమునకు ఉష్ణముపుట్టించు ప్రయత్నములు చేయవలెను. వెచ్చనికంబళి దుప్పట్లతో రోగిని కప్పియుంచి వేడి నీళ్ల సీసాలతో శరీర మంతయు కాచవలెను. తవుడుగాని ఇటుకపొడుముగాని వెచ్చజేసి, గుడ్డసంచులలో వేసి పొత్తికడుపు మీదను ప్రక్కలయందును కాచవలెను. ప్రశస్తమయిన బ్రాంది మోతాదు ఒక్కంటికి అరఅవున్సు మొదలు 2 అవున్సులవరకు అరపావలెడు మంచినీళ్లతో చేర్చి ఇయ్యవలెను. కస్తూరిని 1 మొదలు 5 గురిగింజల యెత్తువరకు ఒక్కొక మోతాదు చొప్పున గంట గంటకు ఇయ్యవచ్చును.

రోగిని వేడినీళ్లలో నుంచుట.

లైకరుస్ట్రిక్నీను (Liquor Strychnine) టించరు డిజిటాలిసు (Tincture Digitalis) అనుమందులును కూడ వాతపుదశలో మిక్కిలి ఉపయుక్తములు. వీని మోతాదు 5 మొదలు 10 చుక్కలు. అనుపానము గ్రుక్కెడు మంచినీళ్ళు. ఈ మందులను నెత్తురులోనికి బోలుసూదిగుండ ఎక్కించినయెడల వేగముగా పనిచేయును. శరీరము మిక్కిలి చలువలు క్రమ్మిన యెడల 103 లేక 105 డిగ్రీలవరకు నుండెడు అనగా కొంచెము వెచ్చని వేడినీళ్లలో రోగిని తల

వరకునుంచి పరుండబెట్టుటవలన గుణము కలదని చెప్పుదురు. దీనివలన విరేచనములు మొదట కట్టకపోయినను వాంతులును ఎక్కిళ్లును తగ్గి నాడి స్ఫుటపడి హరించిపోయిన మూత్రము తిరిగిస్ఫురించును.

గోపాలాచార్యులవారి ప్రయోగములు.

“కస్తూరిని అరగురిగింజ ఎత్తు మొదలు ఒక గురిగింజవరకును వ్యాధిబలము ననుసరించి ప్రతి పావుగంట కొకతూరిగాని, అరగంట కొకతూరిగాని రెండు ఉద్ధరిణల చనుబాలతో కలిపి ఇయ్యవలెను. లేక బ్రాందీతో గాని సారాయితో గాని కలిపి ఇచ్చుట మంచిది. చలువలు తగ్గును. నాడికి బలముకలుగును. కాళ్లకును చేతులకును శరీర మంతటకును చలువలు తగ్గుటకు వెలిబూడిద, ఆవపిండి పసుపు పొడి, వీనిని ఒక్కొకదానినిగాని కొన్నిటినిగాని చేర్చి అందు హారతి కర్పూరమును పొడిచేసి కొంచెము చేర్చి శరీరముపైన రుద్దవలెను. కర్పూరతైలమును రుద్దవచ్చును. వెల్లుల్లిపాయలను చక్కగా ఒలిచి మెత్తగానూరి కాళ్లకు చేతులకు పూయవచ్చును. ములగచెక్క పసుపు మెత్తగా పొడిచేసి ఒంటికి రుద్దిన చలువలుతగ్గును. రోగిని మంచికంబళ్లతో కప్పియుంచవలెను. ఈ చలువలస్థితిలో పైనిజెప్పిన కస్తూ

ఆయుర్వేదీయ చికిత్స.

స్త్రగ్రహణి మాత్రల నుపయోగించుట అత్యుత్తమము. దీనివలన నాడికి బలము కలుగును. చలువలు గప్పియున్నప్పుడు నాడి బలహీన మగుటయు మూత్రము తగ్గుటయు విరేచనములు వాంతులు లేకపోవుటయు గలస్థితిలో నల్లమందు చేరిన మందులను ఏ మాత్రమును ప్రమాద వశముచేత కూడ ఇయ్యకూడదు.

కుంకుమ పువ్వు; శుద్ధిచేసిన వత్సనాభి; మిరియాలు, జున్ను; పాపుదారు; గోరోజనము; కస్తూరి ఇవి సమభాగములుగ తెచ్చి కల్వములోవేసి చిత్రమూలము రసముతో మెత్తగా రెండు మూడు దినములునూరి కందిగింజలవలె మాత్రలు చేసి నీడలో ఆరబెట్టి సీసాలో భద్రపరుచవలెను. దీనినే "కస్తూరి భైరవము'' అని మా వైద్యశాలయందు వాడుదుము. నాడి బలహీనమై అతి చెమటలు గలిగి మిక్కిలి బలహీనముగ నున్నపుడు ప్రతి పావుగంటకుగాని అరగంటకుగాని రెండు మాత్రలు వేసిన, వేడియును నాడికి బలమును కలుగువరకు నియ్యవలెను."

నెత్తురునువృద్ధి చేయుట.

4. చిక్కపడిననెత్తుటిని పలుచన చేయుట.

మిక్కిలి శీతలము క్రిమ్మినరోగులకు సహితము

20 ఔన్సులు కాగిచల్లారిన నీళ్ళకు 60* గ్రెయినుల ఉప్పునుచేర్చి ఆనీళ్ళను గోరువెచ్చగ నెత్తురులోనికి పిచికారీచేయుటవలన మిక్కిలి గుణము కలుగుచున్నది. పైని చెప్పిన చికిత్సలన్నిటికంటె నిదియే ముఖ్యమైనదని ఇప్పుడు కొందరువైద్యులు నొక్కి చెప్పుచున్నారు. జీవించు నను ఆశ బొత్తుగా లేని రోగులకుకూడ ఈ వైద్యము చేసి చూచుట మంచిది. విరేచనము లధికముగా నున్నప్పుడు నెత్తురు చిక్కబడియుండును. అందుచే నెత్తురుకాలువల గుండ తగినంత నెత్తురు ప్రవహింపక పోవుటచేత శరీరము యొక్క వేడి తగ్గిపోవుచున్నది. రక్తప్రవాహము చాలినంత లేక పోవుటచేతనే మూత్రకోశములు కూడ పని చేయలేక యున్నవి. అందుచేతనే మూత్ర క్రమక్రమముగ తగ్గిపోవుచున్నది. ఇట్టి రోగు లను పలుచన చేయుటకు మిక్కిలి శ్ర

ఉప్పునీళ్లనుకాచి చల్లార నిచ్చి నులి
నట్లు చల్లార్చి ఇందుకొరకు ప్రత్యే
సూదిగుండ రక్తములోనికి ి

---

* గ్రెయిను అనగా గురి వడ్లగింజల యెత్తు.

ఎక్కించుట మిక్కిలి ఉపయోగకరము. పైని చెప్పిన ఉప్పునీళ్లకు బదులుగా ఈక్రిందిప్రకారము తయారు చేయబడిన నీటిని ఉపయోగించుటవలన హెచ్చు లాభము గలుగునని ప్రస్తుత మనేకవైద్యుల యభిప్రాయము. ప్రత్యేక మిదేచికిత్సమాత్రము చేసి చూడగా సకాలమునకు వైద్యమునకు వచ్చిన రోగులలో నూటికి 30 మందికి కుదిరినదని కలకత్తా జనరల్ హాస్పిటలులోని వైద్యులొకరు వ్రాసియున్నారు. వీలయినచో ఈనీటినిఉపయోగించుట శ్రేష్ఠము.

ఉప్పు (Sodium chloride) 130 గ్రెయినులు, పొటాసియము క్లోరైడు (Potadssiam chloride) 6 గ్రెయినులు, కాల్సియముక్లోరైడు 4 గ్రెయినులు
సిసి పొడిచేసి 20 అవున్సులు కాగి చల్లారిన నీటిలో
చక్కగా కరగిపోవునట్లు కలపవలెను. ఈ ఔష
ు ఈపాళ్లతో చేర్చి చేసినమాత్ర లిప్పుడు
చెన్నపట్టణములో దొరకును. దానికి
ే సెలైను సోల్యూషను (Hypertonic
ేరు. ఈద్రావకమును నులి
ను నెత్తురులోనికి ఒక రక్త
గాని, చర్మము క్రిందనుండు
లెను. ఇట్లు చేయుటకు

తగినసాధనములు వైద్యులవద్ద నుండును. మిక్కిలి ఆలస్యముచేయక ఈ చికిత్స తరుణములో చేయుట యుక్తము.

5. నీరసించిన గుండెలకు బలమునిచ్చుట.

నాడి మిక్కిలి నీరసముగా నున్నప్పుడు పైచె నాడిల పని ప్పిన ప్రకారము బ్రాందిని అరఅవున్సు మోతాదుల చుట. చొప్పున గంటగంటకు ఇయ్యవలెను. లైకరుస్ట్రిక్ సీన్ అను మందును 5 మొదలు 10 చుక్కలు చొప్పున మంచినీళ్ళతో ఇయ్యవలెను. లేదా నెత్తురు లోనికి పిచికారీ చేయవలెను. పైనచెప్పిన ఉప్పునీటిని నెత్తురులోని కెక్కించినయెడల గుండెకాయలోనికి తగినంత నెత్తురు ఎప్పటికప్పుడు చేరుచుండును అందుచే గుండెకాయ క్రమముగ పనిచేసిశరీర వ టకు క్రమమైన రక్తప్రవాహమును ఉ కలుగజేయును.

6. కాళ్ల తీపులు నివా

నల్లమందు కొంతవరకు దీనికి ప మిక్కిలిబాధగా నున్న యెడ మొదలు అరగ్రెయినువరకు చేయవచ్చును. కర్పూర పుట్టించు మందులను

పిసుకవచ్చును. కాళ్ల యొక్కయు చేతులయొక్కయు పైభాగములయందు గుడ్డలతో బిగించి కట్టవచ్చును. కాని క్రిందిభాగమునందు బొత్తిగ నెత్తురు క్షీణించిపోకుండ అప్పుడు ఈ కట్లు విప్పి తిరిగి కట్టుచుండ వలెను.

"మడమలయందు సూదితో రక్తు వేయుట శాస్త్రమున నుదాహరించియున్నట్లు అనేక దేశీయ వైద్యులుకూడ చేయుచున్నారు. ఈక్రియ ఉపయోగకరమైనదైనను క్రూర మైనదిగాన సుకుమారి దేహులవిషయమై వైద్యవరులు యోచింపతగినదిగా నున్నది"

7. హరించిపోయిన మూత్రమును తిరిగి స్రవింపజేయుట.

మూత్రము సరిగా స్రవింపనియెడల నల్లమందు
హాగింప కూడదు. చిట్టుకుకు నీళ్లను పలుచని
జి నీళ్లను సోడా లెమినేడు మొదలగు
ను ధారాళముగా నీయవచ్చును. పొత్తి
వెచ్చవెచ్చగ కాచుటచే మూత్రము
చ్చును.
నయిట్రోసి (Spirits aetheris
20 మొదలు 40 చుక్కల
తాగుట కిచ్చిన యెడల

మూత్రము త్వరలో స్రవించును. సూరేకారము 2 మొదలు 10 గురిగింజలయెత్తువరకు అరసోలెడు నీళ్లలో కలిపి రెండుగంటల కొకతూరి మూత్రము స్రవించు వరకు నీయవచ్చును. పైని చెప్పిన ఉప్పునీళ్ల ఇంజక్షను వలన శరీరమునందలి రక్తమును, రక్తమునందలి నీరును, అధికమై మూత్రము త్వరలో స్రవించును. నడుముమీాద మూత్రతిత్తు లుండు చోట ఆవాలపిండి పట్టీలను వేయుట మంచిది.

గోపాలచార్యులవారు ఇట్లువ్రాయుచున్నారు.

"మూత్రము తగ్గిన సమయమున నల్లమందు చేరినమందులను ఏమాత్రము ఉపయోగింపకూడదు. కేవల చిన్న, సూరేకారము బ్రాందితోగా సారాయితో గాని నీటితోగాని, మెత్తగా అర పొత్తి కడుపునకు గంట గంటకు పట్టు వేం ప్రతితడవను, పాతపట్టు తీసివేసి క్రొత్తది వలెను. సూరేకారమును తెల్లగలిజేర కొంచెము వేసి నీళ్లుపోసి ? నటుల కాచి ఆ నీటిలోక పిండి ఆవిరిగల ఆ కంబళి వేసి కాచవలెను. ఇట్లు

దానిని వేడినీళ్లలో అద్ది మూత్రము వచ్చువరకు కాపువేయు చుండవలెను.

సుప్రసిద్ధ మగు వైద్యచింతామణి యందలి శంఖద్రావకము క్షారద్రావకములను 10 బొట్లు ఒక గుక్కెడు నీళ్లలో కలిపి ప్రతి ఒకగంటకు మూత్రము వచ్చువరకు ఈయవచ్చును. వీనిలో క్షారద్రావకము మంచి దని నా మతము."

ఉష్ణదశ. మూడవ దశలో శరీరములో ఉష్ణము అధికమయ్యె నేని రోగికిచల్లగనుండునట్లు చేయవలెను. విరేచన మింకను కట్టనియెడల నల్లమందు కలిసిన మందులను వగరు పదార్థములు కలిసిన మందులను ఇయ్యవచ్చును.

చికిత్సయందలి ముఖ్యాంశము లేవియనగా:—

'. రోగి మొట్టమొదట వైద్యునివద్దకు వచ్చిన
వగరుగల మందుల నిచ్చి విరేచనములు
చేయవచ్చును. అట్టిమందు లన్నిటిలోను
టలో వ్రాయబడిన కవిరి ద్రావక
లి యుపయుక్తము. లేదా
మును ఈయవచ్చును. కాని
ము కలిసియుండుటచే వీని
టవలన మూత్రము

హరించి పోవచ్చును. కావున వీనిని జాగ్రత్తగ వాడ వలెను. కస్తూరి, రసభస్మము, హారతి కర్పూరము కలిసిన మాత్రలు ఉపయోగింప నగును 67 పుట చూడుము.

1. వీనివలన విరేచనములు కట్టకపోయినను లేక రోగి మొదటిదశ దాటిన తరువాత వైద్యుని వద్దకువచ్చి నప్పుడును నోటిమార్గమున చిన్నచిన్న మోతాదులుగా రసభస్మము నియ్యవలెను. పొటా సియము పర్మాంగనేటును మాత్రలుగా గాని దాహ మున కిచ్చు నీళ్ళగా గాని ఉపయోగింపవలెను. లేదా దాహమయినప్పు డెల్లను నిమ్మపండు రసము పిండిన నీటిలో ఒకచిటికె సూరేకారము చేర్చి ఇయ్య వచ్చును. ఆసనమార్గమున టానిక్ ఆసిడ్డు ఇయ్య వచ్చును.

3. రోగికి కాళ్ళుచేతులు చల్లబడి స్థితిలో నుండుట తటస్థించిన యెడల రోగికి ఉప్పునీళ్ల ద్రావకమును నెత్తురులోని మూలమునను, ఆసనమార్గమునను వ్యాధి మిక్కిలి ముదిరిపోయినత లనకూడ ప్రయోజన ముండక ము ప్రారంభము కాక పూ

ప్రారంభించుట యుక్తము. వేడినీళ్ల సీసాలతో కాచు
చు, వేడిదుప్పట్లు కప్పి వేడి పుట్టునట్లు తైలములను
మర్దన చేయవలెను. ఈ స్థితిలో బ్రాందిగాని,
లైకరుస్పిరిక్ నీను గాని కస్తూరిగాని లోపలి కియ్య
వలెను. లేదా నెత్తురులోనికి పిచికారీ చేసి శరీరము
లోని ఉష్ణమును కాపాడవలెను.

8 పథ్యము.

పథ్యము. కలరా తగిలిన రోగికి వాంతులు అధికముగా
ఒకవేళ ఇమిడినను జీర్ణమగుట కష్టము. కావున వ్యాధి
యొక్క ఉద్ధృతము అణగువరకు ఆహారము ఏమి
యును ఈయకుండుట ఉత్తమము. దాహమైనచో
కాగి చల్లారిన నీళ్ళు కొంచెము కొంచెముగా గాని జీల
కర్రవేసి కాచిననీళ్ళుగాని, సోడా మొదలగు పొంగు
గాని పొటాసియం పర్మాంగనేటు నీళ్ళుగాని,
యరసము చేర్చిన నీళ్ళుగాని, తరవాణిగాని,
ముక్కలతో చేర్చి ఇయ్యవచ్చును.
ము లొంగినతరువాత చిట్టుముకు నీళ్ళ
బవేయించి ఆపేలాలు వేసి కాచి
మభాగములుగా నీళ్లుకలిపి కాచి
చ్చును. పాలు జీర్ణము కాని
తేటనీళ్ళును సమభాగము

లుగాచేర్చి ఇయ్యవచ్చును. కొంచెము జీర్ణశక్తి వచ్చినతరువాత, క్రమముగా సూకలజావ, గోధుమజావ, సగ్గుబియ్యపుజావ, మొదలగునవి, చారుతోను, పాలతోను, కలిపి ద్రవపదార్థములుగా ఒకటి రెండు దినముల వరకు ఇచ్చుట మంచిది. పచ్చళ్లను, ఊరుగాయలను కొంచెము కొంచెముగా నంచుకొనుట కీయవచ్చును. బార్లె బియ్యపుగంజి అరరూటుపిండి గంజి మెల్లిన్సు ఆహారము, డబ్బాపాలు మొదలగునవి కాచి నీళ్లతో చేర్చి ఈయవచ్చును. ఇవి పాలకంటె చిక్కగ నుండునట్లు తయారు చేయకూడదు.

ఐదవ ప్రకరణము.

కలరాను నివారించు పద్ధతులు

రోగిని ఆసుపత్రికి పంపుట.

ఒకయింటిలో నొకమనుష్యునకు కలరా తగిలిన దని తెలియగనే ఇంటిలోనివారలు వ్యాధిని రహస్యముగా దాచిపెట్టక తక్షణమే వైద్యునకు కబురు పంపవలెను. సాధ్యమగునని తోచినచో రోగినితక్షణమే, ఆసుపత్రికి పంపుటమంచిది. రోగిపక్షమున ఆలోచించినయెడల, వైద్య మక్కడ చక్కగా జరుగును. వైద్యులుదగ్గరఉండి చక్కగాచూచు చుందురు. తగిన నౌకర్లు మొదలగువారు ఏర్పడియుందురు. రోగియొక్క బంధువులవిషయమై ఆలోచించి

యిన, సాధారణముగా మన దేశములో వాడుక

ము ఒకరియింటిలో వ్యాధివచ్చిన దనగానే,

లను, బంధువులును, అందరునుచూచుటకు

అసలే రోగియొక్క సంరక్షణవిషయ

టకే ఇంటిలోనివారలకు కష్టము.

కివచ్చిన బంధువులకు, అనగా

రుదులు వగైరాలకు, భోజన

లెను. ఇవి అన్నియుచేయు

వారలా యింటిలో సాధారణముగా ఒక్కరుగానే యుందురు. అట్టిసమయములో ఒక్కొకనాడు ఇంటిలో భోజనములే లేక, ఇంటికివచ్చినవారలందరును మాడుచుందురు. ఒకవేళ దొరకినను వేళతప్పిన భోజనమే దొరుకును. దానికి తోడుగా, నౌకరిచేయు నౌకర్లు మొదలగువారలు రోగివద్దనుండి తెచ్చిన మయిలను ఇంటిలో కలపకుండుట దుర్లభము. ఇందుచే బంధువులకుగూడ అంటువ్యాధి సంభవించుటకును, వారిగుండ ఈవ్యాధి ఊరు, ఊరునకు వ్యాపించుటకును, కారణ మగును.

కావున ఆసుపత్రికి పంపుట రోగికిని, బంధువులకును, స్నేహితులకును, కూడ ఉత్తమము. ఒకవేళ రోగి ఐశ్వర్యవంతు డయియుండి, వైద్యులను తన యింటికే పిలిపించుకొన తగిన సామర్థ్యము కలవాడై నప్పటికిని, గ్రామములో ఆసుపత్రి లేనప్పటికిని, కలరా మయిలను ఇంటిలో కలపకుండ చేయుటకు ఈ క్రిందిఏర్పాటులను గమనింపవలెను.

1. రోగిని ప్రత్యేకముగా నొకగదిలో నుంచవలెను. ఆ గదిలోనుండు అనవసరమైన సామానులను బట్టలను, ముందుగా తీసివేయవలెను. గది ప్రత్యేకముగా నుంచుట.

మందునీళ్లలో తడిపిన తెర కట్టుట.

2. ఒకదుప్పటిని మందునీళ్లలో తడిపి ఆ గదియొక్క గుమ్మమునకు అడ్డముగా తెరవలె వ్రేళ్లాడగట్టవలెను. అట్లుచేసినయెడల ఈమార్గమున నీ గదిలో నుండి వెలుపలకు మయిల పోజాలదు. ఇదిగాక ఇతరు లెవరును ఆ గదిలోనికి పోగూడదని తెలియ జేయుటకీ తెర గుర్తుగా నుండును.

కిటికీలు తెరచుట.

3. ఆ గదియొక్క కిటికీలను తెరిచి యుంచవలెను.

సేవకులను ప్రత్యేకముగా నుంచుట.

4. రోగికి సేవ చేయుటకు ఒకరి నిద్దరిని ప్రత్యేకముగా నేర్పరుపవలెను. వారలు ఇతరుల నెంతమాత్రమును తాకకూడదు. వారలు వేసికొనుబట్టలు ఉతికి ఆరవేసి కొనుటకు వీలయినవిగా నుండవలెను. రోగికి నౌకరీ చేయువారలు నివసించుటకు ప్రత్యేకము ఒకస్థలము ఏర్పాటుగా నుండవలెను. వారల బట్టలు ఇతరుల బట్టలతో కలిపివేయకూడదు. ఆ బట్టలను వారలపని తీరిన తోడనే మందు నీళ్లలో వేసి, కొంతసే పుంచిన తరువాత ఉడకబెట్టవలెను. వారు భోజనముచేయక పూర్వము చేతులను మందునీళ్లలో 5 నిమిషములకు తక్కువ కాకుండ ముంచి యుంచవలెను.

5. రోగిని చూచుటకు వచ్చువారల నెవ్వరిని గదిలోనికి రానియ్యకూడదు. మిక్కిలి అవసరమైనచో తెర ఈవలనుండి మాట్లాడవలెను. లేదా కిటికీలగుండ మాట్లాడవలెను. ఇంటిలోని పిల్లలను బడికిపోయి ఇతరుల పిల్లలతో కలియనీయ కూడదు. రాక పోకల నాపుట.

6. రోగియొక్క విరేచనములను వాంతులను మందునీరుగల తొట్టెలో పోసి ఎప్పటికి కప్పుచు గోతులలో పూడ్చివేయవలెను. రంపపుపొట్టుతో కలిపి కాల్చివేసినను కాల్చవచ్చును. కాని పల్లెటూరిలో చేయునట్లు నడివీధులలో వేసి ఊరందరికి కలరా వ్యాపించునట్లు చేయరాదు. విరేచనములను వాంతులను పూడ్చుట.

7. రోగి పాడుచేసిన బట్టలను మందునీళ్లలో వేసి పెట్టి పిమ్మట ఉడకవేయవలెను. రోగిబట్టల నుడక వేయుట.

8. రోగిని, రోగము నెమ్మదించిన వెంటనే, మందునీళ్లలో స్నానము చేయించవలెను. లేదా మందునీళ్లగుడ్డలతో శరీరమంతయు చక్కగ తుడిచి వేయవలెను. స్నానము.

9. రోగి గదినివిడిచిన తరువాత దానిగోడలను, నేలను, చక్కగ మందునీళ్లతో కడిగి వేయవలెను. గదిశుద్ధి చేయుట.

౮-వ పటము.

గోడలమీద నుందులనీళ్లను చల్లుటకుపయోగించు చిమ్మెడు గొట్టము(Pump)

గంధకము మొదలగునవి పొగవేసినను మంచిదే. తరువాత ఆ గదికి సున్నము వేయించవలయును.

10. రోగి విడిచిన ఆహారాదులను ఇతరులను తిననీయరాదు. కాల్చివేయవలెను. లేదా మందు నీళ్లతో కలిపి గోతులలో పూడ్చివేయవలెను.

11. రోగి చనిపోయిన యెడల వానిశరీరమును మందునీళ్లలో తడిపిన దుప్పటిచే కప్పియుంచవలెను. సాధ్యమయినంత త్వరలో దహనాదులు చేయవలెను.

ఇంటిలోనివార లందరును అంగీకరించి వైద్యునకు సహాయము చేసినను పైని చెప్పిన విధు లన్నియు గమనించుట కష్టము. కావున రోగిని ఆసుపత్రికి పంపుటకు వైద్యుడు ప్రోత్సాహము చేయవలెను. అది సాగనియెడల సాధ్యమైనంతవరకు మైలను వ్యాపింపకుండజేయుట వైద్యుని విధియై యున్నది.

వ్యాధిని వ్యాపింపకుండ చేయుటకై జ్ఞాపకముంచుకొనవలసిన యితర జాగ్రతలు.

1. కలరా అంకురించిన దను అనుమానము కలిగిన తోడనే, ఆ సమాచారమును రోగియొక్క బంధువుడుగాని, ఆరోగి నివసించు ఇంటిలోని ఇతరు డెవ్వడయినగాని, వైద్యుడుగాని, చిన్నగ్రామమైన వ్యాధిని ప్రచుర పరచుట.

చో గ్రామమునసబునకును, పట్టణమైనచో మునిసిపాలు ఉద్యోగస్థులకును తెలియపరచవలెను. గ్రామమునసబు ఆ సంగతిని తక్షణమే తహశ్శీలుదారునకు తెలియపరచవలెను. సర్కారువారు వెంటనే అట్టిస్థలములకు తగిన వైద్యుని పంపుదురు. అట్లు చేయనివారలకు కఠినమయిన శిక్ష విధింపవలెను.

2. నీటియందు మైల చేరకుండ చూచుకొనవలెను. గ్రామములో అందరును నీటిని కాచి త్రాగవలెను.

3. వీధులయందును, ఇంటిదొడ్లయందు నుండు పెంటలు మురుగుకుంట్లు మొదలగునవి శుభ్రముగా నుంచుకొనవలెను.

మితాహారము.

4. మితముగ భోజనము చేయవలెను; పచ్చి కాయలుగాని మాగిపోయిన కాయలుగాని తినకూడదు. చెడిపోయిన మాంసము చేపలు మొదలగునవి విసర్జింపవలెను.

పాలు పెరుగులను మయిల పడకుండనుంచుకొనుట.

5. అన్నముగాని ఇతర ఆహార పదార్థములుకాని చల్లారినవానిని తినకూడదు. పాలకు ఎట్టి మయిలయును సోకకుండ జాగ్రత్త పెట్టవలెను. ముఖ్యముగా మనదేశములో, పాలలో నీరుకలపకుండ అమ్మనే అమ్మరు. అట్లు కలిపెడు నీళ్ళలో కూడ పరిశుభ్ర మయిన నీళ్ళయినను కలపరు.

అమ్మేను వారలు తక్కువజాతిలోని బుద్ధిహీను లగుట చేత ఎట్టి బురదనీళ్ళయినను చేర్చుదురు. కావున తగిన జాగ్రత్తతో కాచినపాలు తప్ప ఇతరములను నిషేధింపవలయును.

6. పెండ్లిండ్లు మొదలగు ఉత్సవములు మాను ఉత్సవాలను మానుకొనుట,
కొనవలెను. జనసంఘములు చేరు యాత్రా స్థలములలో పరిశుభ్రమైన మంచినీరు దొరుకునట్లు సర్కారువారు తగిన యేర్పాటులను చేయవలెను. అక్కడక్కడ మరుగుదొడ్లను కట్టించి వానిని తరుచుగ శుభ్రపరిపించుట సర్కారువారి విధులయియున్నది. వానినిజాగ్రత్తగానుపయోగపరచుకొనుట ప్రజలవిధులయియున్నది. కలరావ్యాధిసోకినతోడనే రోగియొక్క బంధువులు ఆ సంగతిని దాచుకొనక, సర్కారు ఉద్యోగస్తులకు తెలియపర్చవలెను. తక్షుణము అట్టివారిని, వారికొరకై ప్రత్యేకముగా నిర్మించిన పాకలలోబెట్టి వారికి తగిన చికిత్స సర్కారువారు చేయవలెను. ఇట్టి ఏర్పాటులు పుణ్యక్షేత్రములనేగాక, ప్రయాణీకులు మజిలీలు చేయు చుండు సత్రములలో కూడ చేయనలెను. సర్కారు నౌకర్లు ప్రజలను నిర్బంధపెట్టి, బెదిరింపక వారలకు చక్కగబోధించి వారి సౌఖ్యముకొరకే

యేర్పాటు లన్నియు చేయబడుచున్న వని నచ్చజెప్ప వలయును. లేనిచో ప్రజలీవ్యాధులను రహస్యముగా దాచిపెట్టి వ్యాధిని వ్యాపింపజేయుటయేగాక, సర్కారు నవుకర్లు జేయు ప్రతిపనికి అడ్డమువచ్చు చుందురు. పైగా తెలివిమాలిన ప్రజలను రెచ్చ బెట్టిన యెడల వారు తమలాభ నష్టములను తెలిసి కొనలేక తమ కేదియో అపాయమువచ్చు నని భయపడి సర్కారునవుకర్లకు హానికలుగ జేయుదురు. ఇట్టి స్థలములలో నట్టిప్రజల బలగము సర్కారు నవుకరుల యొక్క బలగము కంటె నెక్కువగ నుండుటచేతను, భక్తియను మూఢవిశ్వాసము, యాత్రపరుల కావేశమును కలిగించుటచేతను, పోట్లాటకును, దొమ్మీలకును అవకాశము గలుగుచుండును.

వ్యాసములను వ్రాసి పంచి పెట్టుట.

7. కావున ప్రజలసౌఖ్యమును, తమసౌఖ్యమును గోరు సర్కారు నవుకరు లందరును, ఎంతశ్రమపడి యయినను ఒక్కొక అంశమును ప్రజలకు వివరముగ బోధింపవలెను. ఇందులకై వారు చేయుపనుల యొక్క ఉపయోగములను తెలుపుచు చిన్నచిన్న వ్యాసములవ్రాసి అచ్చువేయించి ప్రజలకు పంచి పెట్టి వారలకు జ్ఞానాభివృద్ధి చేయవలెను.

Opinions

ఈ గ్రంథము పై

అభిప్రాయములు

The Madras Mail (25-8-10.)

"Mr. A. Lakshmi Pathy, B. A. M. B. & C. M. is the author of a useful little book on "Cholera," written in easy and popular Telugu· ... The instructions and precautions which are given have been found to be effective in pracical working and Mr. A. Lakshmi Pathi is well-advised to publish it in a cheap and handy form."

The Indian Patriot (13-9-10.)

"An interesting book upon "*Cholera in Telugu.*"...This will be of great use to the people, especially the women of the house, who will obtain a clear idea of this cruel desease."

The Madras Standard (25-8-10.)

"Dr. A. Lakshmi Pathi B. A. M. B. & C. M. has just brought out a booklet on Cholera in Telugu, which is the 10th of 'the

Vijnana Chandrika Series. It deals with the spread, prevention and treatment of Cholera in a scientific manner, ... Dr. A. Lakshmi Pathi has made use of his professional knowledge to make the book as intetligible as possible to his readers. The language is simple and even where scientific and technical terms are to be used, it employs words the meaning of which will be clear even to the ordinary reader. ... ... The book considering the importance of the subject dealt with and the information embodied in it should be in the hands of every educated man in the Telugu District,"

The Hindu (26-8-10.)

"Dr. A. Lakshmi Pathi. B. A. M .B. and C. M. deserves to be congratulated on the excellent exposition of the genesis, spread, prevention and treatment of Cholera which he has given in this booklet. ... ...It is written in simple and popular Telugu and deals with the subject in a way which leaves nothing to be desired. It is full of most

valuable information and practical suggestions. ... It will be a most useful thing if it is widely read and the lessons it contains are put in practice. We cordially commend it to the attention of the Telugu knowing public."

" గ్రామాంతములలో నీచిన్నపుస్తకముయొక్క ప్రచారము మహాముఖ్యమయినది."

ఆంధ్రపత్రిక, బొంబాయి.

" ఈగ్రంథము ప్రజలయొక్క సౌఖ్యము నిమిత్తమొక్కక యంశమును విపులముగ బోధించుచున్నది. ఇట్టి సర్వజనోపయోగకరమైన గ్రంథమును వ్రాసిన లక్ష్మీపతిగారును ప్రకటింపించిన విజ్ఞానచంద్రికామండలి వారును మిగులనందనీయులు."

దేశమాత, రాజమంద్రి.

" ప్రతిసంవత్సరమును కలరావ్యాధిచే పీడింపబడు మనదేశీయుల కిట్టి గ్రంథ మమూల్య మని చెప్పగలము."

కృష్ణాపత్రిక, బందరు.

" ఈపుస్తకము ఆంధ్రులకందఱకును, స్త్రీపురుషులకు సహా, చక్కగా విశదమగురీతిని సులభ శైలిలో వ్రాయబడియున్నది గాన ప్రతియొక్కరును, దీనిని చదివి గడవెళ్లనగవి, ఆరోగ్యమును చెరుపుకొననివారై గ్రంథకర్తకు కృతజ్ఞులౌదురుగాక."

ఆంధ్రప్రకాశిక, చెన్నపట్టణము.

మూడే మాటలు.

(1) దేశాభివృద్ధికి భాషాభివృద్ధి గొప్పసాధనము. దేశములోని గ్రంథసంగ్రహంబును వార్తాపత్రికలును నేదోయొక దైవికకారణముచే నేఁడు లేకుండనయ్యెనేని ఆ దేశము తన యాదిమ యుగములోని యనాగరికతకు దిగుననిచెప్పుట యతిశయోక్తి గానేరదు. దేశమునందలి వాఙ్మయము ఆ దేశమునకు మేలుగాని కీడుగాని కలుగఁజేయఁగల యొక నిరంకుశాధికారి యని చెప్పవచ్చును. ఇట్టిశక్తిగల వాఙ్మయమున దగిన గ్రంథములులేని భాష శిశువులవచ్చిరాని పలుకులవంటిదై వ్యవహారమునకును జ్ఞానసంపాదనమునకును పనికి రాకుండును.

(2) ఈ యుద్దేశమును మనమునందిడుకొని మేము దేశచరిత్రలను, ప్రకృతిశాస్త్రములను, వ్యక్తిచరిత్రలను, చరిత్రోపయుక్త నవలలను, నీతిబోధక గ్రంథములను ప్రచురింపఁ మకట్టితిమి. ఆ ప్రకారము విజ్ఞానచంద్రికా గ్రంథమాలయం దిప్పటికి 25 గ్రంథములు ప్రచురితములైనవి. అందు 13 ప్రకృతిశాస్త్రములు, 5 దేశచరిత్రలు, 4 వ్యక్తిచరిత్రలు, 3 నవలలు. ఇవియన్నియు తజ్ఞులగు వారిచే వ్రాయఁబడినవి. చిత్రపటములచే శోభిల్లుచుండును. సుందరమైన క్యాలికో బైండు చేయబడినవి. గ్రంథమాలరూపమున వెలువడు నీ గ్రంథములను ప్రసిద్ధ వాఙ్మయమని విద్వాంసుల అభిప్రాయము.

(3) ఈ గ్రంథములు జనసముదాయము కొనుటకు వీలగునట్లు బహుకొద్ది వెలల కిచ్చుచున్నాము. శాశ్వతపు చందాదారులపద్ధతిని యమ్మబడును. మేముప్రచురించు పుస్తకముల గొనువారు శాశ్వతపు చందాదారులు. అట్టివారికి నూరుపుటలకు 0-4-0 లచొ పోస్టేజి మేమేభరించి యిచ్చెదము. ఇతరులకు పోస్టేజిగాక 0-6-0 లగును. చందాదారులు వెనుకటి పుస్తకములనన్నింటిని గొనునెడల 0-4-0 లు ముందుపుస్తకములను మాత్రము గొనునెడల 1-0-0 ప్రవేశరుసు మియ్యవలెను. 0-4-0 ప్రవేశరుసుమిచ్చి వెనుకటివాని నన్నింటిని యొకసారి కొనలేనియెడల ఒక్కొక్కసారి రు 5-0-0 ల వెలగల పుస్తకములు దఫాలవారిగ తెప్పించుకొనవచ్చును. పుస్తకముల వీ. పి. గాపంపి సొమ్ము రాబట్టుకొందుము.

జూన్ నెల. 1914

ఆ. లక్ష్మీపతి. బి.ఏ. ఎం.బి. సి.ఎం.,
మేనేజరు, విజ్ఞానచంద్రిక,
చింతాద్రిపేట, మద్రాసు.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల.

చింతాద్రిపేట మద్రాసు

ఈ గ్రంథములను గవర్నమెంటువారు పఠనీయములుగా నుంచుటకు సమ్మతి నిచ్చియున్నారు. 21-10-13. పేజీ 565 పోర్టుసెంటు జార్జిగెజటు.

రాణీసంయుక్త.

జగద్విఖ్యాతమై, నాలుగు నాటకరచనలకు మార్గదర్శకమై, శైలియందును వర్ణనలయందును, కథాచమత్కారమునందును నిరుపమానమై పండితుల చేతను, పామరులచేతను, పొగడ్తగన్న ఈయద్భుతనవలను గురించి ఎంత వ్రాసినను తనివిదీరదు. దీనింజదివి యందలిసారస్యమును పాఠకులే గ్రహింతురు గాక! గ్రంథకర్త. వేలాల-సుబ్బారావు. 0-12-0లు మాత్రమే.

హిందూమహాయుగము

ఇది 250 పుటల గొప్పచరిత్ర గ్రంథము. హిందూదేశ కథాసంగ్రహముయొక్క మొదటి భాగము.మనపూర్వుల రాజ్యవిస్తారంబును, అప్రతిమ శౌర్యమును, అకలంక స్వదేశభక్తియు, తెలిసికొనగోరు వారీగ్రంథమును తప్పక చదువవలయును. అత్యంత పురాతనకాలమునుండి మహమ్మదీయుల దండయాత్రవరకు గల చరిత్రమంతయు సవిస్తరముగా వర్ణింపఁబడినది.

బుద్ధ, అశోక, కనిష్క, కాళిదాస, శ్రీహర్ష, చంద్రగుప్త, భవభూతి నన్నయ, తిక్కన మొదలగు నపవిత్ర జీవితములు శ్రద్ధతో వ్రాయఁబడినవి.

ఇది యింతవరకు ఐదుకూర్పులుపడి యెంతో జనసమ్మతమును వడసియున్నది. ఇట్టిది తెలుఁగులో లేదు. అనేక పరీక్షలకును, పాఠశాలలయందును పఠనీయముగ నియమించియున్నారు. నియమించుచున్నారు.

గ్రంథకర్త. కే. వి. లక్ష్మణరావు, ఎం. ఏ. వెల రు. 1-0-0 మాత్రమే.

పదార్థవిజ్ఞానశాస్త్రము.

దీని నింగ్లీషులో ఫిజిక్సు అనెదరు. ఇది గొప్పశాస్త్రీయ గ్రంథము. ఇందనేక యపూర్వవిషయములు వర్ణింపఁబడినవి. పాఠశాలలోని 1, 2, 3 ఫారములకును హైస్కూలుక్లాసులకును అనుకూలముగ నుండునట్లు వ్రాయఁబడినది. వెల 0-12-0 లు. గ్రంథకర్త ఎం. సాంబశివరావు, బి. ఏ. ఎల్. టి

వ్యవసాయశాస్త్రము.

(రెండుభాగములు)

శాస్త్రీయపద్ధతులమీద తెలుగులో వ్రాయబడిన గ్రంథము లిదియొక్కటియే. రెండుభాగములలో 5, 6 వందల రూపాయల విలువగల పుస్తకములలోని విషయములు సంగ్రహముగ, సులభశైలిని వ్రాయబడినవి. సుబోధకముగనుండుటకై యనేక పటములను చేర్చియున్నాము. వ్యవసాయాభివృద్ధికిని, దేశముయొక్క భాగ్యవంతమునకును పాటుపడువారు వీనినిగొని లాభము పొందుదురని నమ్ముచున్నాము.

గ్రంథకర్త వ్యవసాయ విద్యావిశారదులగు గోటేటిజోగిరాజు పంతులుగారు. మొదటిభాగము వెల రు. 1-4-0. రెండవభాగము వెల రు. 1-8-0

అర్థశాస్త్రము.

దేశముయొక్క నిజస్థితిని, రాజకీయస్థితిని తెలిసికొనగోరు వారికీ శాస్త్రమే శరణ్యము. విఖ్యాత పండితవర్యులగు క. రామలింగారెడ్డి.ఎం.ఏ. గారిచే వ్రాయబడినది. మొదటిభాగము వెల 1-8-0 రెండవభాగము 1-4-0

మహాపురుషుల జీవనచరిత్రలు.

ప్రపంచమున మనుజులెక్కువగా పఠించవలసినవి మహాపురుషుల జీవనచరిత్రము లయినను మన భాషయం దట్టివి మిగుల తక్కువగా నున్నవి. జీవనచరిత్ర పఠనముచే పాశ్చాత్యదేశములో గొప్పగొప్పవారు పుట్టినారు. దేశమునకు మహోపకారము చేసినారు. స్మయిల్సువంటి గ్రంథకర్తలకు సామగ్రి కొరకినది. ఈ మహోద్దేశముతో మేమీ గ్రంథమును ప్రచురించియున్నాము. ఇందు ప్లూటార్కువర్ణిత చరిత్రలును, బెంజమిను ఫ్రాంక్లిను చరిత్రయు గలవు. ప్లూటార్కు మహాకవికి పాశ్చాత్యదేశములలో చాల మన్ననగలదు. ఫ్రాంక్లిను యోగ్యత లోకవిదితము. కావున గ్రంథవిషయ గౌరవమునుగూర్చి వివరింపవలసిన పనిలేదు. వెల. రు 1-4-0

గ్రంథకర్త వ. శ్రీనివాసరావు, బి.ఏ.,

విజ్ఞానచంద్రికామండలి, చింతాద్రిపేట, మదరాసు.

ఆరోగ్యశాస్త్ర విషయక గ్రంథములు.

(డాక్టరు ఆచంట లక్ష్మీపతి గారిచే వ్రాయబడినవి.)

చలిజ్వరము.

శీతజ్వరమనియు, మలేరియాయనియు మనవారలుచెప్పు నీఘోరవ్యాధినిగూర్చి సమస్తవిషయములు తేటతెల్లముగ వివరింపబడినవి. "కలరా" అకస్మాత్తుగ పైబడునదిగాన నయ్యది యనిన ప్రజలు భయకంపితులయి వెన్వెంటనే చికిత్సలనరయుదురు. చలిజ్వరము కలరాకంటెను ఎక్కుడు అపాయకరమైనది. ఇది మెల్లగ తెలియరాని విధమున నాటుకొని చెరుపు చేయుటంజేసి ప్రజలకు విశేషము భయముపుట్టుటలేదు. ఇందు తొమ్మిది ప్రకరణములు కలవు. జ్వరభేదములనుగూర్చియు, చరిత్రమునుగూర్చియు, లక్షణములనుగూర్చియు, నిదాన చికిత్సలను గూర్చియు, నివారించు పద్ధతులనుగూర్చియు చక్కగ వివరింపబడినది. జ్వరమూలకములయి మనము నిర్లక్ష్యముగా నెంచు మలేరియా పురుగు, దోమ, మొదలగువాని చర్యలద్భుతముగా వర్ణింపబడినవి. క్యాలికో బైండు వెల 0-7-0 లు మాత్రమే.

అంటువ్యాధులు.

అనేకవిధములయిన అంటురోగములనుగూర్చి సవిస్తరముగ వివరింపబడినది. ఈగచేయు ఘోరమైనట్టియు అద్భుతమైనట్టియు కృత్యములెట్లు అంటువ్యాధుల వ్యాపింపజేయుచుండునో చదువుచుండిన శరీరము జలదరించును. ఇది ఆంధ్రవిజ్ఞానసర్వస్వమునందలి వ్యాసము. ఇప్పుడు ప్రత్యేకముగా పుస్తకరూపమున ప్రచురించియున్నాము. విజ్ఞానచంద్రికా పరిషత్తుయొక్క 1915 వ సంవత్సరపరీక్షకు పఠనీయముగా నేర్పరిచియున్నారు. వెల 0-8-0

అతిమూత్రము.

ఈవ్యాధినిగూర్చిన సమస్త విషయములు వ్రాయబడుచున్నవి.

కలరా చలిజ్వరములందు వలె నీగ్రంథమునందును, అనేక బొమ్మలనుజేర్చి, మందులు, పథ్యపానీయాదులంగూర్చి వివరముగ తెలుపబడును! తయారగుచున్నది. చిరునామా:— విజ్ఞానచంద్రికా బుక్కు డిపో,

చింతాద్రిపేట, మద్రాసు.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల.

మహమ్మదీయ మహాయుగము:—హిందూదేశ చరిత్ర రెండవభాగము. రాజపుత్రులయొక్కయు విజయనగర రాజులయొక్కయు వర్ణనగలదు పటములుగలవు. మనోరంజకముగానుండును. **1-12-0**

రసాయన శాస్త్రము:—దీనిని కెమిస్ట్రిఅందురు దీనినిచదువనిది యే ప్రకృతిశాస్త్రము అర్థము కాదు. **1-4-0**

విమలాదేవి:—విచిత్రమైన చరిత్ర విషయకనవల రంగుపటముకలదు ఇప్పు డింగ్లీషులోనికి భాషాంతరమగుచున్నది. **1-2-0**

చంద్రగుప్త చక్రవర్తి:—హైందవచక్రవర్తి జీవితము, పరిపాలనావిధానము, గుణశీలములు మొదలగునవి వర్ణితములు. ఏభాషలోను ఇట్టి గ్రంథములేదు. **1-12-0**

ఆంధ్రులచరిత్రము:—ఆంధ్రోద్యమమున కీగ్రంథమే మూలము చరిత్రాసక్తిగల వారలందరిచే మిగుల మన్ననబడసినది. రెండవభాగము **1-8-0**

స్వీయచరిత్రము :—రా. బ. కందుకూరి వీరేశలింగము పంతులుగారిచే విరచితము. ఆంధ్రవాఙ్మయమున నిదిక్రొత్తరచన. నవలవలె మనోజ్ఞముగానుండును. మొదటిభాగము. **1-8-0**

డిల్లీదర్బారు:—హైద్రాబాదు, మైసూరు, బరోడా రాష్ట్రముల చరిత్రలు, రాజదంపతుల జీవితములు, డిల్లీపురవర్ణన దర్బారుల చరిత్ర వర్ణితములు **1-8-0**

రాయచూరు యుద్ధము:—ఇదిక్రొత్త ప్రథమాంధ్రనవల. బహుమతికై వచ్చినవానిలో నిదిద్వితీయస్థానము నందెనది. కథ తీగవలె ప్రాకిపోవుచుండును. ఆంధ్రదేశాభ్యుదయమునకు ఆంధ్రదేశ చరిత్రాత్మక నవలలే మిగుల యావశ్యకములు: **వెల 1-4-0**

చిరునామా:—

విజ్ఞానచంద్రికామండలి,

చింతాద్రిపేట, మద్రాసు.

పల్నాటి వీరుల కథలు

రచించినది

అక్కిరాజు ఉమాకాన్త విద్యాశేఖర.

పండితుఁడు, టీచర్సు కాలేజి సైదాపేట.

ఇదివరకు

బెజవాడ హిందూహైస్కూలు పండితుఁడు,

ఆంధ్రసాహిత్యపరిషత్తు మేనేజరు, చెన్నపురి,

త్రిలింగ సంపాదకుఁడు, చెన్నపురి.

ముద్రించినది

ఇండియా ప్రింటింగు ముద్రాక్షరశాల, చెన్నపురి

1919

కాపీరైటు ప్రకటించినవారిది]

[వెల. 0-8-0

పల్నాటివీరచరిత్రకథాసారము.

ఉత్తరదేశమునఁ బాలమాచాపురియను పట్టణము కలదు. జంభనాపురియని దీనికి నామాంతరము. దీని ననుగురాజేలుచుండెను. ఇతఁడు కార్తవీర్యార్జునున కేడవతరమువాఁడు. కార్తవీర్యుఁడు చేసినపాపములు బాధింపగా ననుగురాజు బ్రాహ్మణోత్తముల యాలోచనవలన జీడినూనెగుడ్డలు ధరించి ససైన్యుడు, సామాత్యుఁడు, సధనుఁడు, సకులదేవుఁడునై రాజ్యము విడిచి పాపపరిహారార్థము తీర్థయాత్రలకు వెడలి నానాక్షేత్రంబుల సేవించుచు నదులలో మునుఁగుచు నంధ్రదేశమునకువచ్చి యమరావతిరేవునఁ గృష్ణానదిలో స్నానముచేయఁగా నల్లని జీడినూనెగుడ్డలు తెల్లనాయెను. ఇట్లు వస్త్రములు తెల్లనగుటయే పాపవిమోచనమునకుఁ జిహ్నమని బ్రాహ్మణులనుగురాజునకుఁ బ్రథమమునఁ జెప్పియుండిరి. అనుగురాజప్పుడు చందవ్రోలులో రాజ్యముజేయుచున్న రాజుకూతును వివాహమాడెను. ఆమెపేరు మైలాంబ. కూతునకుఁ జందవోలురాజు పల్నాడరణమిచ్చినందున ననుగురాజు గురిజాల రాజధానిగఁ బల్నాటి కధిపతియయ్యెను. అనుగురాజనకు భార్యలుముగ్వురు. వీరవిద్యాదేవి, భూరమాదేవి, మైలమాదేవి. వీరవిద్యాదేవి యందుఁ బెదమల్లదేవుఁడు, పినమల్లదేవుఁడు, బాలమల్లదేవుఁడు

ననుమూగురు పుత్రులు గలిగిరి. భూరమాదేవియందుఁ గామ రాజు, నరసింహభూపతి, ఝట్టిరాజు, పెరుమాళ్లురాజునను నల్వురుసుతు లుద్భవించిరి. అనుగురాజుమంత్రి దొడ్డనాయఁడు. ఇతఁడు వెలమ; జేతినాయని కుమారుఁడు. దొడ్డనాయని కొడు కులు బాదరాజు, బ్రహ్మనాయఁడు. బాదరాజునకుఁ బెద్దన్న యని నామాంతరముకలదు. సంతానము కలుగకయుం డనుగురాజు చే బాదరాజు పెంచుకొనఁబడి క్షత్రియుండును గంచర్ల పురాధీశుఁడు నైన కృష్ణగంధర్వుని కూతును లవాంబను బెండ్లాడెను. బ్రహ్మ నాయఁడు విష్ణువుగా భావింపఁబడుచున్నాఁడు. కురుక్షేత్రయుద్ధ మునఁ గృష్ణుఁడెంత ప్రధానుఁడుగా నుండెనో పల్నాటియుద్ధమున బ్రహ్మనాయఁడంత ప్రధానుఁడుగా నుండెను. ఈయన పల్నాటి కృష్ణుఁడని పేర్కొనఁబడు చున్నాఁడు. ఇతని కుమారుఁడు బాల చంద్రుఁడు. కన్నమదాసని మఱియొకఁడు గలఁడు.

ఇట్లు దొడ్డనాయఁడు మంత్రిగ ననుగురాజు కొంత కాలము పరిపాలించి మృతినొందెను. దొడ్డనాయఁడుకూడ స్వర్గ మున కేగెను. నలగామరాజు పట్టాభిషిక్తుఁడాయెను. నాయకు రాలను నొకయువతి నిజశక్తిచేత ననుగురాజు ననుగ్రహము సంపాదించి యతఁడు చనిపోయిన వెనుక నలగామరాజువద్ద మంత్రిణియయ్యెను. ఈనాయకురాలి యసలుపేరు నాగాంబ. నాయకురాలనియే సాధారణముగా వ్యవహరింపఁ బడుచున్నది.

నాయకురాలి జన్మస్థలము పల్నాడుతాలూకాలో నాగు లేటియొడ్డుననున్న జిట్టగామాలపాడను నొక చిన్నగ్రామము.

ఈమె పంట రెడ్డి కులమునఁబుట్టినది. తండ్రిపేరు ఛాదరి రామిరెడ్డి. మేనమామపేరు మేకపోతు సింగారెడ్డి. ఈమె యింటిపేర రవల్లి వారని చెప్పఁబడినది. ఇది తల్లిగారింటిపేరో యత్తగారింటిపేరో తెలియదు. ఈమెభర్త నామమెచ్చటఁ గానరాదు. పల్నాటి యుద్ధమున కీమెయే కారకురాలు. అతి పరాక్రమశాలిని. గుంజాల పురవరాధీశ్వరులగు నలగామరాజాదు లీమెచేతిలో కీలు బొమ్మలవలె నుండువారు. ఈమె బ్రహ్మనాయని కిరుపోటిగా రాజ్యతంత్రము నడపిన మహాసమర్థురాలు. యుద్ధావసానము వరకుఁజలనమునొందక మగబిరుదుకట్టి యశ్వారూఢయై బ్రహ్మనాయనితోఁ బోరసమకట్టిన నిరుపమానశూరురాలు........ ఈమె మంత్రిణి యగునప్పటికి వీరవిద్యాదేవికి జన్మించిన మల్లదేవాదులు బాలురుగానుండిరి. బ్రహ్మనాయఁడు వీరిని దగ్గఱకుఁ దీసి రాజ్యములోఁ గొంతభాగమిప్పించి [1]గురిజాలనుండి పోయి [2]మాచెర్ల పట్టణము నిర్మించుకొని వారు యుక్తవయస్కులు కానందున వారికి బదులుగఁ దానే పరిపాలించుచుండెను. వారు పెద్దవారైన తరువాతఁ గల్యాణ పట్టణాధీశుఁడైన వీరసోముని కుమార్తెలనిప్పించి వివాహముచేసి పెదమల్లదేవుని మాచెర్లకుఁ బట్టాభిషిక్తునిఁ జేసెను. అనుగురాజు చనిపోవునపుడు కొడుకుల నందఱను బ్రహ్మనాయనికి ఒప్పగించెను. నలగామ

---

1. పల్నాటి సీమలో ఉన్నది.

2. పల్నాటిసీమలో చంద్రవంక నదిమీద ఉన్నది. పల్నాడు గుంటూరు జిల్లాలో ఒక సీమ.

రాజు నాయకురాలిని మంత్రిణిగాఁ జేసికొన్నను మల్లదేవులకుఁ బెండ్లి చేసిన తరువాత బ్రహ్మనాయఁడు ద్వేషబుద్ధి లేక నలగామ రాజునకు భూరమాదేవి పుత్రులకుఁ గట్నములిచ్చుటకై గురిజాలకుఁ బోయెను. వారును దగినవిధముల గారవించిరి. గురిజాలలో బ్రహ్మనాయనికి నాయకురాలు విషము పెట్టించెనుగాని యామె ప్రయత్నము నిష్ఫలమాయెను. మాయచేసి నాయకురాలతనినిఁ గోడిపందెమున కొడఁబఱచెను. ఓడిపోయినవా రేడు సంవత్సరములు రాజ్యమువిడిచిపెట్టి పరభూములకుఁ బోవలయునని పందెపుఁగొడంబడిక, పందెములో బ్రహ్మనాయఁడోడి మల్లదేవుల వెంటఁబెట్టికొని మాచెర్ల విడిచి కృష్ణానదినిదాఁటి మండాదిపట్టణమునకు వలసపోయెను.”

(దీనిని శ్రీనాథుని పల్నాటివీరచరిత్ర ఉపోద్ఘాతమునుండి యెత్తివ్రాసితిని.) ఇక్కడనుండి కథ యీగ్రంథములో ఉన్నది.

అ॥ ఉ॥

పండితులకు విన్నపము

ఈ గ్రంథమునందలి రచనవిషయమును కొంత చెప్పవలసి యున్నది. తెలుగువాక్యముల నడకలో కర్మణిప్రయోగము కానరాదు. కవబడు, వినబడు అనువానికి కర్మణిప్రయోగముల రూపము ఉన్నను, కర్మణిప్రయోగముల అర్థములేదు. వానికి కన్నులకనఁబడవు. నాకు చెవులు వినఁబడవు. ఇవి ఉదాహరణములు. నే నీగ్రంథములో కర్మణిప్రయోగమును సాధ్యమైనంతమట్టుకు మానివేసితిని. సముచ్చయములు "యు, ను" గాక సాధారణముగా వాక్యములలో సముచ్చయార్థమందు అంత్యదీర్ఘము కనబడుచున్నది. ఉదా "వాఁడూ వీఁడూవచ్చిరి. ఏదీలేదు." ఇట్టి సముచ్చయములను నేను ఉపయోగించితిని. శనగలు, శేరు, ఇట్టివితప్పులని, సెనగలు, సేరు అని ఉండవలె. నని లాక్షణికులమతము. తెలుగులో "శ" లేదు గనుక శనగలు శేరు అని ఉండరాదని అభిప్రాయము. అయితే తాలవ్యశ్రుతి స్ఫుటముగా వినబడుచున్నది. వీనిని అచ్చ తెలుగులనుకొని, ధ్వనికి భిన్నముగా అక్షరములను మార్చుటకంటె, అన్యదేశ్యము లనుకొని ఉన్నట్లుంచినయెడల దోషముకాదని తలఁచితిని. ఈ అభిప్రాయముతో శాలువలు అని ప్రయోగించితిని. ఇట్లే మఱికొన్నిగలవు. "భూచక్రగొడుగులు" ఇది చిత్రకన్న,

పంచవన్నెలు అను శబ్దముల వంటిది. "కాను" అను ప్రయుక్తమగునపుడు యాన్తములకు ధాతువులకు సయితము ఇగామమును, ఆగమసిద్ధచకారములకు, దుక్కు, ముత్తు పరమగునప్పుడు పకారమును నిత్యముగా ఉన్నట్లు పూర్వగ్రంథములయందు సయితము కన్పట్టదు. సాధారణముగా వ్యవహారములో కానరాదు. కనుక నేను వానిని అంతగా పాటింపలేదు. చాలా, కూడా అని ఉండగా, చాల, కూడ అని దిద్దలేదు. అవి చాలు, కూడు అను ధాతువుల రూపములని యెంచక అవ్యయములని యెంచి ఉన్న రూపములను ఉన్నట్లుంచుట దోషముగాదని తలంచితిని. ఉ॥ చాలాంకాలము, వాఁడు కూడా వచ్చెను. శబ్దములకు వికారము కలుగలేదు. "ప్రయుక్తానాం శబ్దానాం సాధ్వసాధు వివేకాయ శాస్త్రారమ్భాత్."

మదరాసు,
8—1—1919.

అక్కిరాజు ఉమాకాన్తమ్.

పల్నాటి వీరుల కథలు

మండాది వలస

గురిజాలకోడిపోరులో బ్రహ్మనాయఁడు ఓడిపోయెను. పందెముప్రకారము ఓడినవారు ఏడేండ్లు మండాదిఅడవులకు వలసపోవలయును. బ్రహ్మనాయఁడు మలిదేవరాజునకు ఈసంగతి తెల్పెను; మాచెర్ల కాపులకు, కరణాలకు తెల్పెను. కాపులు "స్వామీ మలిదేవరాజుపాలనక్రింద అన్ని సౌఖ్యములను, అనుభవించుచున్నాము. నలగామ రాజుమంత్రిణి నాయకురాలికి, మమ్ము మీరు బప్పగించి పోఁ దలఁచినారు. పాలుపంపులలో, పంటలలో, పన్నులలో, కొలతూములలో, ఆమె మమ్మును బాధించును. మేమిక్కడ ఉండలేము. మీవెంట అడవులకు వత్తుము. అడవుల నయినా దున్నఁగలము గాని నాయకురాలి చేతి క్రింద ఉండలేము" అని విన్నవించిరి.

"కరారు తప్పి బ్రహ్మనాయఁడు కాపులను వెంటఁ దీసి కొని ఊరు పాడుపెట్టెనని శత్రువులాడుదురు. కనుక మీరు మాచెర్లలోనే ఉండవలసినది" అని బ్రహ్మనాయఁడు పలికెను. కాని ప్రజలు వినలేదు. వెంటవచ్చుటకు బ్రహ్మనాయఁడు ఒప్పుకొనెను. బయలు దేరవలసినదని ఊరిలో చాటించిరి.

వీరులను వెంటఁబెట్టుకొని బ్రహ్మనాయఁడు చెన్నకేశవునిగుడికి పోయెను. స్వామి ఆభరణములుతీసి పెట్టెలో పెట్టిరి. చెన్నునికి చివర మ్రొక్కు మ్రొక్కిరి; తక్కిన దేవతలకు మ్రొక్కిరి; భైరవునకు భుక్తిబెట్టిరి; తిరిగి యిండ్లకువచ్చిరి; సరుకులు బండ్లకెత్తినారు; అందలాలు, గుడారాలు, పల్లకీలు, సిద్ధపఱచినారు. మాచెర్లనుండి బయలుదేరవలసిన ఆదివారము వచ్చినది. వీరమాతలు, వీరభార్యలు, రాణులు, అందలాలలో ఎక్కిరి. వీరులు, రాజులు, గుఱ్ఱములెక్కిరి. సైన్యముకదలినది. పశువులు కదలినవి. గంజికోటఁదాటిరి. నాగార్జునకొండ దగ్గరకు వచ్చిరి.

అక్కడి మంత్రవాదుల మహిమలు, పులుల భయంకరమైన కథలు బ్రహ్మన్నాయనికి జనులు విన్నవించిరి. చుక్కల గుండము దాఁటి, కన్నులకుంటదాఁటి పెంటపాటుకు వచ్చిరి. ఈ అడవి యెట్లు దాటుదుమో అని జనులందరూ గజగజవణకుచు ప్రయాణము చేయుచుండిరి. పెద్దపులి ఆ గుంపులోనికి రానే వచ్చినది. కలవరము హెచ్చెను. ఎద్దులు, ఆవులు, బెదరి, చెల్లాచెదరాయెను. నలగామరాజు మనుష్యులు వచ్చినారని బ్రహ్మనాయఁడు అనుకొనెను. చివరకు పులి అని స్పష్టపడినది. లంకన్న, గంపుకన్న మసీదు, పులిమీదఁబడి చంపిరి. చివరకు ఏలేశ్వరము వద్దకువచ్చిరి. ఏలేశ్వరము వద్ద కృష్ణానదినిదాఁటి వారు పలసఅడవులకు పోవలెను. రాణులు, దాసదాసీజనము, పుట్లెక్కి కృష్ణదాఁటిరి. సైన్యముదాఁటెను. పశువులు ఈది

అద్దరి చేరినవి. రాజు లెక్కినపుట్లు బయలుదేఱినవి. మొసలి ఒకటి యెదురుగావచ్చెను. కన్నులు గ్రుక్కుగ్రుడ్లు, మొగలి పువ్వువంటి ముక్కుచాయ, మిసిమి వాడికోరలు, ఒడ్డురాళ్ల వంటి ఒడలి చిప్పలు, అది ఎంతో భయంకరముగా ఉన్నది. నాయకురాలి కుట్రచే మంత్రవాదులు చేసిన పంపు అని వారు అనుకొనిరి. వీరులు దానిని పొడిచిరి. అది నదినంతా అల్లకల్లోలము చేయుచు మలిదేవరాజు పుట్టిమీదికి పోవుచున్నది. బ్రహ్మనాయుడు ఉగ్రుడై మొసలికి అడ్డముపోయెను; సుడిగుండము లన్నిటిలో దానిని త్రిప్పలఁబెట్టెను. రాజు పుట్లు దరి చేరినవి. బ్రహ్మన్న మొసలితో పోరాడుచున్నాడు.

మొసలి జవము తగ్గలేదు. బ్రహ్మనాయుడు నీటిలో మునిఁగి కొంతసేపుండెను. మొసలి దెబ్బలకు చచ్చె బ్రహ్మనాయుడు నీటమునిఁగెనని రాజులు, వీరులు, సేవకులు, సంక్షోభించిరి. బ్రహ్మనాయుని దేహమును వెదకి తీసికొనిరమ్మని బెస్తలను పంపిరి. వారు మునిఁగి అంతటా చూచిరి. ఎక్కడను బ్రహ్మనాయుని దేహము కానరాలేదు. ఆశలు వదలుకొనసాగిరి; రాజులకు విన్నవించిరి. వారి దుఃఖము అధికమైనది. బ్రహ్మనాయుని తల్లి శీలమ్మ, రాజులవద్దకు వచ్చెను.

"మీరు ఎంతమాత్రమును చింతపడవద్దు. చుక్కలు రాలితే, సూర్యుడు పడమట పొడిచితే, సముద్రములింకితే, బ్రహ్మనాయుడు చచ్చెనని అనుకొనవలసినది. బ్రహ్మనాయుడు మొసలి చేత చచ్చెడు వాఁడుకాఁడు. నాయకురాలి మనుష్యుఁడు చంప

లేదు. మృగముచంపలేదు. జాతకమును చూచినను బ్రహ్మనకు ఇప్పుడు చావులేదు. నాకుమారుఁడు వీరుఁడు మొసలిని చంపునుగాని మొసలి నాకుమారుని చంపదు" అని శీలమ్మ రాజులకు చెప్పినది.

ఇంతలో బ్రహ్మనాయుఁడు నీటిపైకి వచ్చెను. మొసలి దవడలను కాలితో తన్నినాఁడు. కాళ్లను నడుమును నరికినాఁడు. ప్రవాహము ఎఱ్ఱబడెను. జలమును క్షోభపఱచి మొసలి ప్రాణములు విడిచినది. బ్రహ్మనాయుఁడు పోయి ఒక గుంటిమీఁద నిల్చెను. అప్పటినుండి అది నాయునిగుంట అని ప్రసిద్ధికెక్కినది. రాజులు, దొరలు, వీరులు, జనులు సంతోషించిరి. కొలువు చేసి సభలో బ్రహ్మనాయుని మలిదేవరాజు గౌరవించెను. నాయని గౌరవముకొరకు బ్రాహ్మణులకు వస్త్రములు, శాలువలు ఇచ్చిరి. బ్రహ్మనాయునికి ఆభరణములు సమర్పించిరి. మరల బయలుదేరి అందఱును మండాదికానలకుచేరి అచ్చట విడిసిరి. మేడలు, ఇండ్లు కట్టిరి. రాజుల కొలువుకూటములు తీరినవి. దొరల మొగసాలలు ముగిసినవి. గోపురములు లేచినవి. వీథు లేర్పడ్డవి. అంగళ్ళు వెలసినవి. మండాది ఒక పెద్దపట్టణ మాయెను. వీ రిక్కడ ఏడేండ్లు వలసకాలము గడుపవలసియున్నది.

కోడిపోరునభూమి గొబ్బునవోడి । ఓడినమాచర్ల వలసలుగట్టి
పండినపల్నాటి పంటలు విడిచి । నిండినమాచెర్ల నిధులను విడిచి
మలిదేవరాజును మన్నెనాయకులు । మండాది కానల మణఁగియున్నారు.

మందపోటు

కాపులు భూములను సాగుచేసిరి. పంటలో పదవభాగము రాజున కిచ్చుచుండిరి. బ్రహ్మనాయఁడు రాజ్యతంత్రము నడపు చుండెను. ఇఁక గురిజాల వృత్తాంతము. గురిజాలలో నలగామ రాజు కొల్వుతీరెను. నరసింహభూపతి, నాయకురాలు, కొల్వు కూటమునకు వచ్చిరి. వీరులు, మన్నీలు పన్నెండిండ్ల పద్మ నాయకులు వచ్చిరి. పరదేశరాజులంపఁగా కానుకలు తెచ్చిన రాయబారులు మొగసాలలో ఉన్నారు. వారిని నలగాముఁడు లోనికి రా అనుజ్ఞయిచ్చెను; కానుకలు తీసికొని వారిని గౌర వించెను. కొల్వుకూటమున ఉన్న వారందఱును వినుచుండఁగా నాయకురాలు లేచి "ప్రభూ నామనవి వినవలసినది. బ్రహ్మ నాయనిదుర్నీతి మీరు తెలిసికొనియే యుందురు. పంచెపు నీతి తప్పి కాపులను వెంటగొనిపోయినాఁడు. పాడుబెట్టిన ఊళ్లను మనకు వదలిపెట్టినాఁడు. జనములేని పాడుబడ్డ రాజ్యమును మనమేమి చేసికొందుము? మనము బ్రహ్మనాయని ఊరక వదలిపెట్టుట నీతికాదు. పంతము దప్పిన బ్రహ్మనాయని పట్టి తెప్పించవలెను. వారిని చీకాకుపఱచవలెను. వారు మనకునష్ట ముచేసినట్లు వారికి మనము నష్టముచేయవలెను" అని చెప్పినది.

నాయకురాలి మాటలకు నలగామరాజు సమ్మతించెను. నాయకురాలు ఒక బ్రాహ్మణుని పిలిచినది. "నీవు మండాదికి

పోవలెను. ఆ పట్టణము, అచ్చటి ఆవులమంద, ఏ తీరున ఉన్నది చూచివచ్చి మాకు తెలుపవలెను. నీకు అగ్రహారమిచ్చెదము" అని ఆ బ్రాహ్మణునితో అన్నది. బ్రాహ్మణునికి తాంబూల మిచ్చినది. అతడు మండాదికి బయలుదేరెను. కోట గవనులు దాటి, రేవంతుని బైలుదాటి కోడిపోరుగుట్టలుదాటి, కంభము పాడుదాటి, నాగార్జునకొండదాటి, బ్రాహ్మణుడు ఏలేశ్వరపు రేవుచేరెను. అద్దరికి పోయి స్నానము చేసినాడు. మొగమున అక్షతలు పెట్టినాడు. సరుకావిధోవతి కట్టినాడు. గొడుగు పట్టినాడు. తిన్నగా మండాది ప్రవేశించెను. పంచాంగము చెప్పువానివలె నటించుచు అతడు రాచనగరికి పోయెను. వాడవాడలూ తిరిగెను. మండాది అంతా కలయజూచెను. మండాదివదలి అతడు పసువులమంద దగ్గరకు పోయెను. మందలకు నాయకుడు లంకన్న. బ్రాహ్మణునికి కొన్ని ఆవులను లంకన్న దానమిచ్చెను. బ్రాహ్మణుడు అంతటితో తృప్తిపడ లేదు. "కొండెములకోరి, కపటాలపెద్ద, జెట్టుగామాలపాటి జెట్టి, నాయకురాలు మా అగ్రహారాలు తీసికొన్నది. బ్రహ్మ నాయుడు పల్నాటిని వదలినది మొదలు నాయకురాలు బ్రాహ్మణులను బాధలుపెట్టుచున్నది. మమ్మును కడగండ్ల పాలు చేసినది. కనుక నీ కడకు వచ్చితిని" అని బ్రాహ్మణుడు చెప్పెను. లంకన్న నమ్మెను; ఇనునూరు మాడలిచ్చెను. బ్రాహ్మణుడంతట బయలుదేరెను. భీముని కురవదాటి, ఏలేశ్వరము వద్ద కృష్ణదాటి, అతడు తిరిగి గురిజాలచేరెను.

నలగామరాజు కొలువుతీర్చి కూర్చున్నాడు. బ్రాహ్మణుడు వచ్చెను. "ఓహో మండాదివైభవము! ఆకోటలు, ఆపేటలు, ఆ రాచవీధులు ఏమని చెప్పుదును? ప్రజలు అచ్చట సర్వసౌఖ్యములు అనుభవించుచున్నారు. మాచెర్లను కలలో నైనను తలపెట్టరు. పల్నాడు విడుచుట వారికి భాగ్యమే అయినది. అచ్చటివీరులు పులులనైనను, సింహములనైనను సాధింతురు. వారిపశువుల మందలోనికిపోతే ఆకలిదప్పులుపోయును. దూడలు, కోడెలు, ఆవులు కన్నులపండగగా ఉన్నవి. చుక్కలను లెక్కపెట్టవచ్చును గాని ఆ పశువులను లెక్కపెట్టలేము" అని అతడు మండాది సంపదను పొగడెను. తరువాత నాయకురాలు లేచి " స్వామీ! నా విన్నపమాలకింపవలసినది. బ్రహ్మనాయుడు పంతముదప్పి రాజ్యము పాడుపెట్టిపోయినందుకు కసితీర్చుకొనవలెనని నేను ఇదివరకు చెప్పినమాటను అంగీకరించితిరి. బ్రహ్మనాయని పట్టితెప్పించవలెను. దానికి ఉపాయము చెప్పుచున్నాను. మలిదేవుని ఆవులమందను పొడిపించవలెను. వారికి తీరని నష్టము కలుగును. పిమ్మట వారిని మండాదినుంచి తరిమివేయవచ్చును. మరల మాచెర్లను తలపెట్టకుండా పాఱిపోవుదురు. పోరులు సమసిపోవును. మనము సుఖముగా రాజ్యము ఏలవచ్చును" అని చెప్పినది.

ఆ సభలో చింతపల్లి రెడ్డి, ఛాదరి అనువారు గలరు. వీరిద్దఱును రాచకార్యములలో సలహాలిచ్చుచుందురు. నాయకు

రాలి మాటలకు చాదరి ఒప్పుకొనెను. చింతపల్లిరెడ్డి సమ్మ తింపలేదు. "వారు భూమిని కోడిపోరులో కోల్పోయిరి. ఇది మనకు తగవ్రుమాలిన గెలుపు. అయినప్పటికిని బ్రహ్మనా యుడు ఒడబాటు తప్పక పరభూమికి పోయెను. దేవరసీమ గుత్తకు తీసికొని అక్కడ ఉన్నాడు. వలదన్నను వత్తుమని కాపులు నిలబడించినందున, బ్రహ్మనాయుడు వారిని తీసికొని పోయెనుగాని అతని దోషము ఏమీ లేదు. రాజ్యము పాడుబెట్ట వలెనను దుర్బుద్ధి అతనికి ఏమాత్రమును లేదు. బ్రహ్మనాయు నికి మనమీదనే కసి ఉండవలయునుగాని అతనిమీద మనకు ఉండుటకు ఏమీ కారణము లేదు. వారితో కలహము పెట్టు కొని గెలుచుట కష్టము. ఆడవారిమాటలకేమిగాని యుద్ధము సంభవించినయెడల బ్రహ్మనాయనికి సమమైనవాడు మనలో ఎవరున్నారు? ఆకొన్న పులికోర అణచెడు వాడు, శేషుని కోరకు చెయిచాచు వాడు, బ్రహ్మరాక్షసునైనా పడగొట్టు వాడు బ్రహ్మనాయుడు. అతనిని కదలించుట ఆటలాడుటగాదు" అని చింతపల్లి రెడ్డి నాయకురాలిమాటలను కాదనెను. నాయకు రాలికి కోపమువచ్చినది."స్వామీ వింటిరా ఈతని విపరీతములు. ఇతడు పగవారిపక్షమున చేరినాడు. పగవానిని భట్టువలెపొగడి నాడు. పాములతో చెలిమి పాటింపవచ్చునుగాని ఇట్టివానితో భాషింపరాదు. మన వీరులు గండరగండలు. ఒక బంటులా వెంత! ఒకని ఆయునెంత! ఒకని సాహసమెంత! ఇతడిట్లు పక్ష పాతముచేత పల్కుచున్నాడుగాని!'' అని రాజుతో నాయకు

రాలన్నది. చింతపల్లి రెడ్డి తిరిగి తన వాదమును సమర్థించు కొనెను; బ్రహ్మనాయుని శక్తిని పొగడెను. "స్వామీ! ఇతని మాటలు నాచెవులకు సూదులుగా ఉన్నవి. మీకు విన మనస య్యె కాఁబోలు. ఇట్టి కొల్వుకూటములో ఇఁక నేను ఉండ లేను. నేనుగాకున్న నావంటి వారెందఱో మీకు మంత్రు లగుదురు. కడుపులోపలి చిచ్చు; కంటిలో నెరసు; నడిదల కెక్కిన విషము; నట్టింటి నాగుబాము; ఈస్వామి ద్రోహి ఉన్నచోట ఉండుట ఉచితముకాదు. ఓరాజా నన్ను పంపవల సినది" అని నాయకురాలు పలికినది. చింతపల్లి రెడ్డిమీఁద నలగామరాజునకు కోపమువచ్చినది. చింతపల్లి రెడ్డిని కొల్వు లోనుండి వెళ్లఁగొట్టించెను. గురిజాలరాజ్యము వదలిపోవలసిన దని రెడ్డికి ఆజ్ఞయిచ్చెను.

చింతపల్లి రెడ్డి తనబలగమును వెంటఁబెట్టుకొని పర భూములకు బయలుదేటినాఁడు. మాడుగులవద్ద విడిసినాఁడు. చింతపల్లి రెడ్డి పోఁగానే నలగామరాజు కొలువు చిన్నఁబోయి నది. చందవ్రోలి చండినాయకుఁడు, చిట్టాలపోలి నాయ కుఁడు లేచి "రాజా! కోపము నీకు తగదు. మీరు కోపపడిన మేమెంతవారము? చింతపల్లి రెడ్డి, తనకు తోఁచిన మాట తానాడెఁగాక తప్పేమిచేసెను? రెడ్డివంటివానిని పోనాడవచ్చు నే? పోయినయెడల రానాడఁగలరా? ఇఁక మాటలెందుకు? రెడ్డి పోయి బ్రహ్మనాయని చేరఁగలఁడు? మన భూమి పాడయినట్లే. రెడ్డిని తిరిగి రప్పించినఁగాని క్షేమములేదు." అని విన్నవించిరి.

రాజు ఆమాటలకు సమ్మతించెను; రెడ్డిని తిరిగి తెండని మనుష్యుల పంపెను. రెడ్డివచ్చి కొల్వుకూటములో నిల్చుండెను. "నేనన్న మాటలకు నీకు కోపమువచ్చినదనుకొందును. పగవానిని పొగడితివి గనుక పట్టరానికోపమున అట్లంటిని. నీవు మా కొల్వులోనే ఉండవలసినది" అని రాజు రెడ్డితో అనెను. "స్వామీ! అనవలసినమాట లాడితిరిగాక. నాయందు తప్పేమి నరనాథ చంద్ర? నాయనిమీదికి నన్నంపుడు. నాశక్తికొలది పోరాడుదును. మండాదిని ధ్వంసము చేయుదును. పసువులను పొడుతును. నేను మీనాడనుగాని పగవారి వాడనుగాను" అని రెడ్డిపలికెను. రెడ్డి నిన్ను పంపవలసిన అవసరములేదు. మన్నె నాయకులెందఱో ఉన్నారు. వారిపనికిచాలు. నీవు కొల్వులో ఉండవలసినది అని రాజుపలికెను. రెడ్డి కూర్చుండెను.

చెంచులనాయకుడు వీరులపల్నీడు ఉన్నాడు. అతనికి గొప్పబలగము గలదు. అతనికి ఉత్తరము వ్రాసిన రేపీవరకు దుముకగలడు. అతడు మందను పొడిచి మండాదిని పాడు చేయగలడు అని నాయకురాలు సలహా యిచ్చినది. పల్నీనికి లేఖలువ్రాసిరి. దూతలు బయలుదేరిరి. ఏలేశ్వరము రేవువద్ద కృష్ణదాటిరి; చెంచులమలలకు పోయిరి. లేఖలు పల్నీనికిచ్చిరి.

పల్నీడు తుడుములు వేయించెను. ధారలుమ్రోగినవి. బూరలుమ్రోగినవి. కంచుకొమ్ములు మ్రోగినవి. కనకతప్పెటలు మ్రోగినది. చెంచుబలము తరలినది. పల్నీనికి అంభారి సిద్ధమైనది. పల్నీడు ఏడుచలువలుతీరిన 'చల్లడము తొడిగినాడు.

దానిమీద పట్టుకాశచుట్టెను. పట్టుకాశమీద హనుమంతకాశ, హనుమంతకాశమీద రేవంతముళ్లు, రేవంతముళ్ళపై పింజముల దండ, పింజములదండపై పికిలి కురువేరు, వెలపట వంకిణి, దాపట బాకు, చేత కఠారి, వీపున అంబులపొది. ఈ తీరున శూరవేషము పల్నీడు తాల్చెను; సిద్ధమైన అంభారిని ఎక్కెను. పోతిసీడు, చెంచులమల్లన్న, ఆతని వెంట కదలిరి.

ఈ ముగ్గురు సరదార్లు మూదునడచిరి. బలమంతా ఖోయని అరచుచు వెనుకవచ్చుచున్నది. నీలి టెక్కెములవారు. భూచక్రగొడుగులవారు, విచ్చుకత్తులవారు, పచ్చబెత్తముల వారు, చేకత్తులవారు, పిడిబాకులవారు, చక్రాలవారు వచ్చుచున్నారు. కృష్ణనద్దకుచేరిరి; కృష్ణకుమ్రొక్కిరి; కృష్ణదాటిరి; దూతలు ముందుగా గురిజాలకుపోయిరి.

పల్నీడు వచ్చుచున్నాడు. పాలువాయినిట్టలవద్దకు వచ్చినాడు అని రాజునకు చెప్పిరి. పల్నీనికి ఎదురుగా నాయకురాలు బయలుదేరినది. పల్నీనికలిసికొన్నది. "కోడి పోరున భూమిని ఓడి బ్రహ్మనాయుడు మండాదిపట్టణము కట్టినాడు. మండాదిని పాడుచేయవలెను. మందను పొడునవలెను. పల్నీడా ఈపనికి నీకు మాచెర్ల ఇత్తును" అని నాయకురాలు పలికినది. పల్నీడు పౌరుషముచూపెను. పోతిసీడు పులిమీసము లనెను. మల్నీడు మాకెన్వరెదురనెను.

నాయకురాలు వీరిని వెంటబెట్టుకొని గురిజాలకు పోయినది. అందఱును నలగాముని కొల్వుకూటమున కలిసిరి. మం

డాదిని హతముచేయవలసినది, మాచెర్లయిత్తును అని నలగామ రాజు పల్నీనికి చెప్పెను. పల్నీడు తన బలిమిని, ధైర్యమును రాజునకు తెలిపెను. తాంబూలము, కట్నములు, బంగారు ఆభరణములు, ముత్యాలహారాలు రాజు పల్నీనికి ఇచ్చెను.

పల్నీడు బలగమునుతీసికొని మండాదికి పైనమాయెను. వీరు మాచెర్లకు పోయిరి. చెన్నకేశవునకు మ్రొక్కిరి. తిరిగి బయలుదేరిరి. అన్నమువారిపల్లె, కొత్తకోటదాటి పెందోటకన్నమకుచేరిరి. అక్కడ నలగామునితోట ఉన్నది. ఆ తోటలో రకరకాల పుష్పాలూ ఉన్నవి. తోటలో ప్రవేశించి చెంచులు పూలుకోసికొనిరి; చెవులలోబెట్టుకొనిరి; తలలలో చుట్టికొనిరి; మెడలలో వేసికొనిరి; తిరిగి బయలదేరి గుండాలబాటకుచేరిరి.

మందను మండాదిని చూచిరమ్మని పల్నీడు వేగుల వారి నిద్దరిని పంపెను. వారు హరిదాసుల వేషమువేసుకొని మండాదికి పోయిరి. ఓరుగంటి వైష్ణవులము, తిరుపతికి పోవు చున్నామనిరి. వీరిది మోసపువేషమని మండాదిలో తెలిసినది. తప్పించుకొని బయటబడ్డారు. తరువాత వీరు పశువులమందకు పోయిరి. ఆ మందకు ఒకప్రక్కన గుడ్లేరు. తక్కిన వైపుల వెదుళ్లు తుమ్మలు కిట్టుమని కలిసికొనిపోయి ఉన్నవి. ఆవరణ ములోపల చవికెలున్నవి. మందిరములున్నవి. ఆటకూటములు లున్నవి. దుందుభులున్నవి. నాయకుడున్నాడు. బోయలు న్నారు. పుల్లాపులపోతన్న, బూరుగచెన్న, నర్రావుల ప్రోలు

నాగన్న, కొరవిరామన్న, కొండబోయఁడు, పరిగంమాలె బోయఁడు, బాలెబోయఁడు, కన్నెమేకల చెన్నబోయఁడు, కాటిబోయఁడు, పింఛము సింగన్న, పిన్నబోయఁడు, గుండెబో యఁడు, గూబరామన బోయఁడు, తోడేటి దామనబోయఁడు, దోరబోయఁడు, నిలువుగాళ్ళ నిమ్మన, నిడిదబోయఁడు, తిక్క మేకల తిప్పబోయఁడు, తిరువీధి గంగన్న, దిండెబోయఁడు, మట గాళ్ళమాచన్న, మల్లెబోయఁడు, ఎడమగాళ్ల యెఱ్ఱన, వీరు బోయలు. వీరికి నాయకుఁడు లంకన్న. ఇతనికి వెంకజోదు అని మఱియొక పేరుగలదు. మందకడకు వచ్చునప్పటికి వేగులవారు గొల్లబోయల వేషము వేసికొనిరి. లంకన్న వారిని చూచెను. వారిని నావద్దకు పిలువుమని పెయ్యాల వేర్ని నిపంపెను. మాయ బోయలు వచ్చినారు. "మేము ప్రయాగమాధవుని పశువులకు బోయలము. పెయ్యలు, కోడెలు కొన్ని తప్పించుకొని పోయి నవి. వెదకవచ్చితిమి" అన్నారు. బ్రహ్మనాయఁడు నాకు అన్న. నాపేరు వెంకజోదు. మేము దేవుని పశువులజోలికి పోము. ఉన్న వేమో వెదకి పట్టుకొని పోవలసినది" అని లంకన్న చెప్పెను. ఆవులన్ని మేఁతకు పోయినవి; సెలయేళ్ల ప్రక్క, పోతువాఁగులలో, చెరువు కట్టుకొమ్ముల, తెల్లమోదుగులలో, దేవదారులలో ఉన్నవి. చెంగలి, నేంద్రగడ్డి, సన్నగరిక, పులి గొండ, చిగిరింత, కుందురు, చిందరకసువు, మేయుచున్నవి.

ప్రొద్దుగ్రుంకెను. కోడిగ్రుడ్లవలె కుసుమైనవి, చింత పువ్వు వన్నెవి, చెంగల్వమచ్చలవి, ఇప్ప చిగురువన్నెవి, ఎన్నోరకాల

ఆవులు మందలు మందలుగా తిరిగివచ్చినవి. వచ్చిన మాయ బోయలు మందలుచూచిరి. మా ఆవులు ఇందులో లేవు ఇక పోదుము అనిరి. లంకన్న వారికి పాయస మిప్పించెను. తాగిరి; బయలుదేరి పోయిరి; మండాది ఇతరులకు అలవిగాదు మందలో మన్నీలను గెలుచుట కష్టము. పశువులు పోతరించి ఉన్నవి అని పల్నీనికి చెప్పిరి. పల్నీని సర్దారులు మండాదియెంత? మంద యెంత? నుగ్గుచేసెదమనిరి. పల్నీడు బయలుదేరెను. నలగాము సేన, చెంచులు, మన్నీలు, సర్దారులు, ఉత్సాహముతో వెంట నచ్చుచుండిరి.

లంకన్న ఒరుగు.

పల్నీడు మందను పొడుచుటకు వచ్చుచున్నాడన్న సంగతి లంకన్నకు తెలిసినది. దుశ్శకునములు అగపడ్డవి. లంకన్న బ్రహ్మనాయని వద్దకుపోయి మందకురానున్న చేటును విన్న వించెను. పల్నీనితో యుద్ధముచేయవలసినదని లంకన్నకు బ్రహ్మనాయడనుజ్ఞయిచ్చెను. లంకన్న తిరిగి మందకువచ్చి నాడు. లకన్న యుద్ధమునకు సన్నద్ధుడై గొల్వుతీర్చి కూర్చు న్నాడు. కూటువ మన్నీలగుండె తల్లడము, సింగనబోయడు వచ్చెను; లంకన్న పాదములకు మొక్కి కూర్చుండెను. కటా రిక బిరుదుకట్టి, అమ్ముల దొనలకు అర్ధనారిఝల్లులుకట్టి, వింటికి నల్లఝల్లులుకట్టి, వీరగంధము పూసికొని పుల్లావుల పోతన్న వచ్చెను; లంకన్న పాదములకు మొక్కి కూర్చుండెను. పట్టుచల్ల డముకట్టి, పట్టుకాసె బిగించి, పికిలికుంచెలకై జారుకత్తి ఘట్టి,

పెడలుతిరిగిన విల్లందిన, బసివినీఁడువచ్చెను; వెంకన్న పాదములకు మొక్కికూర్చుండెను. జముదాళిగట్టి, పొన్నాడబల్లెముపూని సోమినీఁడువచ్చెను; లంకన్న పాదములకు మ్రొక్కికూర్చుండెను. కరకపువ్వుల ధట్టిగట్టుకొని, ఒడలినిండా పీరగంధము పూసికొని అవసరము వల్లెబోయఁడు వచ్చెను; లంకన్న పాదములకు మ్రొక్కి కూర్చుండెను. లంకన్నకు మొలన చంద్రికపట్టుధోవతి, ఒంట శ్రీగంధము, మెడన చెంగల్వదండలు, మొగమున తిరుమణి తిరుచూర్ణము, డకాల అందె, ప్రక్కనకత్తి, వీపున అమ్ముల పొది, చేత విల్లు, ఉన్నవి. ఆవిల్లు వెల్లఘల్లులది, పసిఁడికట్లది, అర్ధచంద్రుని వంటిది. బ్రహ్మనాయని తమ్ములు తంభీముఁడు, వీరగాముఁడు అను ఇద్దఱు శూరులు మందలో ఉన్నారు. మీరు బ్రహ్మనాయని తమ్ములు, తప్పునో తాకునో, మీరు ఇక్కడ ఉండవలదు, మందాదిక పోవలసినది అని లంకన్న చెప్పెను. ఓహెూ! లంకన్నా! మేము రేచర్లకులదీప కులము, దొడ్డనాయని కుమారులము, శీలమ్మనాయని తమ్ము లము, నిండిన యీ మందనిధిని పోవిడిచి, పాయరానట్టి యీ బంధులవిడిచి, ఈడుబోటులనందఱినీ యుద్ధమునకువిడిచి, దండి వీరుఁడా! మీమీఁద దయలన్నివిడిచి, జన్మతో ఉన్న మాశౌర్య మువిడిచి, ఏతీరు మందాది ఏగుదుముమోయి ? మందాది కిప్పు డు మరలము మేము అని తంభీముఁడు వీరగాముఁడు చెప్పిరి; లంకన్న మాకు బ్రహ్మనాయని మారు అనిరి. పల్నీడు మందకు దగ్గఱకు దగ్గఱకు వచ్చుచుండెను.

లంకన్న లేచినాఁడు ; ఆవులకు సాగిలి మ్రొక్కెను ; "ఆవులారా! ఇంతకాలము దనుక నాకు ఆవులు తల్లి, ఆఁబోతులు తండ్రి, అన్నలు తమ్ములు కోడెలు, అక్కలు చెల్లెండ్రు పెయ్యలు అని వావిదలఁచి ఉన్నాను. ఆవులు నొచ్చిన నాఁడు, వాన కురియక పూరి వాడిననాఁడు, ఆ యిడుములు బాపికాని నేను అన్నమని అనుకొనలేదు. కయ్యమునకు నేఁడు కాలమువచ్చినది. నా ప్రాణములుమీవి, నా శరీరముమీది; నా మనుగడ మిమ్ము పోషించుటకు, నా మగటిమి మిమ్ము రక్షించుటకు అని పలికెను.

మాచెర్ల వదలి మండాదికి వచ్చునప్పుడు, పెందోటలో బెబ్బులి కంట్లముకరికోడెను కరచిననాఁడు పసువులన్ని బెదరి పాఱిపోయినవి. కటికోడె యేదని నాయఁడు అడిగెను. పులి గరచెనని దీనుఁడనై చెప్పితిని. శీలమ్మవారి యింటి సీరాటి కడవ కరచి సిళ్ళుత్రాగిన కలుగు మగతనము. మగతనము విడిచి పులి కరచినదని చెప్ప ధర్మమానీకు? కరచుచున్న పులిని కన్నుల చూచి ఊరకున్న పాతకులను నేను చూడలేను" అని బ్రహ్మనాయఁడాడెను. దేవా! తమరు పెడ మొగము పెట్టిన నాబ్రతుకేల? నామగటిమి కనబఱచఁగల రోజువచ్చు దనుక ఆడదానికన్న అధముఁడనై ఉందును. అని అంటిని. ఆవులారా! మిమ్మును కాపాడవలసిన రోజువచ్చినది. నా మగటిమి చూపఁగల రోజువచ్చినది. ప్రాణములైనా ఇత్తును పంతమైనా నెఱవేర్తును. ఆవులారా! నా శరీరములో ప్రాణములుండు

వరకు మీామీాద పోటు పడనియ్యను అని లంకన్న ఆవులకు మొక్కుచూ పలికెను.

ఆణిముత్యమరావె అలివేణిరావె, లేతమామిడిరావె లేదోటరావె అని ఆవుల పేరుపేరునా లంకన్న పిలిచెను. పాలు పితికించెను; నురుగులతో పాలు సముద్రమువలె ఉప్పొంగినవి. పల్నీడు, చెంచులు మందకడకువచ్చిరి. బూరలు, ధారలు మ్రోసినవి. భేరీలుమ్రోగినవి. చెంచులు బొబ్బలుపెట్టిరి. ఆవులుబెదరినవి. మందఅంతా అల్లడితల్లడి ఆయెను. తంభీముఁడు, వీరగాముఁడు, చెంచులనెదిరించిరి, పోడిచిరి, చంపిరి. వీరిద్దరికితోడు ముత్యాలమల్లువచ్చెను. ముత్యాలమల్లుయుద్ధము చేస్నెను; నలగామునిసేనను కొంతవరకు కూల్చెను; చివరకు యుద్ధములో చచ్చెను. మల్లు చచ్చినతోడనే అతనిభార్యకు పాపమ్మకు పట్టరాని ఆవేశము కలిగినది.

పాపమ్మ

పాపమ్మ పసుపుచీరె కట్టుకొన్నది; పసుపురవిక తొడుగుకొన్నది; చెంచులమీాదికి కదిసినది; తన మగనిని చంపిన మన్నీలను చంపినది; మరికొంత సైన్యమును పడవేసినది; చెంచులసామిని చేతికొద్దిపొడిచినది. ఆమెచేసిన ఆయుద్ధమునకు చెంచులాశ్చర్యపడిరి. నలగామునిసేన, చెంచులు, అందఱునూ ఒక్కమొగికూడి ఆమెపై అమ్ములువేసిరి. సురసురస్రుక్కినది; మాచర్ల చెన్నుని తలఁచినది; ముత్యాలమల్లు ప్రక్కన పాపమ్మ కూలెను.

పాపమ్మ పడిపోయినది చూచి బోయలందఱు అరచిరి. చెంచులకు ఉత్సాహము హెచ్చెను. చెవులమన్నీడు చెంచులతో యుద్ధముచేసి ఒరిగెను.

పుల్లావులపోతన్న, పింఛము సింగన్న లంకన్నను తలంచి నేలకువ్రాలిరి. సరదార్లు, మన్నీలు చెంచులచేతిలో చచ్చిరి. మందకురాజు లంకన్న. విల్లందుకొని లంకన్న యుద్ధముచేసెను. చెంచులసోమినీఁడు, తాటిపోతినీఁడు, వీధులపల్నీఁడు లంకన్నను ఎదిరించిరి. లంకన్న తాటిపోతినీని తల తెగ వేసెను; వీధుల పల్నీని విసరిపడవేసెను; చెంచులసోమినీని చెండాడెను. చిత్తవర్షము వలె అమ్ముల కురిపించెను. నలగామునిసేన, చెంచులు, లంకన్న చుట్టూ క్రమ్మిరి. అమ్ములు వేసిరి. లంకన్నకు బాణము ఆయువు పట్టున తగిలినది. అక్కడను గరిగమాడవిని తలంచినాఁడు; శీలమ్మ నాయాని చిత్తమున నిల్పినాఁడు; లంకన్న నేలకొరిగెను.

ఇఁక తంభీముఁడు వీరగాముఁడు ఇద్దఱున్నారు. వీరిద్దఱును చెంచులను నరికిరి; మన్నీలను మడియించిరి. పగవారి బలగములో నడిచెడు పాదములు, నడిమెముకలువిరిగినవి; గుండెలు, ప్రేవులు కూలినవి; కండలు తెగిపడ్డవి; నెత్తురు కాల్వలై పారినది; తలలు తెగిన మొండెములు తరచైనవి. చివరకు పగవారి దెబ్బలకు తంభీముఁడు వీరగాముఁడు ప్రాణములు విడిచిరి. మందకిఁక నాయకుఁడు లేఁడు. చెంచులు ఆవులమీద అమ్ములు వేసిరి. కదుపులు చెలరేగినవి; కళపిళకళపిళకళపిళ కంచెను విరగద్రొక్కి

నవి. తోఁక లెత్తినవి కొన్ని, మోరలు మోపుచేసినవి కొన్ని ఆవులన్ని ఒక్కపెట్టున ఎగురుచు, ఉరుకుచు, రంకెలు వేయుచు, చిమ్ముచు, గట్టులక్రింద లంకన్న చితుకుచుండఁగా చెంచు సేనల మీాద దుమికినవి; నలగద్రొక్కినవి. కోడెలను, చూడి ఆవులను, కొన్నిటిని చెంచులు చంపిరి. శంఖచక్రాలబసవన్న, శంభుఁడు అను ఆవులుచచ్చినవి. కాని మంద వెనుతీయలేదు. చెంచులను చీకాకుపఱచినవి. నలగాము సేనలో కట్టుబోతుల వారున్నారు. వారు ఆవులకు మరకట్లు కట్టిరి. ఆవులు చెంచులకులోఁబడ్డవి. ఆవులను తోలుకొని గురిజాలకు చెంచులు బయలుదేరిరి.

పెయ్యాలపెర్నీడు ఒక్కఁడు మిగిలి ఉన్నాఁడు. పెర్నీడు మంచాదికిపోయి జరిగినదంతా విన్నవించెను; మందనుతోలుకొని పోరు బైళ్ళవరకు పోయిరని చెప్పెను; చెప్పి తిరిగి మందను కలియఁబోయి చెంచులచేతిలో పేర్నీడు చచ్చెను. బ్రహ్మనాయఁడు సుంకరినీని భీమునికనుమకు, గర్రాతి కనుమకు కన్నమనీని, అడ్డముపంపి తాను తెలుపులకురవకు పోయెను. పశువులు అగ్గపడ్డవి. పశువులవెంట చెంచులున్నారు. బ్రహ్మనాయఁడు వారిని ఆపెను. ఎవరుమీారు? పసువులను ఎక్కడికి తోలుకొని పోవుచున్నారు? అని అడిగెను.

నలగామరాజు పంపిన మన్నీలము. మలిదేవునిమందను పొడిచి, బోయలనందరినీ చంపి పసువులను తోలుకొని పోవుచున్నాము అని చెప్పి నీవెవ్వఁడవు, ఎందుకు వచ్చినావు అని

అడిగిరి. మీరు గద్దరితనమున కనమ దాఁటితిరి. పశువులను ఇఁక పోనీయను అని బ్రహ్మనాయఁడు అనెను. నీకీ ప్రల్లదము లెందుకు? లంకన్నంతటివాఁడు మా చేతిలో హతమాయెను. నీవొక లెక్క గాదు అని మన్నీలు పంతములాడిరి. బ్రహ్మనాయఁడు కట్టుబోతులపనిని త్రిప్పి వేసెను. ఆవులకు మరకట్లు పోయినవి. చెంచులను, మన్నీలను పడద్రొక్కి వెనుకకుమరలి తమ మందకు పోయినవి. మన్నెమూఁకలను బ్రహ్మనాయఁడు కూల్చెను. మన్నీలను చంపెను. బిరుదుబంటులు పృథివికి వ్రాలిరి. అప్పటికి బ్రతికియున్న ఆవులను మరల్చుకొని బ్రహ్మనాయఁడు పోయెను.

అలరాజు రాయబారము

మూఁడు సంవత్సరములు మండాదిలో నిల్చి లంకన్నను మందపోటులో కోల్పోయిరి. పశువులు అనేకములు నష్టమయినవి. ఇఁక మండాదిలో ఉండఁగాదని బ్రహ్మనాయఁడు నిశ్చయించెను. శృంగారమద్దిదేవున కృష్ణ దాఁటిరి; శ్రీశైలమునకు వచ్చిరి. పర్వతమును భిల్లావలివారు ఏలుచుండిరి. గరుడలపాలకి, పచ్చలపిడిబాకు కుదువబెట్టి భిల్లావలివారి దగ్గర ధూపాటిసీమను బ్రహ్మనాయఁడు తెగఁగొనెను. ఒక పెద్దపట్టణమునుకట్టిరి. వీరమేడపి అని దానికి పేరు. మిద్దెలు, మేడలు, కోటలు, పేటలు, తీరినవి. ఆధారమని పేరుగల కొలువుకూటమును తీర్చిరి. వీరమేడపిలో నాలుగు సంవత్సరముల ఆరునెలలు మలిదేవుఁడు రాజ్యము చేసెను. అప్పటికి లెక్కలు చూచుకొనిరి. వారు మాచెర్ల విడిచి యేడుసంవత్సరముల ఆరునెలలాయెను. కోడిపోరులో ఓడిన నాఁటి ఒడంబడిక ప్రకారము యేడుసంవత్సరములే పరభూములలో ఉండవలసి యుండఁగాఁ ఆ యేడు సంవత్సరములు గాక అధికముగా ఆరునెలలు గడచినవి. ఎక్కువగా తీసికొన్న ఆరు మాసముల పన్ను నలగాముఁడు మలిదేవునికి ఇయ్యవలసి యున్నది. ఇందుకు రాయబారము పంపవలెనని రాజులు తలచిరి. బ్రహ్మనాయని ఆలోచన అడిగిరి. ‘‘అలరాజు ఇరుపక్షములవారి

కిని కావలసినవాఁడు; నలగామరాజునకు అల్లుఁడు. ఆడబిడ్డను చూచియైనా అల్లుని చూచియైనా నలగామరాజు సంధికి ఒప్పుకొనును'' అని నాయఁడు ఆలోచన చెప్పెను. అలరాజు కొమ్మరాజుకుమారుఁడు. అలరాజు తల్లి పేరు చెల్లమదేవి. తల్లిదండ్రుల అనుజ్ఞ తీసికొని అలరాజును గురిజాలకు పంపవలసియున్నది. అందుకొరకు నాయఁడు కొమ్మరాజువద్దకు పోయెను.

కుట్రచేసి కుమారుని చంపుదురని కొమ్మరాజు నాయని మాటలకు ఒప్పుకొనలేదు. భట్టునుపంపరాదా, సర్దారును పంపరాదా, రాజకుమారుని భారమేమిటి? అని కొమ్మరాజు పలికెను. ''నీకుమారుఁడు పోతేగాని సంధి పొసఁగదు. నా కుమారుని బాలుని పంపినా, నా అన్నను పెదన్నను పంపినా యుద్ధముచేసి నతుకుగాని సంధి చేయలేరు. అలరాజు వారికి కావలసినవాఁడు నీకికీ కావలసినవాఁడు. నాకుమారుని బాలచంద్రుని నీకు ఇల్లడ చేయుచున్నాను. బాలచంద్రుఁడు నీకుమారుఁడుగాని ఇఁక నాకుమారుఁడుగాఁడు. అలరాజు ప్రాణములకు హానివచ్చునని తలఁచుచున్నావు. అంతగా వచ్చిన యెడల నాకుమారుఁడు నీకుమారుఁడే. కుమారుని కోల్పోయినవాఁడను నేనే అగుదును'' అని బ్రహ్మనాయఁడనెను; ఎన్నోవిధముల చెప్పెను. కొమ్మరాజు ఒప్పుకొనెను. తల్లినిఁగూడా ఒప్పించి తీసికొనిపోవలసినది అని కొమ్మరాజు చెప్పెను. బ్రహ్మనాయఁడు చెల్లమదేవికడకు పోయెను. ''సాధారణముగా మాయింటికిరావు, కోడిపోరులో గోపన్నను కోల్పోయినవాఁడు రాలేదు.

మందపోటులో లంకన్నను కోల్పోయిననాఁడు రాలేదు, ఈ నాఁడు ఏమివిశేషము? మాయిల్లు పావనమైనది? నా భాగ్యవశమున వచ్చినావు" అని చెల్లమ్మ అనెను. రాయబారము విషయము బ్రహ్మనాయఁడు చెప్పెను. చెల్లమ్మకు ఆమాట పిడుగువలె ఉండెను. దుఃఖమును ఆపుకొని చెల్లమ్మ మాటలాడ మొదలిడెను. "కల్యాణమునుండి మేము వచ్చితిమి. మామామ గతించెను. మా బావలు, మఱఁదులు కల్యాణములో ఉన్నారు వారికి సన్తానము లేదు. అందఱికీ అలరాజు ఒక్కఁడే కుమారుఁడు. కల్యాణమునుండి వచ్చిన మాబలగము నష్టమై పోయినది. కోడిగోపన్న, పోయెను. మందపోటులో బోయలెందఱో పోయిరి. మమ్మును ఇంకను నష్టపఱుపవలెనా? నేను కటిక్రోధములు మనస్సులో ఉంచుకొని అలరాజును చంపఁదలచినట్లు నాకగపడుచున్నది. నాకెట్టి క్రోధము లేమాగరా విను.

పెద్దనబొమ్మ

నాకుమారుఁడు అలరాచమల్లు గుఱ్ఱముపేరు నవరాలగోడిగ. మీ అన్న పెద్దన్న గుఱ్ఱముపేరు కారుబొల్లఁడు. అలరాజు గుఱ్ఱపువానిపేరు లింగధానుఁడు. పెద్దన్న గుఱ్ఱపువానిపేరు గంగధానుఁడు. మనము మాచెర్లలో ఉన్ననాఁడు, లింగధానుఁడు గంగధానుఁడు ఇద్దఱును గుఱ్ఱములను పట్టుకొని సెలవుదారి చంద్రవంకకు తీసుకొనిపోయిరి. గుఱ్ఱములు ఒకదాని చెవినొకటి కఱచుకొన్నవి. నీ గుఱ్ఱమును వెనుకకు తీయుమంటె నీ గుఱ్ఱమును

వెనుకకు తీయుమని గుఱ్ఱపు మనుష్యులిద్దఱును జగడమాడిరి. లింగధానకుఁడు కొరడా తీసికొని కారుబొల్లనికొట్టెను. కారుబొల్లఁడు తప్పించుకొనెను. గంగధానకుఁడు కొట్టెను. సవరాల గోడిగకు కంటిలో దెబ్బతగిలినది. ఆనాఁటినుంచి సవరాల గోడిగ నీళ్లూ మేఁతా మానెను. అలరాజుకు ఈ సంగతి తెలిసినది. పెద్దనపేరటి బవిరిగడ్డపు బొమ్మను బొమ్మలపెంజరము క్రింద అలరాజుకట్టెను. సవరాలగోడిగకు కసితీరినది. మేఁతమేసినది. నీళ్ళు త్రాఁగినది. ఒకనాఁడు సవరాలగోడిగకు ఆభరణములు పెట్టి, సూర్యఖేతాళము చేతఁబట్టి, బొమ్మల పెంజరము తనపరాక్రమము తెల్పుచుండఁగా, కొల్వుకూటమునకు అలరాజు పోయెను. బొమ్మల పెంజరములో కొత్తబొమ్మను చూచెను పెద్దన్న. ఆ కొత్తబొమ్మ యేమిటో చూచిరమ్మని పెద్దన్న భట్టును పంపెను. భట్టుపోయెను. ఈ కొత్త బొమ్మయెవరిది అని భట్టు అలరాజును అడిగెను. ఓభట్టూ ఇది నీపేరటిబొమ్మ, నిన్ను పంపినవాని పేరటి బొమ్మను. ఇఁకముందు కట్టుదును అని అలరాజు చెప్పెను. "నాపేరటి బొమ్మను నీవు కట్టినావు. నీవు ఇక్కడనే ఉందువు. నీపేరటి బొమ్మను నేను కట్టి దేశదేశాలా త్రిప్పుదును భట్టును" అని భట్టుపలికెను. అలరాజు నవ్వి ఇది నీ పేరటి బొమ్మకాదు పెద్దన్న పేరటిబొమ్మ అని చెప్పెను. భట్టుపోయి ఈ సంగతి పెద్దన్నకు విన్నవించెను.

బొమ్మ తీసివేయవలసినదని పెద్దన్న అలరాజును గద్దించెను. నీకు ధైర్యమున్న, చంద్రవంక ఒడ్డుకు యుద్ధమునకు

రావలసినదని అలరాజు చెప్పెను. పొద్దుపొద్దు పొడవకముందు యుద్ధసమయము అని నిశ్చయించుకొనిరి.

చంద్రవంక యుద్ధము

పెద్దన్న కారియబొల్లని దువ్వెను; పసిఁడిపల్లముకట్టినాఁడు; నాలుగుకాళ్లకు నాగుటంగెలు తొడిగినాఁడు; పొట్టకు పట్టెడవారు, బొడ్డున గంట అమర్చినాఁడు; మెడకు గజ్జల పేర్లు వేసినాఁడు; కత్తిపట్టినాఁడు; గుఱ్ఱము నెక్కి యుద్ధరంగమునకు పోయెను. అలరాజు సవరాలగోడిగ నెక్కి పౌరుషము గ్రక్కుచు వచ్చెను. ఇద్దఱును చంద్రవంకపచ్చగడ్డలమీఁద తారసిల్లిరి; కత్తులు ఝుళిపించిరి; ఒకరి నొకరు డీకొనిరి. ఈ సమయమున నీవు స్నానమునకు పోయితివి. స్నానముచేసి తిరుమణి దిద్దుకొనుటకు నిల్వుటద్దము ఎదుటఁబెట్టుకొంటివి. మెఱయుచున్న ఆకత్తులు అద్దములో అగపడినవి. అది యేమిటో కనుఁగొని రమ్మని కన్నమదాసును పంపితివి. అలరాచమల్లు, పెద్దన్న, యుద్ధము చేయుచున్నారని కన్నమదాసు చెప్పెను. పెట్టుకొనఁ బోవుచున్న తిరుచూర్ణము ఏటిలో గలిపి నీవు యుద్ధభూమికి పోయితివి. రెండు గుఱ్ఱముల మధ్యమున నిల్చుండి ఆఁగవలసినదని ఇద్దఱికిని చెప్పితివి. కారియబొల్లని మీఁద కుడిచేయి, సవరాల గోడిగమీఁద ఎడమచేయివేసితివి. కారియ బొల్లఁడు కదలక నిల్చుండెను. సవరాలగోడిగ నిన్ను ముందుకు నెట్టినది. అప్పటినుండి నాకుమారునిమీఁద పగబట్టి ఉన్నావు. అలరాజును ఇఁక జగడ మాపుమంటివి. అలరాజు లపలేదు. ఆహారము

లేకుండా నాకత్తి ఆగదని అలరాజు చెప్పెను. పెద్దన్నా నీవు ఆపవలసినది అని పెద్దన్నకు చెప్పితివి. పెద్దన్న యుద్ధము చాలించెను.

కత్తులకు ఆహారము

రోకండ్లు, గడ్డపారలు, చెరుకుగడలు, అరటిస్తంభాలు పాతించి, మధ్యన నీపేరటి పచ్చబద్దను నిల్పితివి. అలరాజా ఇక నీకత్తికి ఆహారము పెట్టుకొనుమంటివి. పెద్దలుండగా పిన్న వానికి ఆపని మొదట తగదనెను అలరాజు. పెద్దన్న ఆయుధము దూసి విసరెను. రోకండ్లు గడ్డపారలు, చెరుకులు అన్నీ తెగినవి కాని నీ పేరటి పచ్చబద్ద అట్లే ఉండెను. అలరాజా ఇక నీ ఆయుధమును తీయుమంటివి. సూర్యభేతాళమును దూసి వంకర పాటుగా పచ్చ బద్దపై వేసెను. ఆయుధము పిడిమట్టుకు భూమిలో దిగబడ్డది. మామా నా ఆయుధమును పెరికి ఇయ్యమని నిన్ను అలరాజుకోరెను. రాజుల ఆయుధము రాజులకే అలవి యగును గాని మాకలవిగాదని నీవు చెప్పితివి. ఆయుధమును అల రాజు కాలిబొటనవ్రేలితో గీచెను. ఆయుధము మట్టిని పెళ్ళలు పెళ్ళలుగా పెకలించుకొని చివ్వున పైకి ఎగిరినది. ఒక మట్టి పెల్లవచ్చి నీనొసట తాకెను. ఓహో పెదవికి పల్లు మించి ఉన్నదే అని నీవు నాకుమారునిమీద క్రోధము పట్టితివి.” అని చెల్లను బ్రహ్మనాయనికి చెప్పెను. చెల్లెలా చెల్లమదేవీ నీ కుమారునిమీద నాకు క్రోధము లేదు. కొడుకుమీది ప్రేమచేత పలుకుచున్నావుగాని నా మనస్సు నీ వెఱుగవా ? నా కుమా

రుని బాలచంద్రుని నీకు ఇల్లడ చేయుచున్నాను, బాలచం
ద్రుని మీ కుమారునిఁగా భావించుకొనవలసినది, అలరాజు
గురిజాలకు పోకున్న రాయబారము పొసఁగదు, అలరాజును
శత్రువులు అవమానించినయెడల వీరుల షుందఱము ప్రాణముల
నైనా ఇత్తుము పగనైనా తీర్తుము, కనుక అలరాజును పంప
వలసినది అని బ్రహ్మనాయుఁడు చెప్పెను. చెల్లమ సమ్మతించినది;
ఆఁకులు పోఁకలు బ్రహ్మనాయనికి ఇచ్చినది.

బ్రహ్మనాయుఁడు మలిదేవరాజు కొల్వుకు తిరిగిపోయెను.
అలరాజు డేఁగల వేటనుంచి మరలి యింటికి వచ్చినాఁడు; శివ
పూజచేసి భుజించియుండెను. చెల్లమదేవి అలరాజును సమీ
పించి కోడు కోడున సుఃఖించినది. శత్రువులు బ్రహ్మనాయని
బంధించిరా? వీరమేడపిని నాయకురాలు దోచుకొనినదా? లేదు
గదా పగవారివలని భంగపాటు? అని అలరాజుపలికెను. నిన్ను
గురిజాలరాయబారమునకు బ్రహ్మనాయుఁడు పంపనున్నాఁడు,
నాయకురాలు నిన్ను తిరిగి రానియదు అని చెల్లమ దుఃఖించుచు
చెప్పెను. అమ్మా అట్లనవద్దు నన్నెవరునూ ఏమీచేయరు, నీ
కోడలు వీరమేడపికి ఇంతవరకును రాలేదు, నా అత్తనుచూచి
నా మామనుచూచి ఎన్నో యేండ్లయినది, చూచివచ్చెదను,
నీ కోడలిని తీసికొని వచ్చెదను, నన్ను దీవించి పంపవలసినది
అని అలరాజు తల్లిని బ్రతిమాలెను. తల్లి అలరాజును దీవించి
నది. కొడుకా! బ్రహ్మనాయునిమాట చేపట్టవలసినది, గురిజాలకు
పోయి శుభముగారావలసినది అని కుమారుని చెల్లమ

పంపెను. సవరాలగోడిగను సిద్ధముచేసి తీసికొని వచ్చిరి. గుఱ్ఱమునకు అలరాజు మ్రొక్కి ఎక్కెను. బసవశంకర బిరుదులు పట్టుకొని బిరుదులవారు వెంట వచ్చుచుండిరి. అలరాజు మలిదేవరాజుకొల్వునకు పోయెను. నలగామరాజునకు రాయబారము సంగతులు వ్రాసి ఉత్తరమును అలరాజుచేతికి బ్రహ్మనాయుఁడు ఇచ్చెను. నీవు నీ అత్తచేతి అన్నము తినవలసినది, భార్యచేతి తాంబూలము తీసికొనవలసినది, మరియొకరిచేతిది వద్దు అని బ్రహ్మనాయుఁడు చెప్పెను; అలరాజునకు కన్నమదాసును తోడుపంపెను. ఆయుధములు ధరించి గోసంగులు కన్నమవెంట బయలుదేరిరి. ధారలు, బూరలు, మోగియుండ, గొడుగులవారు, టెక్కెములవారు, ఆయుధములవారు వెంట వచ్చుచుండ అలరాజు, బయలుదేరెను. మోకాలిర్ఘుల్లి, కంచుటరిగె, ఘోరభైరవఖడ్గము ధరించి కన్నమ ప్రయాణమాయెను. గురిజాలమార్గముపట్టిరి; ఇసుకత్రిపురాన్తకము, ఆకులగణపవరము, అన్నసముద్రము, పలుకూరు, మానేపల్లి, దాఁటిరి.

సవరాలగోడిగకు పెద్దన్నపేరటి బొమ్మను అలరాజు కట్టినాఁడు, ఆ బొమ్మను పగవారు చూచుట భావ్యముగాదు, ఏతీరుననైనా బొమ్మను విడిపించుకొని రావలసినది అని మలిదేవరాజు కోరెను. నేనాపని చేసెదనని బాలచంద్రుఁడు తాంబూలమందెను. బాలచంద్రుని వాహనము పొట్టేలు. పొటేలునెక్కి బాలచంద్రుఁడు అలరాజును కలియఁబోయెను. కండ్లేరువద్ద ఇద్ద

ఋను కలిసిరి. కంద్లేరు పచ్చగడ్డలుతన్ని పట్టి పారుచున్నది. ఏటిని దాటుటెట్లని అలరాజు సంశయపడుచున్నాడు. మన్నె రాజుల కీసంశయము తగునా అని బాలచంద్రుడు పలికెను. అలరాజునకు రోషమువచ్చినది. బాలచంద్రుడు పందెము వేసెను. ఇద్దఱి వాహనములను దుమికింతము, దూకలేని వాహనముసొమ్ములను దూకిన దానికి ఇయ్యవలసినది అని ఒడంబడిక. ఇద్దఱును తమతమ వాహనముల నెక్కిరి. సవరాల గోడిగ దుమికినదిగాని వెనకకాళ్లు ఏటిలో పడెను. పోట్లలు ఒక్క పెట్టున అవతలి ఒడ్డునకు దుమికినది. అలరాజు ఓడెను. ఆడిన మాట శూరులు తప్పరు. సవరాలగోడిగ సొమ్ములు తీసి అలరాజు బాలచంద్రుని చేతికిచ్చెను. పెద్దపేరటిబొమ్మను బాలచంద్రుడు తీసికొనెను. మామగారి యింటికి పోవుచున్నావు, గుఱ్ఱమునకు సొమ్ములు లేకుండా పోరాదు అని తక్కిన సొమ్ములను బాలచంద్రుడు అలరాజుకిచ్చెను.

చేతకోటి, ముటుకుల అలరాజుదాటెను. మత్తివేముల వద్ద కాపులు అలరాజుకు విందుచేసిరి. కంభాలకనుమదాటి, అడిగొప్పులకాపులు చెర్లగుడిపాటి కాపులు చేసిన మర్యాదలను పొంది అలరాజు గురిజాలసమీపమునకు పోయెను. ఆదంతయును చూచి గురిజాలపట్టణము కలవరపడెను. మీ అల్లుడు రాయబారము తెచ్చుచున్నాడని నలగామునకు చెప్పవలసినది అని అలరాజు భట్టునుపంపెను. భట్టు చెప్పెను. గురిజాలలో అడావుడి అణగినది. అందఱును సంభ్రమముమాని శాంతముగా ఉండిరి.

అలరాజు నలగామరాజుకొల్వుకూటమునకు బయలుదేరెను. రాజవీథిని ప్రజలు అలరాజుపాదములకుమొ్రక్కి నివాళులు ఇచ్చిరి. కొల్వుకూటములో పట్టువస్త్రము మామపాదముల మీఁదపెట్టి మొ్రక్కి అలరాజు నిల్చుండెను. నలగాముఁడు అల రాజును గౌరవించి గద్దెపైకూర్చుండఁబెట్టెను; నీవువచ్చిన పని యేమని అడిగెను. ఉత్తరమును మామచేతికి అలరాజు ఇచ్చెను. నలగామరాజు నవ్వి పారిపోయినయట్టి పందగోవులకు భూచక్ర మందున భూమియెక్కడిది అని తేలికగా పలికెను. అలరాజు భగ్గున మండిపడ్డాఁడు; సూర్యఖేతాళమును ఒరనుండితీసి ఝుళి పించినాఁడు. చింతపల్లి రెడ్డి లేచి అలరాజుకోపమును చల్లార్ప యత్నించెను. వారిభూమి వారికి ఇచ్చుటన్యాయము అనిరెడ్డి నలగామునికి చెప్పెను. కాని నలగామరాజు రెడ్డిమాటల చెవులఁ బెట్టలేదు. "ఇదేచెప్పుచున్నాను. కార్యమపూడిలో యుద్ధము చేయవలెను, పోరుఇచ్చుచున్నాను, పత్రపు ఒడంబడికలు తప్పి నీతిమాలినచేష్టలు నీవు చేసితివి, పోరుతప్పదు" అని అలరాజు పలికెను. నలగాముఁడు యుద్ధమునకు సరేననెను. పోరుగైకొని అలరాజు తన నరపతిడేరాకు తిరిగివచ్చెను; కన్నమదాసును పిలిచి పోరునిశ్చయమైనదని వార్త తెలిపెను.

అలరాజు అలిగిపోయెనని నలగాముఁడు విచారపడు చుండెను. నలగామునికి నాయకురాలు సలహాలు చెప్పినది. షడ్రసోపేతముగా అన్నమును సిద్ధముచేయించి నాయకురాలు అలరాజువద్దకు తీసికొనిపోయి సమర్పించెను. అన్నమును అల

రాజుతిన లేదు. నాయకురాలు ఒక తంబళివానిని పిలిచినది. "ఎటులైనను ఈపువ్వులను అలరాజు చేతికి ఇయ్యవలసినది" అని తంబళిచేతికి కొన్ని పూగుత్తులు ఇచ్చినది; ఆగుత్తులలో జవ్వాజి, కస్తూరి ఇటువంటి సుగంధద్రవ్యములను చేర్చినది. అలరాజు రణభేరి వేయించి ప్రయాణమై సాగి వీరమేడపికి బయలుదేరెను; చెర్లగుడిపాటి సమీపమునకు వచ్చినాడు.

పూలగుత్తులుపట్టుకొని అలరాజునకు దగ్గరగా తంబళి పోవుచుండెను. పూలగుత్తులమీది వాసన అలరాజునకు వచ్చినది. వాసన ఘుమఘుమలాడుచున్నది. ఆపూలు ఎచ్చటనున్నవో చూచి తెమ్మని భటులను అలరాజు పంపి గుఱ్ఱమును దిగెను; పట్టుపరుపులు అమర్చియున్న అందలములో కూర్చుండెను.

భటులు తంబళిని తీసికొనివచ్చిరి. తంబళి మాయమాటలు కొన్ని చెప్పి పూగుత్తులను అలరాజు చేతికిచ్చెను. అందలము చుట్టును పరిజనము కూర్చున్నది. కన్నమదాసు అలరాజునకు ఎదురుగా ఉన్నాడు. పువ్వులిచ్చి తంబళిపోయెను.

ఒకదాని వెంట ఒకటి అన్నిగుత్తులను అలరాజు వాసనచూచెను. చూచుచు చూచుచునే అలరాజు పరుపుల మీద వ్రాలెను. గుత్తులలో నాయకురాలు పెట్టిన విషము కపాలమున కెక్కినది. అలరాజునకు మరల తెలివి వచ్చినది. "బావా కన్నమా నీవుపోయి నాభార్యకు తెలుపుము, నాయకురాలిమోసమువలన మృత్యువువాతఁబడఁబోవుచున్నాను, నా

ప్రాణములు పోకముందే నాభార్యను పిలుచుకొని రావలసినది, ఇవిగో నాబిరుదులు, ఇవన్నీ నా తోడునీడఅయిన బాలచంద్రునికి ఇయ్యవలెను, నాసూర్యభేతాళము, నానవరాల గోడిగ బాలచంద్రునికి ఇయ్యవలసినది'' అని అలరాజు పలికెను.

కన్నమ బయలుదేరి గురిజాలకు పోయెను. గుఱ్ఱమును దుమికించుకొనుచు వచ్చుచున్న భైరవాకారుని కన్నమనుచూచి గురిజాల ప్రజలు గజగజవణికిరి. నాయకురాలు, నలగాముడు భయపడిరి. రాజగృహమును సమీపించి అలరాజుభార్యకు రత్నాలపేరిదేవికి ఈదుఃఖకరమైనవార్తను కన్నమ తెలిపెను.

రత్నాలపేరిదేవి

పేరిదేవి అన్ని ఆభరణములను పెట్టుకొన్నది; క్రొత్తవి పట్టువస్త్రములు ధరించినది; నిండు నీరాటికడవ నెత్తిపై పెట్టుకొన్నది; తండ్రి కొల్వుకువచ్చినది. ''పాపకర్ముల ఆదరించుచున్నారు, నాపతిని చంపుట న్యాయమాయెను, ఆడుబిడ్డ ఉసురు తగులకపోదు, మీ తలకిరీటములు ధరకొరుగ, మీప్రజలొక చెరువుగాను, మీరాజ్యమొక చెరువుగాను,'' అని శపించుచు నిండునీరాటికడవను గుభిల్లున కొల్వుకూటములో పగులవేసినది; బయలుదేరి అలరాజుకడకు వచ్చినది. "స్వామీ! రాజ్యములు మీ వెంటరావు. రాజులు మీ వెంటరారు. మీతో వచ్చెడిదానను నేను. నాయకురాలు మీపాలిటిమృత్యువాయెను.'' అని పేరిదేవి యీతీరున కొంతసేపు విలపించెను. అలరాజును పసిండి

తంగేడుచెట్లక్రింద పట్టుపరుపులమీద, శయనింపఁజేసిరి. ప్రాణము పోయినది. తిరిగి అందలములో అలరాజును పరుండఁబెట్టిరి. అప్పటికి ప్రొద్దుగ్రుంకినది. కాగడాలువేసిరి. పేరిదేవి సవరాల గోడిగనుఎక్కినది. అందలమునకు నలువైపులా సైన్యముమూఁగియున్నది. కన్నమదాసు వెంటనున్నాఁడు.

అలరాజును వీరమేడపికి తీసికొని పోవుచున్నారు.

అందలును వీరమేడపికి బయలుదేరిరి. మిరియాల, అడిగొప్పుల, కంభంపాడు, నూజెండ్లవేముల గడచి మాచెనకుల దాఁటునప్పటికి తెల్లవారినది. పేరిదేవి సవరాలగోడిగను దిగెను; అందలములో అలరాజు ప్రక్కనఁగూర్చుండెను; పేరిదేవి కన్నమను పిలిచి "నీవుముందుగా పోయి నులిదేవరాజును, మామఁత్తమామలకు చెప్పవలసినది" అని పంపెను.

కన్నమ దీనుఁడై పోయి యీవార్తను తెలిపెను. కొమ్మరాజునకు కోపము, శోకము పట్టరానివాయెను. నులిదేవరాజు, బ్రహ్మనాయఁడు, వీరులు బయలుదేరిరి. వీరవిద్యాదేవి, శీలమ్మ, చౌడరమ్మ, సుంకిరిమల్లమ్మ, గండురేఖాంబ, రేవనూళ్లుల సూరమ్మ, అన్నసాని, చెన్నసాని, పెనుమాల పెమ్మసాని చెల్లమదేవిని ఓదార్చుచు తోడ్కొని వచ్చుచుండిరి; అలరాజును కలిసికొనిరి. అందలములో అలరాజు, పేరిదేవి, ఇద్దఱును ఉన్నారు. కొమ్మరాజు చెల్లమదేవి, తహతహతో "ఏడీమానాయన ఏడీఏఁడి" అని అందలమును సమీ

పించిరి; శవముపైఁబడి విలపించిరి. "అయ్యో! మీరు ఎందుకు ఈతీరున దుఃఖించెదరు; మీకుమారుఁడు స్వామికార్యమునందు ప్రాణము లర్పించెను; వీరుల కిదిధర్మము; నేను నాథుర్తతో స్వర్గమునకు పోవుదును; మాయిద్దఱకును చితిపేర్పించవలసినది." అని రత్నాల పేరిదేవి అత్తమామలకు విన్నవించినది.

రత్నాల పేరిదేవి సహగమనము.

అందఱును గదలి వీరమేడపిదగ్గఱకు పోయిరి. ఊరిబైట రాచరావులదగ్గఱ అందలమును దింపిరి. పట్టణమంతా కన్నీరు కార్చినది. వీరమేడపి రాచరావులదగ్గర గుమిగూడినది. చందనపు కట్టెలతో చితిపేర్చిరి; జంగాలను పిలిపించిరి. కొమ్మరాజు జంగాలు, పెడమటము జంగాలు, వేలకుమించి వచ్చిరి. వారి పిడిగంటలనాదము అన్నిదిక్కులా నిండెను. అలరాజును హరహరాయని చితిపైనుంచిరి. చితిలో నిమ్మకాయలు వేసి రత్నాల పేరిదేవి అలరాజు పార్శ్వమున చేరినది. పేరిదేవికి, వీరవనితలందఱును పసుపుకుంకుమ సమర్పించిరి. అందఱకును చివర మాట చెప్పినది; ఇంకనన్ను పలుకరింపవద్దన్నది. చితికి నిప్పంటించిరి.

అలరాజుచావు వీరులక్రోధమును రగిల్చెను. కార్యము పూఁడియుద్ధమునకు వీరులు సన్నద్ధు లగుచున్నారు.

బాలచంద్రుఁడు.

ఇతఁడు కులమున వెలమ. ఇంటిపేరు [illegible]చర్ల వారు. ఇతని తండ్రి బ్రహ్మనాయఁడు. తల్లి ఐతాంబ. కాపురము మాచెర్ల. మాచెర్ల గుంటూరుజిల్లా పల్నాటిసీమలో ఉన్నది. బ్రహ్మనాయఁడు మలిదేవరాజుమంత్రి, మాచెర్లకు రాజు మలిదేవుఁడు, గురిజాలకురాజు నలగాముఁడు అని యిరువురకు జరిగిన కథవలన తెలిసియేయున్నది. అలరాజు చావునకు కోపించి మలిదేవరాజు పెరిమేడపియందే నలగామునిమీఁద యుద్ధము ప్రకటించెను. యుద్ధమునకు పోవుచు బాలమలిదేవరాజును పెరిమేడపిలో సింహాసనముందుంచిరి. బాలచంద్రునికూడా పెరిమేడపిలోనే ఉంచిరి. బాలచంద్రుని వయస్సు 16, 17 సంవత్సరములు.

బాలచంద్రుని పుట్టుక.

ఐతమ్మకు చాలాకాలము సన్తానములేదు. ఎన్నో నోములు నోఁచినది, ఎన్నో వ్రతాలు చేసినది. సన్తతి కలుగలేదు. కుమ్మరావములు చూపివిడిచినది, పేదబ్రాహ్మణులకు పెండ్లిచేసినది, దోవలలో ఆయా మజిలీకూ అన్నసత్రాలు పెట్టించినది; చలిపందిళ్లు వేయించినది; పాడుపడ్డగుళ్ళు బాగుచేయించినది; శ్రీశైలమునకు పోవు శివభక్తులకు రాగిచెంబులు

దానమిచ్చినది; బంగారు గుమ్మడికాయలు వెండి గుమ్మడి కాయలు శ్రీశైలమల్లికార్జునునకు కానుకలిచ్చినది; మగని పెండ్లామని రావిచెట్టుకు మంగళసూత్రాలు కట్టించినది. కాని ఎన్ని చేసినా సన్తతి కలుగలేదు. గజనిమ్మ నోమితే కలుగును సన్తానమని ఒకనాడు ఆకాశవాణి వినబడ్డది.

పెద్దలను అడిగి ఈ నోము ఏతీరున చేయవలెనో ఆమె తెలిసికొన్నది. నిమ్మచెట్టును పాదుచేసి, అలికి, అక్కడికి వనదేవతను ఆవాహనము చేయవలెను. పూజచేసి ప్రతిదినము పాదులో నీళ్లుపోయవలెను. కొన్ని దినములకు నిమ్మచెట్టు చిగుర్చును. పూవులు పూసి కాయలుకాయును. కాయలుపండ్లగును. పండ్లను దేవునికి అర్పించవలయును. ఈవ్రతము పూర్తియగువరకూ అన్నము తినరాదు. పండ్లు తినుచుండవచ్చును.

ఈతీరుగా ఐతాంబ నోచినది. మాచెర్లలోని వైకుంఠ వనములో నిమ్మచెట్టుకు పూజచేసి నీళ్ళుపోసినది. సంవత్సర కాలమునకు ఆనిమ్మచెట్టుకు పండ్లు పండినవి. కడసారిరోజున ముత్తైదువలను పిలిచినది. తన సవతులను, వెంటబెట్టుకొన్నది. సవతులు, ముత్తైదువలు అందరునూ జలకమాడి కొత్తకొత్త చీరెలు కట్టుకొనిరి. పళ్ళెములలో కానుకలు తెచ్చుచుండిరి. ఐతాంబ తలంటి నీళ్ళుపోసికొన్నది; బంగారుజరీపట్టుచీర కట్టుకొన్నది; ఏడువారాలసొమ్ము పెట్టుకొన్నది. పండిన పచ్చని గజనిమ్మపండ్లు బంగారు పళ్ళెములో పెట్టుకొని

నడచుచుండెను. ఆఁటకత్తెలు, పాఁటకత్తెలు, తాళాలు, మేళాలు, తాసామరపాలు, కోలాహలముగా ముందుపోవుచుండెను. వీరి యిలవేల్పు చెన్నకేశవుని ఆలయమునకు పోయిరి. ఆ పచ్చని పండ్ల బంగారుపళ్ళెము, స్వామికి ఆమె అర్పించెను. కాని ఎందుకో అదివరకు తూర్పుముఖముగా ఉన్న చెన్నుఁడు పడమటి ముఖమాయెను. ఐతాంబ మూర్ఛిల్లినది; కొంత సేపటికి తెలివి తెచ్చుకొని ఈతీరున ఉన్నది.

"స్వామీ! మా ప్రాణాలు, మా ధనధాన్యాలు, మా వస్తువాహనాలు అన్నీ నీవి. మేము నీ అధీనులము. మా అపరాధమేమి? మావంటి ఆడవారికి ఆపద్బాంధవుఁడవు. అహల్యను, పాదధూళిచేత పావనము చేసితివి. కుబ్జకు కురూపము పోఁగొట్టితివి. గోపికల కోరికలు తీర్చితివి. ద్రౌపది మానము దక్కించితివి. ఉత్తరను ఉపేక్షచేయలేదు. తరుణులన్న దయగలవాఁడవు. ఈ రమణియందు నీమనసు రాయి అయినదేమి? ఈ ప్రాణాలు నీవి. నీకే అర్పింతును. ఆడవారమని తలఁచవద్దు. నెత్తురు నీమీఁద చల్లెదము అని కత్తిదూసి ఐతాంబ గొంతుమీఁద పెట్టుకొన్నది. తక్కిన కాంతలు అడ్డుచేసిరి. అప్పుడు చెన్నుఁడు తూర్పుముఖమాయెను ఐతమ్మ చెన్నుని స్తోత్రము చేసెను. చెన్నుఁడు ప్రసన్నుఁడై "మీమీఁద కూరిమి చేతనే కోపించితిని. మీమనసు నిల్కడ ఎట్లనున్నదో పరీక్షించితిని. మీభక్తికి మెచ్చితిని" అని చెప్పుచుండఁగా ఒక నిమ్మపండు ఎగిరివచ్చి ఐతమ్మచేతిలో వ్రాలినది. మహా

ప్రసాదమని ఆపండును తీసికొన్నది; పురోహితునిభార్యచేతి కిచ్చి దీనిని పంచి పెట్టుమన్నది. ఐతమ్మకు ఒకముక్క, ఆరుగురు సవతులకు ఆరుముక్కలు ఆమె పెట్టినది. తానొకముక్క తీసికొన్నది. ఐతమ్మ అన్నదీ నీవు బ్రాహ్మణివి, పూజ్యరాలవు కనుక నీవు మా అందరికంటె ముందుగా భుజియింపుమన్నది. ఆముత్తైదువ మొదట తినెను. తరువాత సవతులూ ఐతమ్మా తమతమ ముక్కలు తిన్నారు; కాళ్లు చేతులు కడుగుకొనిపోయి స్వామికి మొక్కిరి; తీర్థప్రసాదాలు తీసికొనిరి; వెనుకకు వెనుకకునడచుచు గుడి వెలుపలికిపోయి ఇండ్లు చేరిరి. ఐతాంబ కడుపుతో ఉండెను; కుమారుని కనెను. ఆ కుమారుడే బాలచంద్రుడు.

ఇతని చెలికాండ్రు

ఆనపోతు, కమ్మరిబాచన్న, మంగలమల్లు, చాకలచందు, కుమ్మరపట్టి, వెలమదొక్కడు, కంసాలచందు, వీరు ఇతని చెలికాండ్రు. తనతోడితమ్ములనుగా బాలచంద్రుడు వీరిని భావించెను.

బొంగరాలాట

మేడపైలో బాలచంద్రుడు ఒకనాడు రామచిలుక మాటలు వినివిని, వేడుకపడెను. తరువాత తమ్ములతో గుమ్మడికాయలాడెను; చెఱుకుపందెము లాడెను; తల్లివద్దకుపోయెను. అమ్మా మాకు బొంగరాలాడుకోవలెనని ఉన్నది, బొంగరాలు

చేయించి ఇయ్యవలసినదనెను. బొంగరాలాడవద్దు; మనము వలసలో ఉన్నాము; రోజులు కానిరోజులు; చెయిజారి యెవరికైనా తాకును, తిట్టుదురు, దీవనల పొందవలెంగాని తిట్లు పడుట జయముకాదు అని ఎన్నో విధాల బొంగరాలాడవద్దని తల్లి చెప్పినది. కాని బాలచంద్రుడు వినలేదు. తల్లి ఒప్పుకొన్నది. పనివారిని పిలిపించి మామూలు బొంగరాలు చేయుమన్నది. "అమ్మా రేచర్లవారిజుడు బ్రహ్మనాయడు, గండువారింటి ఆడపడుచువు నీవు, మీయిద్దఱకును కుమారుడను నేను, ఈబాలుడు పేడబొంగరా లెట్లాడగలడు? పైడిబొంగరాలే చేయించు, వెండిములుకులే పెట్టించు, పట్టుజాలెలే పేనించు; ముత్యాలకుచ్చులే కూర్పించు" అన్నాడు బాలుడు. ఈ సందర్భములో బాలుడు తల్లికి చెప్పిన వైరాగ్యోపదేశము శ్రీనాథుడు రచించిన పల్నాటి వీరచరిత్రనుండి ఉదాహరించుచున్నాను.

"కలుములు నిత్యంబు కావు మాతల్లి
మెఱపు మెఱసినరీతి మేనుంబులట్లు
బుద్బుదంబులభంగిఁ బోవును చెదరి
యీలీలఁదలపోసి యెఱుక చేసించి
సంపదవేళనే సకల భోగములు
పొందంగవలె ధర్మములు సేయవలయు
భోగానుభవము చేఁబుట్టి సంతృప్తి

వేసటజనియించి వెగటుగాఁదోఁచు
నటుమీద వైరాగ్య మమరుచునుండు
ధర్మముల్ చేసినఁ దనరుఁబుణ్యంబు
సజ్జనసహవాస సంప్రాప్తికలుగు
వైరాగ్యమధికమై వర్తించుఁబిదప
భోగధర్మంబులు పుట్టినయపుడు
సరవివిరాగిత సంసారమెడయు
సద్గురు పదసేవ సయ్యనఁ గలుగు
నందుచే నిర్వాణ మందిక యగును
గావున భోగముల్ గైకొనవలయు
శాస్త్రంబు లీలాగు చాటి చెప్పెడిని
ధనమందు లోభంబు తగ్గింపుతల్లి
ప్రాణంబనిత్యంబు భవమనిత్యంబు
ద్రవ్యంబువచ్చునా తవిలి వెన్వెంట
నిటువంటి మానవుఁ డీదేహ మెడలి
పోయికొన్నాళ్లకుఁ బుట్టునుమరలి
కర్మరహస్యముల్ గాంచినవారు
ద్రవ్యంబునకు నవస్థాద్వయమిట్లు
తనరింపుమందురు తజ్ఞులు గనుక
నివెఱుంగని మర్మమే నెఱుంగుదునె
చనినభూపతులెల్ల సముకూర్చినట్టి
చిత్రమౌసాధనములోఁ జిన్నమేమైనఁ

గోనిపోయి రావెంటఁ గూర్పంగనేల
యాశచాలించుటే యానందపదవి
చెలిమినామాటలు చిత్తమందుంచి
మాకోర్కెలీడేర్చి మమ్ము మన్నింపు."

బాలుఁడు కోరినప్రకారము ఐతమ్మ బొంగరములు చేయించి యిచ్చినది. ఏడుగురు తమ్ములు ఏడు బొంగరాలు తీసికొన్నారు. బాలుఁడు తానొకటి తీసికొన్నాఁడు. పొట్టేళ్ళకు పసిడిపల్లాలు కట్టించిరి; బలిసిన పొట్టేళ్ళమీద ఎక్కి ఆఁటభూమికి బయలుదేరిరి. గచ్చకాయల తిత్తులు, సొగటాలు బంతులు, పిగిలిపిట్టలు, డేగలు, రామచిలుకలు, గోరువంకలు, వెంటదెచ్చుచు పరిజనము వచ్చెను. ఊరిబయట చాలురావుల వద్దకు చేరిరి. ఆచాలులో మొల్ల అను రావిచెట్టు గలదు. ఆచెట్టుక్రింద రత్నకంబళ్ళు పఱచినారు. వారు బొంగరాలాడఁదలఁచినచోటు అది.

చూడవచ్చిన జనము

ఆడవారుకూడా చూడవచ్చినారు. 'అన్నమ్మ అను కోమటిస్త్రీ ఆజనములో ఉన్నది మొదట బాలుని అడావుడికి బెదరి అన్నమ్మ బొంగరాలాట చూడరానన్నది. ఈమె చెలికత్తె ఒక బ్రాహ్మణిగలదు. చూడఁబోవలెనని యీబ్రాహ్మణి పట్టుపట్టినది. కనుక ఆమె వెంట అన్నమ్మకూడా వచ్చినది. బాలుని చక్కదనముచూచి అన్నమ్మ ఆశ్చర్యపడ్డది. ఇతనిభార్య మన్న

ఘునికి బంగారు కలశములతో పన్నీరు అభిషేకము చేసినది కాంబోలు లేకపోతే ఇటువంటి భర్తదొరకునా అని అను కొన్నది. బాలచంద్రుడు అందరినీ దూరముగా పొమ్మన్నాడు. బద్దెలవారు బరాబరులుచేసి సందడి తొలగించిరి.

బాలుడు బొంగరములను అనేకవిధముల ఆడించెను; అరచేతిలో త్రిప్పెను; తరువాత నేలమీద ఆడించుటకు జాలె గట్టిగాచుట్టి చేతికొద్దీ వేసెను. అది ఒక చట్రాతికి తాకి యెగిరి మరలవచ్చి అన్నమ్మ మీఁగాలిమీద తాఁకినది. ములికి అరికాలు దిగవచ్చి నేలకుతగిలినది. ఆమె "తరగిన ఖర్జూరతరువు చంద మున" భూమిమీదపడెను. మూర్ఛిల్లినది. అమ్మలక్కలు అందఱును చుట్టూచేరిరి; చెప్పలుమూసిరి; ఉపచారములు చేసిరి. కొంతసేపటికి మూర్ఛ దెలిసినది. బాలచంద్రుఁడు చేతులు ముకుళించి ఆమెయెదుట నిల్వఁబడి ఉండెను. అన్నమ్మ కోపముతో ఈ తీరున తిట్టినది.

"ఓరి దురాత్ముఁడ యోరిదుర్మార్గ
క్రిందుమీఁదెఱుఁగక కెరలుచున్నావు
గర్వమేటికి నీకుఁ గాంతలయెడను
గలిగినఁ దినవలెఁ గట్టంగవలయు
నెఱుకమాలినచేష్ట లేలచేసితివి
మురియంగనేల నీ పొంగల్ల నణఁగ
ముదిరెమదంబుని మురిపెంబుగ్రుంగఁ

దగమల్ల భూపతి ధనమెల్ల నీదు
సదనంబుఁ జేరిన సత్తువనుండి
త్రుళ్ళుచునున్నావు దుష్టమానసుఁడ
సమరంబులో నిన్ను శత్రులు గ్రుమ్మ
నడిచెడు పదముల నారసాలేయఁ
జూచెడు కనులకు సూదులు గ్రుచ్చ
మీ యయ్య లెల్లను మించిన బలిమిఁ
జేరి వైరులతోడ శ్రీ యుద్ధభూమి
నుప్పొంగుచున్నవా రుర్వీశు నెదుట
వారిలోఁ గలయుని వడి కానవచ్చుఁ
బోతుసింహము రీతిఁ బొదలుచున్నావు
ముదము నట్టెన గిత్త మాడ్కి మేడపిని
నున్నావు కావర మణఁగెడుఁగాక"

ఈ తిట్లువిని అనపోతు కోపపడెను. కాని చంద్రుఁడు అతని కోపమును అణఁచెను.

"బాలురు కొట్టులు పథ్యంబు గనుక
ఆడితి బొంగరంబది నిన్నుఁదాఁకె
దైవకృత్యంబని తలప కాడితివి
నిన్నింక నేమందు నీరజనేత్ర
అబలవు నిన్నేమి అనవలదైన
నాతప్పు మన్నింపు నయభావమునను

అని బాలుఁడు అన్నమ్మను బ్రతిమాలుకొనెను; పచ్చవన్నెల పట్టుబట్టలుచించి, ఘనమైనమందులు కాలికి కట్టించెను; గాయము మానుపుకొనుటకు ఐదువందల మాడలు ఇచ్చెను. అమ్మా మా అయ్యలందఱును ఏయుద్ధభూమిలో ఉన్నారు? దయచేసి చెప్పవలసినది, నీవు ఇందాక అంటివి అని బాలుఁడు ఆమెను అడిగెను. కాలినొప్పిచేత ఆతీరున అంటిని, మీ అయ్యలు ఎక్కడ ఉన్నారో నాకు తెలియదు, మీ అమ్మనే అడుగవలసినది అని ఆమె అన్నది. అంతట బాలచంద్రుఁడూ, తమ్ములూ, ఆటచాలించిరి. ఇంటికిపోయిరి. అమ్మా మా తండ్రియేఁడి అని చంద్రుఁడు ఐతమ్మ నడిగెను. ఇదివరకే బ్రహ్మనాయఁడు ఎక్కడికి పోయినదీ ఇతఁడు తెలిసికొన్నాఁడు; అయినా తల్లి యేమిచెప్పునో అని అడిగెను. ఆమె యీ మాటలు వినఁగానే గుండెచెదరి క్రిందఁబడ్డది; ఎంతో దుఃఖపడ్డది; బాలుఁడు ఇక ఉండఁడు, అని సంతాపపడ్డది. రాజుమన్నన తగ్గినది గనుక మీతండ్రి యేదిక్కుకో పోయినాఁడు

యుద్ధమునకు పోవుదునని బాలుఁడు చెప్పుట

ఎఱుఁగనన్నది. అమ్మా నాతో నీవు అబద్ధమాడుచున్నావు, నాతండ్రి కారెంపూడి యుద్ధభూమికి పోయినాఁడు, ఈసమయములో నేను పోకుంటినేని అపకీర్తిపాలగుదును, తండ్రి కష్టములను తప్పింపలేని పుత్రుఁడు ఉన్నా లేకున్నా ఒకటే? ఈ పసిబాలుఁడు పోయి ఏమిచేయగలఁడని నీవు అనుకొందువేమో

అబ్బబ్బా ఆతీరున ఎంతమాత్రమును అనుకొనవద్దు, నాకు అసాధ్యము లేదు, బ్రహ్మాండములఁబట్టి బంతులాడుదును, మృత్యుదేవతనైనా మెదిపివేసెదను, వీరచరిత్రలు వెలయఁజేసెదను అని తల్లితో అన్నాఁడు.

ఐతమ్మ, శీలమ్మ, సంప్రతించుకొనుట.

బాలచంద్రునినాయనమ్మ శీలమ్మ.. శీలమ్మదగ్గరకు ఐతమ్మపోయినది; జరిగినదంతా చెప్పినది. జాతకముచూచెడి పండితుని శీలమ్మపిలిపించినది. పండితుఁడు జాతకరీతి చెప్పెను. ఇఁక పదునైదురోజులలో బాలుఁడు చనిపోవునని తేలినది. శీలమ్మ యీసంగతి ఐతమ్మకు చెప్పెను. "అయినా పడవలసినపాట్లు పడవలెను. మనమాటలకు అతఁడు నిల్వఁడు. భార్య మాంచాల చెప్పితే నిల్వవచ్చును. మాంచాల సౌందర్యము చూచినట్లైన ఇఁక యుద్ధమునకు పోఁడు" అని శీలమ్మ సలహా చెప్పినది.

ఐతమ్మ, కుమారుని మరల్చుటకు యత్నించుట.

ఐతమ్మ యుద్ధరంగమును వర్ణించి బాలుని భయపెట్టినది. కాని బాలుఁడు నవ్వినాఁడు. "ఉప్పొంగు పగవారికి ఉరుమని పిడుగును. గర్వించు పగవారికి కంటిలో నలుసును. నన్ను పసివాఁడని తలఁచవద్దు, చిన్నమిరియమునందు కారము చెడునా" అని సమాధానము చెప్పినాఁడు. తనను కనుటకు పడ్డబాధలన్నీ బాలునికి ఐతమ్మచెప్పినది; కంటనీరు పెట్టినది; "నాయనా నీతండ్రి యుద్ధమునకు పోయినాఁడు. నీవైనా కనులయెదుట లేకున్న ఎట్లుబ్రతుకఁగలను? ఎన్నిపాట్లోపడి నిన్నుకంటిని,

వేములుపూసినవి, వేములు కాసినవి, కడసారి ఫలములు కాకులకయినవిఅన్నట్లు నా బ్రతుకగును. శూరునితల్లికి సుఖము లేదు. పందలై పుట్టితే ఇంట పడియుండఁగలరు. నీవుగడియ అగపడకున్న నిల్వ లేను. నీవుపోవుదువా వీరమాతలకు, వీరభార్యలకు విషము పెట్టి పోవలసినది" అని ఐతమ్మ విలపించినది.

వీరధర్మములు బాలుఁడు చెప్పుట.

శ్రీనాథుని పద్యముల నే ఉదాహరిస్తుచున్నాను.

" నీ వెఱుంగనిధర్మ మే నెఱుంగుదునె
ప్రాకృతభామల పగిదిఁబల్కెదవు?
వెఱ్ఱితనం బేల వీరునిసతికిఁ
గాయమనిత్యంబు కల్మిహంబ్బోక్కి
జలబుద్బుదవిధంబు క్షణభంగురములు
షట్చక్రవర్తులు సకలభూపతులు
చనిరి బ్రహ్మేంద్రాది సర్వదేవతలు
భూతంబులైదును బొలియుచునుండు
శౌర్య సత్కీర్తులు సమయవెన్నఁటికి
సకలపురాణముల్ సద్ధర్మకథలు
నీతిశాస్త్రంబులు నీ వెఱుంగుదువు
పౌరుషాధికతచే బ్రదుకుట లెస్స
జననమరణములు జనులకు నిక్క
మాలయంబుననున్న నడవిలోనున్నఁ

దప్పకతారొ్కనుఁ దథ్యంబుగాను
బుణ్యలోకంబును బొందుమార్గముల
వినిపింతునేతల్లి విశదంబుగాను
సజ్జనసంగతి సంసారమెడల
గురుప్రబోధించిన గుటిమీదమనసు
నిలిపి మరణమొందు నిశ్చలుండొకఁడు
ప్రాజ్య సామ్రాజ్య సంరక్షణమందు
ఘనరణమ్మున ఘోరమ్ముగాయాలనొంద
మనసు చలింపక మరణంబునొందు
శౌర్యపరాక్రమ సాహసుఁ డొకఁడు
వీరలిద్దఱు లెస్స వినువీథి కేఁగి
యాదిత్యమండలం బరుదారఁజించి
పోయిపుణ్యంబుల భూమిఁ జెందుదురు
మొదటికార్యముబూను ముఖ్యత లేదు
శౌర్యంబుచేమాను సంపాద్యమగును
శస్త్రధారులకెల్ల సముదంబుగాను
శౌర్యంబుబాలించి సకలధర్మములు
సేసినసత్కీర్తి చెందదుమాకు
మనుప్రబోధించిన మార్గమేయదియుఁ
బరమాత్మ కృష్ణుండు భండనభూమి
సవ్యసాచికిఁ జెప్పి సకలధర్మముల
నటుమీఁదఁ జేయించె నధికరణంబు

"జనులకుఁ గష్టంబు సమకూరునపుడు
శ్రీవీరవీర్యంబు చెదరంగఁ జేయు
దేశంబుపరన్నపా ధీనమౌనపుడు
శ్రీవీరసత్వంబు చిక్కంగఁబట్టు
సామ్రాజ్యతరువెండి చచ్చెడునపుడు
శ్రీవీరరక్తంబు చిగిరింపఁ జేయు"
రాజసేవకులకు రణమే సుఖంబు.

అని బాలుఁడు పలికెను. అయితే నాయనా యుద్ధము నకుపోవు శూరులు తల్లిదీవనపొందిన తరువాత భార్యదీవన పొందవలెను కనుక నీవు నీభార్యవద్దకు పోవలసినది అని ఐతమ్మ చెప్పినది. ఇంతవరకు బాలచంద్రునకును అతనిభార్య కును ఎక్కువ పరిచయములేదు. భార్యను ఇతఁడు దగ్గరకు తీయుచుండినవాఁడు కాఁడు. ఇప్పుడు పోయినయెడల కోపము చేత ఆమె యేమిమాటలనునో అని బాలుఁడు సందేహపడెను. "అమ్మా నేను అపరాధిని నాభార్యను చూచుటకు నాకు మొగముచెల్లదు నేనుపోను" అని బాలుఁడు చెప్పెను. నేను ముందుగాపోయి మంచిమాటలు చెప్పివత్తును తరువాత నీవు పోవచ్చును అని ఐతమ్మ చెప్పి, కోడలియింటికి పోయెను. కోడలు నిష్ఠురవాక్యములు పలికినది. కోడలిని మాంచాలను ఐతమ్మ శాంతపఱచెను ; నీవెట్లైనను బాలచంద్రుని యుద్ధమునకు పోకుండా చేయవలెనని చెప్పినది. మాంచాల ఒప్పుకొనెను.

బాలచంద్రుఁడు తమ్ములను వెంటఁబెట్టుకొని మాంచాలవద్దకు పోయెను.

బాలచంద్రుడు - మాంచాల

తమ్ములును, బాలచంద్రుఁడును గంధువారింట అలంకరించినగదిలో కూర్చుండిరి. పన్నీటికలశములు తీసికొని మాంచాల వచ్చినది. భర్తను ఇదివరకు మాంచాల యెఱుఁగదు. నిన్ను చూచి మఱఁదులు లేతురు, నీమగఁడు లేవఁడు ఇదే మగనికి గుఱుతని మాంచాలకు తల్లి చెప్పినది. మాంచాల వచ్చినతోడనే బాలచంద్రుని తమ్ములందఱును లేచిరిగాని అనపోతుమాత్రము లేవలేదు. ఇతఁడు బ్రాహ్మణుఁడు కనుక లేచితే మాంచాలకు పాపమని లేవలేదు. అందువలన ఈయిద్దఱిలో భర్త యెవరయినది మాంచాల తెలిసికొనలేకపోయెను. బాలచంద్రుని ఛాయకంటెను అనపోతు శరీరచ్ఛాయమంచిది. బంగారువంటిది. అనపోతుపాదములను మాంచాల పట్టుకొని పన్నిటితో కడుగఁబోయినది. బాలచంద్రునికి కోపమువచ్చునని అనపోతు భయపడ్డాఁడు; అమ్మా నేను నీమఱఁదిని, అదుగో బాలచంద్రుఁడు నీమగఁడు, ముందు అతనిసేవ చేయవలసినది అని అన్నాఁడు. మాంచాలఅన్నదీ నేను మఱఁదినీ యెఱుఁగను మగనిని యెఱుఁగను, అయినా నీవు బ్రాహ్మణుఁడవు, వేదములు శాస్త్రములుచదివినవాఁడవు, నీపాదములు మొదట కడిగితే తప్పులేదు, పెండ్లి ఐనదేకాని నన్నుభర్త యెఱుఁగఁడు, నేను భర్తను ఎఱుఁగను, నాపూర్వ తపస్సంతా యిప్పుడు

ఫలించినది, ఇప్పటనైనా నన్ను విడువక ఉండవలెనుగదా అని అనపోతుతో అన్నది; "ప్రియురాలిని చూడవచ్చునపుడు ఇతరులను మెచ్చుటయేమినీతి?" అని భర్తతో అన్నది. తమ్ములనందఱినీ పొమ్మన్నాఁడు బాలచంద్రుఁడు. మేము బయటికి పోవుదుముగాని యుద్ధనుమాట మఱచి సుఖములు అనుభవించుట వివేకముకాదన్నారు తమ్ములు. కాయమిక్కడ, మనస్సుకలనిలోపల, శ్రీగిరీశునిఆన, చెన్నునిఆన, మీరు ఎన్ని రోజులు మాంచాలతో ఉండుమన్న అన్నిరోజులే ఉండెదను అని బాలచంద్రుఁడు పలికెను. ఏడుజాములకన్న ఎక్కువసేపు ఉండవద్దన్నారు తమ్ములు. అంతట తమ్ములు బయటికిపోయిరి. మాంచాల భర్తను మేడమీదికి తీసికొని పోయినది; అక్కడ ఉన్న పలువిధములైన చిత్తరువులను చూపినది; బాలుని మేడపైన ఉండుమన్నది; శృంగారించుకొని వత్తునని తాను తల్లి వద్దకు పోయినది.

రేఖాంబ - మాంచాల

మాంచాల తల్లిపేరు రేఖాంబ. అమ్మా బాలుని పోకుండ పట్టు ఉపాయము చెప్పవలసినది అని తల్లిని మాంచాల అడిగెను. రేఖాంబవీరభార్య; వీరమాత. "అమ్మాయీ జన్మమను చెట్టునకు రెండుపండ్లు; భోగములు ఒకపండు, కీర్తి రెండవపండు; మొదటిపండురసము క్షణభంగురము. రెండవపండురసము శాశ్వతమైనది. సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు ఉండు వరకును ఉండునది. మొదటిపండు రుచిచూచి సాధారణులు

ఊరకుందురు. దానికొరకే పెనఁగులాడుదురు. వీరాంశమున పుట్టినవారు అట్లుకాదు. వీరు రెండవపందుకొఱకు పరుగెత్తుదురు. ముద్దులమాంచాలా ముదముతో వినుము. నీభర్త వీరుఁడు. మీయిద్దరికీర్తి రాబోవు జనుల హృదయములందు వర్ధిల్లఁగలదు. కనుక బాలుని ఆగఁబట్టవలదు" అని ఉపదేశముచేసినది.

మాంచాల బాలచంద్రునికి యుద్ధమును జ్ఞప్తికి తెచ్చుట.

ఈమాటలు విని మాంచాల మనసు గట్టిచేసికొన్నది; శృంగారించుకొని భర్తవద్దకేఁగినది. కొంతసేపు ఇద్దఱును సరసములాడుకొనిరి. బాలచంద్రుఁడు యుద్ధము మఱచినట్లగపడెను. మీతమ్ములు పెట్టిన యేసుజాములగడువు దాఁటినది, కులవైరము తీర్చుటకు మీరుకాక మఱెవ్వరున్నారు? నాతో సరసములాడుచుండిన ప్రయోజనమేమి? యుద్ధమునకు బయలుదేఱవలసినది అని అన్నది మాంచాల. ఇంతలో తమ్ములువచ్చి కత్తులుత్రిప్పుచు భయంకరముగా బొబ్బలు పెట్టిరి.

బాలచంద్రుఁడు తమ్ములపైకిఁ గవయుట.

బాలచంద్రుఁడు ఆబొబ్బలువిని కత్తిదూసి బయటికి వచ్చెను. తమ్ములు అన్నారూ అన్నా త్రుప్పుపట్టిన కత్తి దూయుట యేమిగొప్ప? శత్రువులవిడిచి తమ్ములమీఁదికి గాముకుచున్న నీశౌర్యమును పొగడవచ్చును! శూరుఁడవని యెన్నో బిరుదులు నీకు రాజుఇచ్చినాఁడు, అలరాజును శత్రువులు విషము పెట్టి చంపినసంగతి, అలరాజుభార్య అగ్ని ప్రవేశము చేసిన

సంగతి తలంచుకొన్న, నీమనస్సు దగ్ధముకాదా, నన్నైన్నను యుద్ధమునకు పంపు, కులవైరముతీర్చి నీకు కీర్తి తెచ్చెదము అని అన్నారు. బాలచంద్రుండు సిగ్గుపడి తలవంచెను; తిరిగి మాంచాలవద్దకు పోబోయెను. గదివాకటివద్దకు మాంచాల వచ్చినది. ఆమెచేతికి బాలుండు కత్తినిచ్చెను.

మాంచాల దీవనలు ఇచ్చుట

గరుత్మంతుని బలము మీకుకలుగును, భీముని సాహసము మీకు కలుగును, కృష్ణునికీర్తి మీకు కలుగును, శ్రీశైల మల్లికార్జునుండు మాచెర్ల చెన్నకేశవుండు, మిమ్ము కాపాడు దురు. కలియుగములో మీకు వీరపూజలు అమరును ఈ ఆయుధము మీకు జయము ఇచ్చును, అని తనచేతనున్న ఖడ్గ మును మాంచాల బాలచంద్రునికి ఇచ్చినది. "స్వామీ మీరు అనపోతును వెంటఁదీసికొనిపోవద్దు, అనపోతు బ్రాహ్మణుండు, అతఁడు యుద్ధములో చచ్చెనేని మీకు బ్రహ్మహత్యవచ్చును. పార్వతీశ్వరునంతటివాఁడు బ్రహ్మహత్యవలని పాపము పోగొట్టు కొనుటకు పలుపాట్లుపడెను, మనుష్యు లెంతటివారు? మాయ చేసియైనను అనపోతును ఇంటికి పంపవలసినది" అని భర్తకు మాంచాల చెప్పినది. సరేనని బాలుండు తల్లివద్దకుపోయెను;

ఐతాంబ బాలునికి దీవనలిచ్చుట

తల్లిని అడిగి అన్నము పెట్టించుకొని తినెను; విలువ గల వస్త్రమును కట్టుకొనెను; రత్నములు, మణులు అమర్చిన

భూషణములు దాల్చెను. తల్లికి మ్రొక్కెను. కొడుకా నీకు ఇంద్రుని వైభవము కలుగును, వీరభద్రుని విజయము కలుగును, గరుత్మంతుని వేగము కలుగును, రామచంద్రుని రాజసము కలుగును, భీముని బలము కలుగును, ఇక యుద్ధమునకు పోవలసినది అని తల్లి దీవించెను.

బాలచంద్రుడు అనపోతును వెనుకకు పంపుట

అనపోతు కాక తక్కిన తమ్ములను ఒకచోటికి చేర్చి తాను పన్నిన ఉపాయమును చెప్పెను. వారును గ్రహించిరి. తరువాత అనపోతు, తక్కిన తమ్ములు బాలచంద్రుడు, ఒక చోట కూడిరి. ముత్యాలహారము, ముద్దుటుంగరము మరచివచ్చితిని, అవి మీ వదినెవద్ద ఉన్నవి, నేను తిరిగి పోయితినేని దుశ్శకునమగును, కనుక మీలో ఎవరైనా పోయి తీసికొనిరావలసినది" అని బాలుడు తమ్ములనడిగెను. నేను అలసితినన్న నేను అలసితినని అందఱును మాయమాటలాడిరి. అనపోతుకు ఈమాయ తెలియదు. అన్నా నేను పోయి తెచ్చెదను నాకు గుర్తులు చెప్పవలసినది అని అనపోతు పలికెను. గుర్తులుచెప్పి బాలుడు అనపోతును పంపించెను.

తక్కిన తమ్ములతో బయలుదేరి చంద్రుడు త్రిపురాంతకము చేరెను; అక్కడ తాటాకుమీద ఘంటముతో కొన్ని సంగతులువ్రాసి ఆతాటాకును రావిచెట్టు కొమ్మకు కట్టినాడు; మరల బయలుదేఱెను; త్రోవలో ముటుకూరు, గరికె

పాడు, మేళ్ళవాగు అను గ్రామములను దాటెను. ఆయా గ్రామములవారు ఊరిబయటికివచ్చి బాలచంద్రునికి తగిన మర్యాదలుచేసిరి. వారినందరిని బాలుడు ఆదరించెను; వారికి పోకలు ఆకులు ఇచ్చి పొండని వెనుకకు పంపెను.

బాలచంద్రుడు నాయకురాలి కనుమలో విశ్రమించుట.

ప్రయాణము చేసిచేసి బాలుడు తమ్ములతో నాయకు రాలికనుమకుచేరెను. అక్కడ నల్లగొండ అని ఒక యెత్తైన బోడుగలదు. ఆబోటిమీదికి బాలచంద్రుడు ఎక్కెను. గుఱ్ఱముల సకిలింతలు, ఏనుగుల ఘీంకారములు, నగారాల ధమ ధమలు సైనికుల అరపులు, కోలాహలముగా ఉన్న కారెంపూడియుద్ధరంగమును బాలుడు చూచినాడు. అతని అంత శ్శక్తి ప్రజ్వలించినది. తమ్ములను పైకిరమ్మన్నాడు. వారి బుజములమీద చేయివేసి ఆకారెంపూడి యుద్ధరంగమును చూడండి అన్నాడు. పగతీర్చుటకు మనము పోవుచున్నాము, మనసైన్యమువచ్చినదనుక ఉండిపోవుదము కొంచెముసేపు విశ్ర మింతము అని బాలచంద్రుడు తమ్ములకు చెప్పెను. అందఱును అక్కడ విశ్రమించిరి.

వెలమలదొర్నీడు రణరంగమును వివరించుట.

బాలుని సైన్యమువచ్చి నలగొండక్రింద విడిసినది. బల్లర గండడు బాలచంద్రుడు నలగొండ పైనుండి మరల రణరంగ మును చూచెను. తమ్ముడు వెలమ దొర్నీడు బాలునికి రణ రంగము విషయము చెప్పెను.

"వెనుకటి రాజులు విక్రమస్ఫూర్తి
గట్టునఁ జెలరేగి కదనంబుసల్ప
వీరలరక్తంబు పిసువక త్రాగి
మత్తిల్లియున్నన మలయుచునున్న
నాగులేటల్లదే నాయనిసుతుఁడ"

ఈ రంగమునకు జూలకల్లు, సన్నెగండ్ల తూరుపుహద్దులు. నలగొండసమీపభూమి దక్షిణపుహద్దు. పడమటిహద్దు వప్పిచెర్ల. చింతపల్లి, కొండమగుండ్ల ఉత్తరపుహద్దులు. నలగామరాజు గుడారముచుట్టూ పోరాడుచున్న సేనాపతులను చెప్పెదను. పడమటి దిక్కున పౌజులబ్రహ్మ. తూరుపున సంకోజిగణపతి. దక్షిణమున నాయకురాలు. ఉత్తరమున అందెలరాముఁడు నెమలిపురి ముమ్మడిరెడ్డి, పొందుగుల వీరమల్లు. వీరికందఱికిని పైవాఁడు నరసింహభూపతి. నాగులేటి పడమటిబడ్డు అండగా రేవంతుని బయలులో మన మలిదేవరాజుసేన ఉన్నది. మన వీరులలో ఒక్కొక్కఁడు ఒక్కలక్షదళమును చంపఁగలవాఁడు అని దొర్నీడు వివరించెను. బాలచంద్రుఁడు నలగామరాజు సైన్యముమీఁద దూఁకవలెనని ఉత్సాహపడెనుగాని పెద్దలంతా ఉండఁగా నేనుబోయి కలఁతపుట్టించితే రాజేమనునో, తండ్రి యేమనునో వీరులేమందురో అని సంకోచించెను. "ఈ సంకోచమెందుకు? పోయి వీరులను వార్తలడుగుదము. సంధిచేసికొన్నాము, యుద్ధము లేదందురా పోయి రాజునుచూతము.

రాజుఅనుజ్ఞ తీసికొని యుద్ధము ఆరంభింతము అని బాలునికి తమ్ములు చెప్పిరి.

బాలచంద్రుఁడు కారెంపూఁడిచేరుట

దండును తమ్ములను వెంటఁబెట్టుకొని బాలచంద్రుఁడు రణరంగము చేరెను. మలిదేవరాజు కొలువుతీర్చి కూర్చున్నాఁడు. బ్రహ్మనాయఁడు, వీరులు, రాజసన్నధిని ఉండిరి. రాజసభ క్రిక్కిరిసి ఉన్నది. అదాపుడిచేయుచు, గొలగుఁడు గొలగుఁడు అని దండుపలుకుచుండఁగా బాలచంద్రుఁడు సింహపుపిల్లవలె కదలి రాజసభకు వచ్చుచున్నాఁడు. అదివరకు సంధికి వచ్చిన రాయబారుల మొగములు వెలవెలబోయినవి. ఇతఁడు వచ్చినాఁడు, ఇక సంధి ఆశ లేదు, అని అనుకొనుచున్నారు.

బాలచంద్ర కన్నమదాసుల సంవాదము

బాలచంద్రుఁడువచ్చి సభామంటపము వాకిట నిల్చి న్నాఁడు. ఓ వీరులారా నాకు దోవ ఇయ్యవలసినది రాజుదగ్గరకు పోవలెనన్నాఁడు. వీరులు ఈ మాటలు లక్ష్యపెట్టలేదు. "మందుకారడవుల మంట చందమున, రణరంగమునయందు రాజిలువాఁడు, బాసదబ్బరగండబ్రహ్మన్నసుతుఁడు, పరవీర భయదుండు బాలచంద్రుండు, పదములుధట్టించి బాహువులెత్తి సాహసముప్పొంగ శౌర్యంబుమెఱయ, కుప్పించి దుమికెను గురుజయమొప్ప, వసుధేశుసన్నిధి వ్రాలెనతండు." బాలచంద్రుఁడు రాజుకు దండప్రణామము చేసెను. దుమికి తనయెదుట

నిల్చుచున్న బాలచంద్రునిచూచి, మొగమును మలిదేవరాజు వెనుకకు త్రిప్పెను. ఇంతలో కన్నమనీడు కత్తిదూసెను. బాలుఁడా మేము నీ కన్నులకు అగపడలేదా? ఏపాటి బంటవని మేమందఱము ఉండఁగా మామీఁదుగా దుమికి రాజుదగ్గరనిల్చితివి. తత్ క్షణమే ఇక్కడనుండి పోతివా పో లేదా నీతల తెగవేసెదను అని కన్నమనీడు కత్తిజళిపించుచు భయంకరముగా పలికెను. బాలచంద్రుఁడు భయపడువాఁడా? కాఁడు. "సరిగా పంచుకొన్న రాజ్యము పోఁగొట్టుకొన్నారు, వాగులలో నిర్భ్య వనములలో పండ్లు తిని అలసినారు; యుద్ధము మఱచినారు; త్రుప్పుపట్టిన నీకత్తి పగవానిమీఁదికి పోలేదు, నా కంఠము మీఁద వేసి తుప్పువదలించ దలఁచినావా మంచిది; నేను రాజును చూడవచ్చినప్పుడు మీరెవ్వరును ఎడమీయలేదు; అదియేమి ఐతి? మిమ్మును బ్రతిమాలలేక మీమీఁదుగా దుమికిపోయితిని నాయందు తప్పేమో ఈ తగవర్లను అడుగు" అని బాలచంద్రుఁడు పలికెను. "పసివాఁడా నీకీపెద్దమాట లెందుకు? కొలువులో జరిగిన రాచకార్యాలు నీకు ఏమీ తెలియవు. మరల ఈ తీరుగా మాటలాడుదువా! నీతల దెగవేయుదును" అని కన్నమనీఁడు పలికెను. "నాతలమాట అట్లుంచు. మీతలలు తెగుటకు సిద్ధముగా ఉన్నవి. శత్రుసైన్యము సముద్రమువలె పొంగివచ్చుచున్నది. అది ముందువిచారించు. రాజు నెందుకు యుద్ధరంగమునకు తెచ్చినారు? నీవు బ్రహ్మనాయనికి బంధు

వృఁడవఁట. కనుక నేనింత శాంతముతో మాటలాడుచున్నాను. నీకును బ్రహ్మనాయనికిని ఎటువంటి బంధుత్వము ఉన్నది చెప్పు" అని బాలుఁడు అనెను. నారాయణావతారమైన బ్రహ్మనాయఁడు మాతల్లికి వరమిచ్చినాఁడు, నేను పుట్టితిని, బ్రహ్మనాయని పాదసేవకుఁడను, జ్యేష్ఠపుత్రుఁడను, భుజముల మీఁద నా ముద్రలు చూడుఁడు, శత్రువులను నేను సహింపను. బ్రహ్మనాయనికి నేను పెద్దకుమారుఁడనైతిని, నీవు తరువాతపుట్టితివి, నన్ను నీవు ధిక్కరించుచున్నావు అనెను కన్నమనీఁడు. సరే నీవు పెద్దకుమారుఁడవైతే నీతల దన్ని పుట్టిన వాఁడను నేను; అన్న గోడలు గద్దెలు చేసి తమ్ముఁడు త్రొక్కిపోవచ్చును; అందుకే నిన్ను దాఁటిపోయితిని; అంతేకాని నాకు గర్వము లేదు అని బాలచంద్రుఁడు పలికెను. కన్నమనీఁడు తలవంచెను; కత్తిని క్రిందఁ బడవేసెను; బాలచంద్రుని కౌఁగిలించుకొనెను.

బాలచంద్రుఁడు రాజును దూషించుట

కన్నమనీఁడు చూపిన ఆదరణమునకు బాలచంద్రుఁడు సంతోషించెను. బాలచంద్రుఁడు మరల రాజునకు నమస్కారము చేసెను. కాని రాజు తలవంచి యేమీ మాటాడ లేదు. బాలచంద్రుఁడు ఈవింతచర్యకు ఆశ్చర్యపడ్డాఁడు. "వీరులారా! ఈరాజుచర్య చూచినారా? యుద్ధము మఱచినాఁడు. రాజ్యము శత్రువులకు అర్పించినాఁడు. ఎండకన్నె ఱుఁగని యీరాజు అడవులలోతిరిగి, పడలనిలిచిననీళ్ళు త్రాగి, పొలపుకూరలు

భుజించినాఁడు. అందువల్ల పసరు కన్నులకెక్కి పలుకకున్నాఁడు” అని బాలుఁడాడెను. కన్నమనీఁడు బాలుని మాటలకు కోపపడెను. “రాజును ఎందుకు నిందించవలె? తప్పులన్నీ మనమీదనే ఉన్నవి. రాజ్యము పోయినది మనవల్ల. యుద్ధమువచ్చినది మనవల్ల” అని బాలుని కన్నమగద్దించెను. “నీవు పగవారికి భయపడ్డట్లు కనఁబడుచున్నావు, యుద్ధము వచ్చినదని తల్లడిల్లుచున్నావు, శత్రువులను దగ్ధముచేయఁగలవాఁడు ఈ బాలచంద్రుఁడు నన్ను చిన్నవాఁడని తలఁచవద్దు; అలరాజును శత్రువులు విషముపెట్టి చంపినపుడు, నాతండ్రి నన్ను కొమ్మరాజుకు అర్పించెను; వీఁడు నీ పగతీర్చునని కొమ్మరాజుకు చెప్పెను; తీరా యుద్ధమువచ్చినపుడు పందవలె మాటలాడుట తగవు కాదు” అని బాలచంద్రుఁడు కన్నమతో అనెను. సభలో ఉండిన వీరులందఱికి బాలుఁడు ఉద్రేకము కలిగించెను. ఓ కొమ్మరాజా నీవు బ్రతికియుండఁగానే నీ కుమారుని శత్రువులుచంపిరి; శౌర్యము నీయందు చచ్చినదా యేమి? ముక్కుదూలము మీఁద పొడిచినపుడు గుఱ్ఱుమనలేని నీ కోపమెందుకు? గండుకన్నమదాసా! ఆవాలనాయఁడా! సుంకరరాముఁడా! చెవులనాయకులారా! జంగిలినాయకులారా! వీరధర్మము మఱచి నిద్రించుచున్నారేమి? కాశగట్టినారు, కత్తిపట్టినారు పగయీఁదలేని పౌరుషమెందుకు? ఓ బాదన్నా నీపాటవమేదీ? పెనుమాలవారు బిరుదులను భూమిలో పాతివేయవచ్చును.

ఓ శూరులారా యుద్ధసూర్యోదయమైనది. నిద్రచాలించి లెండు లెండు అని రోషము పొంగునట్లుగా బాలుడు పలికెను. తండ్రి బాలచంద్రుని దగ్గఱకుపిలిచి శాంతపుమాటలు చెప్పెను. కాని ఆమాటలు బాలుడు వినలేదు. ఓ బ్రహ్మనాయుడా నాకు ఈ శాంతపు మాటలు చెప్పకు. శత్రువుతల తెగగొట్టుదును నాకు శంక లేదు." అని బాలుడాడెను.

కొమ్మరాజు బాలునికోపము చల్లార్చుట

బాలచంద్రుని రెట్టపట్టుకొని కొమ్మరాజు తనవద్ద కూర్చుండబెట్టుకొనెను. "నాకుమారుని అలరాజును చంపిన పగగదా నీవు తీర్తుననుచున్నావు. విషముచే చచ్చినవాడే బాలచంద్రుడను కొడుకును. బ్రతికియున్న నీవే అలరాజు అనుకొందును. శత్రువులు సంధికి వచ్చినారు. అలరాజును వారు చంపినందుకు మనము నరసింహభూపతిని చంపవలెనని ప్రతిజ్ఞ పట్టితిమి. మనరాజ్యము మనకు ఇత్తుమన్నారు. నరసింహభూపతిని మనకు ఒప్పగింతుమన్నారు. చంపినా, రక్షించినా ఆభారము మనదేను. ఇంతకంటెను మనకు కావలసినదేమిటి ? కనుక నీవు కోపమును విడువుమోయి నాయనా!" అని కొమ్మరాజు బాలుని శాంతపఱచెను. బాలచంద్రుడు కోపమును అణచుకొనెను. నలగామరాజు చెప్పిపంపిన సంధిషరతులు బ్రహ్మనాయుడు మొదలగువారు ఒప్పుకొన్నారు. నరసింహభూపతిని చంపకుండా క్షమించుటకు అంగీకరించినారు. ఇరుపక్షముల

వారికిని సంధి సమ్మతమైనది. బాలచంద్రుఁడు అనపోతును వెనుకకు పంపెను గదా. అనపోతు ఏమైనాఁడో చూతము.

అనపోతు.

అనపోతు మేడపికిపోయి మాంచాలను ముత్యాలహారము, ముద్దుటుంగరము ఇయ్యవలసినదని అడిగెను; బాలుఁడు చెప్పిన గుర్తులు చెప్పెను. ఆమె నవ్వినది. ‘‘ఇన్ని శాస్త్రములు చదివితివి; ఈ రహస్యము ఎఱుఁగకపోయితివి, మీవారందఱూ యుద్ధమునకు పోవునప్పుడు మూఁడు నెలలు గడువుపెట్టి మీ అన్నను బాలచంద్రుని మంత్రినిచేసిపోయిరి. ఆమూఁడు నెలలు దాఁటిపోయినవి. అందువలన మీ అన్న బయలుదేఱిపోయినాఁడు. పోవుచు నిన్ను మంత్రిని చేసిపోయెను. యుద్ధమునకు రాకుండా ఉండుమని నీకు చెప్పితే ఉండవని ఈ ఉపాయముపన్ని నిన్ను వెనుకకు పంపినాఁడు. నీవు యుద్ధమునకు పోఁగూడదు. మేడపికాపాడుచు ఉండవలయును’’అని మాంచాల చెప్పినది.

బాలుఁడు రావిచెట్టునకు కట్టిన తాటాకు అనపోతు చదువుట

అనపోతు ఉగ్రుఁడై యుద్ధభూమికి బయలుదేఱెను; త్రిపురాంతకమునకు చేరెను. బాలచంద్రుఁడేమయినా చెప్పినాఁడా అని అచ్చటివారినడిగెను తాటాకుమీఁద ఏమో వ్రాసికట్టి పోయినాఁడని రావిచెట్టును చూపిరి. అది అనపోతు చదివినాఁడు. ఈవిధమున ఉన్నది.

"శ్రీగిరీసుని యాన! చెన్నుని యాన!
మలిదేవరాజాన మాతండ్రి యాన;
యజ్ఞ్వాదాఖ్యారు వీరులందఱి యాన
తోసివచ్చితివేని ద్రోహమంటెడిని
బాలుని మిత్రుల ప్రాణంబులకును
తప్పినలాగాను దరలితివేని
నానలు మీఱుట యదినీతిగాదు
తనసంగడీలతోఁ దరలె బాలుండు
సాహసమున నీవు సాగిరావద్దు"

అను కఠినమైనఆనలు చదివి అనపోతు క్రుంగిపోయెను. "నేను బ్రాహ్మణుఁడను అన్ని శాస్త్రములు చదివితిని; వెలమబాలుని అన్నగా భావించితిని; కులమున కొనువని నేను బాలునిచేర లేదు. వీరుఁడను గనుక బాలునిచేరితిని; చివరకు బాలునిభార్యవద్ద అవమానము పొందితిని; బాఁకులయుద్ధములో నానేర్పుచూపవలెనని ఎంతో కుతూహలపడితిని; బ్రాహ్మణుఁడు యుద్ధము చేయలేఁడని నన్ను బాలుఁడు వెనుకకు పంపినాఁడు; ద్రోణుఁడు, కృపుఁడు; అశ్వత్థామ, బ్రాహ్మణులన్న సంగతి బాలచంద్రుఁడు మఱచెను. పరశురాముఁడు బ్రాహ్మణుఁడని బాలచంద్రుఁడు ఎఱుఁగఁడా!" అని రోషపడెను.

వీరవిక్రమయుద్ధవిభవంబు గనఁగ
భాగ్యంబు లేదాయెఁ బాపిని నేను

... ...

జన్మమెత్తితిఁగాని సఫలంబుగాదు
సఫలంబుగాని యీ జన్మంబదేల
తనవారి రక్షింపఁ దరివచ్చినపుడు
వినియోగపడనట్టి వీరరక్తంబు
రక్తమేకలుష నీరంబగుఁగాక
యుప్పొంగు చున్నది యుజ్వలశక్తి
యణఁగను నేనెత్త యణఁచిననైన
దహియింపుచున్నది దావాగ్నిరీతిఁ
ప్రాణంబులిఁక నేనుబట్టఁగఁజాలఁ
దివిరివ్యర్థంబైన దేహంబువిడుతు
స్వర్గలోకమునందు బాలునిరాక
కోరుచూచుచునుందు నెంతయువేడ్కఁ
బున్యనివాసంబు పొందియుండెదను.

అని అనపోతు చింతచేయుచు ఉండఁగా ఆమార్గమున మాడచి పోవుచుండెను. వీరమేడపిలో రాణివాసము కాచుచుండిన స్త్రీ యీమె. ఇప్పుడమె పేరులఁగలియు కారెంపూఁడికి పోవుచున్నది. ఆమెను అనపోతు పిలిచినాఁడు. నమస్కరించినాఁడు; బ్రాహ్మణుఁడు మాకు నమస్కరింపరాదు; ని కోరికయేమి చెప్పుమన్నది. "నేనుస్వర్గలోకమునకు పోవుచున్నాను. అన్నా నిన్ను అక్కడ కలిసికొందును. నికు నా ఆత్మహత్యవలని పాపము అంటదు." ఈమాటలు నామాటలుగా బాలునికి చెప్పుము" అని అన్నాఁడు;

నా జందెము, నా కాలిబిరుదు తీసికొనిపోయి బాలచంద్రునికి ఇయ్యవలసినదన్నాడు; గొడుగువారిని, అడపమువారిని, దగ్గఱకు రమ్మన్నాడు; చెప్పవలసిన మాటలు చెప్పినాడు; "నెత్తురుచూచి భయపడెదరు. పాపమని నన్ను ఆఁగఁబట్టవద్దు. మీరు దూరముగా పొండు" అని చెప్పినాడు; తలగోసికొని ధరమీఁద వ్రాలెను. ధరమీఁదపడ్డ ఆ తల నవ్వినదఁట. "ఎటువంటి భావంబో యీశ్వరుఁడెఱుఁగు."

గొడుగువారును అడపమువారునుపోయి ఈవృత్తాన్తము అనపోతుతలిదండ్రులకు చెప్పిరి. తండ్రి ఒడ్డినుల్లపురాజు. తల్లి పేరమ్మ. ఇద్దఱును వచ్చిరి. బంధువులు వచ్చిరి. విలపించిరి.

సహగమనము

భర్తతో స్వర్గలోకమునకు పోవుటకు అనపోతుభార్య నిశ్చయించుకొనెను. చందనపు మ్రాఁకులతో కాష్ఠము పేర్చిరి. భార్యాభర్తల కిద్దఱికిని దహన సంస్కారము చేసిరి.

మాడచి కారెంపూడిలో బాలచంద్రునికి జందెము, బిరుదు ఇచ్చుట.

కారెంపూడికి మాడచిపోయినది. అందరును విందులు భుజించుచుండిరి. మేడపినుండి తెచ్చిన ప్రియవస్తువులన్ని బాల చంద్రునికిచ్చి, అన్నిటికంటెను ప్రియములైనవి ఇవిగో నని, నెత్తుట తడిసిన జందెమును బిరుదును మాడచి సమర్పించెను. దానిని చూచినంతనే బాలచంద్రుఁడు బొబ్బరించెను. సంధి చేసి కొన్నను, ఇరుపక్షములవారిని హతముచేసెదనని నరసింహ

భూపతితలను నరకితీరెదనని బాలచంద్రుడు భయంకరముగా పలికెను. సంధికి వచ్చినవారి ఆశలు అడుగంటినవి. వారు తిరిగి నలగామరాజువద్దకు పోయి జరిగినదంతా వినిపించిరి. యుద్ధము తప్పదనిరి. బాలచంద్రునియందు రణలక్ష్మి ఆవేశించినది. ఎవరు చెప్పినసూ వినడు. యుద్ధము మానవలసినదని వీరులందరును బ్రతిమాలుకొనిరి. కాని అతని ఆవేశముతగ్గలేదు. తమ్ముల నందరిని దగ్గరకు పిలిచెను. వీరులనుచూచి "నేను చిన్నవాడ నని అనుకొనవద్దు. ప్రహ్లాదుడు చిన్నవాడుకాడా? సిరియాళుడు చిన్నవాడుకాడా? అంగదుడు చిన్నవాడుకాడా? కుశుడు చిన్నవాడుకాడా? అభిమన్యుడు చిన్నవాడుకాడా? వీరందరును వీరావతారములని తెలిసికొనండి. ఈనాటికిపల్నాటి సీమలో బాలచంద్రుడుగా అవతరించితిని. నన్ను బాలుడని తలచవద్దు.

పేరెబాలుడుగాని బిరుదుమగండట
బగవారికొట్టని బ్రతుకదియేల?
తలిదండ్రులను ప్రోవ దనయుడౌకర్త
మానాభిమానముల్ మగటిమిమించ
ప్రబలింప గలవారు బాలురే సుమ్ము
బాలురెపెద్దలు బల్లిదుల్ వారె
బాలురకేవృద్ధి పరికించిచూడ
పెద్దలుమతిచెడి పిరికిపోవుదురు

మనసుచలించును మాటిమాటికిని
ధైర్యంబుతగ్గు నుత్సాహంబులుడుగు
వయసుమీఱినవేళ వచ్చునాబలిమి
కీర్తికైనను నపకీర్తికైన
బాలురపైనుండు భారమంతయును
మాలమకాముని మడియంగఁ జేసి
నాయకురాలిని నయహీనఁ జేసి
పరదళంబులఁ జంపి పంతంబుతీర్చుఁ
బహుదుమురణభూమిఁ బవరంబుచేసి
మాచియాస్వర్గంబు చూఱలుగొందు

అని బాలుఁడు పలికెను. బ్రహ్మనాయఁడు యుద్ధరంగమును వర్ణించిబాలుని భయపెట్టెను; అర్జునుఁడంతటివాఁడు కర్ణుని రాకడ చూచి రథమును మరల్చుమన్నాఁడు, పసవాఁడవు, పంతములు వద్దన్నాఁడు. కాని బాలుఁడు జంకలేదు. "కొండలు బ్రద్దలు చేసెడు పిడుగు చిన్నది. నోరంతా మండించు మిరియము చిన్నది శత్రువులు అనే అడవిని కాల్చివేయఁగల నేను చిన్నవాఁడను. చిన్నవాఁడనని నన్ను నిరుత్సాహపఱచవద్దు" అని బాలుఁడన్నాఁడు. బాలుఁడు యుద్ధమునకుఁ బోవుటకు బ్రహ్మనాయుఁడు ఒప్పుకొనెను.

నాయనా! నాపేరు చెడఁగొట్టవద్దు, శౌర్యమునకు మొక్కపోనియ్యవద్దు, యుద్ధముచేసి మనపేరు నిలవబెట్టుఁ

మోయి, అని బాలచంద్రుని బ్రహ్మనాయుఁడు ఉత్సాహ పఱచెను.

యుద్ధరంగము

శౌర్యంబునకుఁ బాదు స్వర్గంపుఁ ద్రోవ
యిహపర సౌఖ్యాల కిదిపట్టుగొమ్మ
యిదెము క్తిసోపాన మిదిమూలధనము
(ఆగర్భశూరుల కాటప్రదేశ)
మిది దేవవితతుల నెన్ను నోమేలు
మెచ్చైనవీరుల కిదిపుట్టినిల్లు
(ధర్మసంరక్షణార్థంబ యిబుధులు
కదలకర క్తంబు కార్చెదుచోటు)
ఇటుకీ ర్తినొందించు బ్రహ్మాండమందు
నిదిసమరావని యిదిపుణ్య భూమి
శ్రీకంఠు శిరసంటి చెప్పెదనీకు"

అని బాలునికి తండ్రి బోధించెను. ఇఁక యుద్ధమునకు పోవలసినది అని కర్పూరతాంబూలమును శంఖతీర్థమును ఇచ్చి కుమారుని నాయఁడు దీవించెను. దండప్రణామముచేసి బాలుఁడు యుద్ధమునకుఁ బయలు దేరుచున్నాఁడు. రణభేరులు మ్రోగినవి.

నలగామరాజు తమ్ముఁడు నరసింహభూపతి యేనుఁగుపై నెక్కి యుద్ధరంగమునకు వచ్చెను. బల్లెములవారు, చొక్క చువ్వలవారు, సూరెలవారు, వెంటవచ్చిరి. ఏనుఁగులు, గుఱ్ఱ

ములు వచ్చినవి. శూలములు పట్టినవీరులు వచ్చిరి. ధ్వజములు, పడిగెలు, బిరుదుగొడుగులు, పెద్దటెక్కెములు కదలివచ్చినవి. బాలచంద్రుఁడు నరసింహభూపతి సైన్యమును చాపకట్టుగా కూల్చెను. మిగిలిన సైన్యము కలఁతనొందెను.

“చచ్చినగజముల చాటునఁదాగి
పందతనంబునఁ బడియుండువారు
పెండ్లాలఁదలఁచుక బిట్టేడ్చువారు
వల్మీకములమీఁద వసియించువారు
గడ్డిలోఁజొరఁబడి కదలనివారు
వ్రేళ్ళుచీకెడువారు వెన్నిచ్చువారు
(వెంద్రుకల్ విప్పక విదిలించువారు
నివారమనిపల్కి నిల్చుండువారు
నాయుధాల్ పడవైచి యలికెడువారు
పడలేక చతికిలఁ బడియుండువారు)
బవరంబులోఁగూలి ప్రాణజాలంబు
విడిచియుఖడ్గముల్ విడువనివారు”

నలగామరాజు సైన్యములో కొంత యాతీరుగా ఉండెను. కొందరు పారిపోవుచుండిరి. పారిపోవుచున్న సైన్యమునకు, నరసింహభూపతి యీక్రిందివిధమున ధైర్యవాక్యములు చెప్పెను.

“విఱిగిపోవుటయిట్లు వీరధర్మంబె
బాలురఁగనుఁగొని పరువిడనేల

మిమ్ముఁగాచినవారి మేలెత్యజింపఁ
బలిమి మీనరములఁ బారురక్తంబు
రాజాన్నవర్ధితరక్తంబుగాదె
ధూర్తులై నృపులకు ద్రోహంబొనర్చి
నమ్మినరాజును నట్టేటముంచి
పోవుటయేసతి? పుణ్యాత్ములారా
తనువులస్థిరములు ధనములుకల్ల
కీర్తియొక్కటే భువి కాలముగానుండు
ధైర్యహీనత వీరధర్మంబుమాని
భంగురంబై మలభాండమైనట్టి
దేహంబుకొఱకు సత్కీర్తిపోనాడి
విఱిగిపోయెదునట్టి వెఱ్ఱులుగలరె
క్షితిలోన శ్రీవీరసింహంబులకును
సమరరంగంబులే సంచారవనులు
చచ్చిన బ్రతికిన సౌఖ్యమచ్చుటనె
బుద్ధులు చెడిపాఱిపోవుదురేని
భుక్తిముక్తులు రెండుపోవును దొలఁగి
నను బాసిపోవుట న్యాయంబుగాదు
తప్పునామరణంబు తలచెడిపాఱ
మృత్యుదేవతవచ్చి మేనులనిల్చె
బంటు పంతంబులే పాఱిపోవుటలు
పరికింపఁ బెండ్లికి వచ్చుటలేదు

సమరకార్యమునకై చనుదెంచినాము
వచ్చినకార్యంబు వదిదలోఁగలిపి
బంధులు మిత్రులు పగవారునవ్వఁ
బోవుటహీనత పుట్టదన్నంబు
పోవద్దు రాజాన పోయితిరేని"

పారిపోవుచున్న నలగామరాజు సైన్యము నరసింహాభూపతి మాటలు విని తిరిగి యుద్ధరంగమున విజృంభించినది. బాలచంద్రుఁడు ఈ సైన్యమునుగూడా నరికెను. తెల్ల యేనుఁగుపైన ఎక్కి ఒకఁడు నిర్భయముగా బాలునిమీఁదికిపోయెను. బాలుడు ఏనుఁగుతలను నరకెను; కొండవలె ఏనుఁగు భూమిపై పడెను. ఏనుఁగుపైనున్న వానిని నరసింహభూపతి అనుకొని, బాలుఁడు, తలతెగకోసెను; కోసి, ఆతలను తండ్రిదగ్గఱకు తీసికొనిపోయెను. ఇది నరసింహభూపతితలకాదు, వెంకుతల అని నాయకులూ, బ్రహ్మనాయఁడూ అనిరి. బాలునికి రోషము హెచ్చినది. వీరులకు మ్రొక్కి యుద్ధరంగమునకు వచ్చెను. ఇరుపక్షములవారును ఘోరయుద్ధముచేసిరి. ఇరుపక్షముల సైన్యమూ చాలానశించినది. నరసింహాభూపతి ఎక్కడ ఎక్కడనని బాలచంద్రుఁడు వెతకసాగెను. నలగామరాజునకు సహాయముగా వచ్చిన రాజులు బాలునిపైఁగ వసిరి. బాలుఁడు కేరళవిభుని పొడిచెను; కర్ణాటరాజును చంపెను; బర్బరేశ్వరుని బాహులనతి

కేను; మాళవమహీపాలుని తల త్రుంచెను, ఏనుఁగుమీఁదనున్న నరసింహభూపతిపైకి బాలచంద్రుఁడు తారసిల్లెను. బాలచంద్రుఁడూ, నరసింహభూపతీ, అర్జునుఁడు కర్ణుఁడు పోరాడినట్లు పోరాడిరి. చివరకు బాలచంద్రుఁడు నరసింహభూపతి రొమ్మున సామంతరాగోలఁ పొడిచెను. నరసింహభూపతి మాచెర్ల చెన్నుని మదిలోనఁ దలఁచెను, అనుగురాజును ఆత్మలో నెంచెను, శీలమనాయుని చింతించి పొగడెను, బ్రహ్మరంధ్రమున ప్రాణములు విడిచెను. చచ్చిన నరసింహభూపతినిచూచి బాలచంద్రుఁడు దుఃఖపడ్డాఁడు. చుట్టూ తిరిగి,

"అనుగుభూవరపుత్ర యంగజగాత్ర
యుర్వీశతనయ యయోధ్యనివాస
మానదుర్యోధన ఐలమ్మసుతుఁడ
యోతంత్రి నరసింహ యోరాజవిభుఁడ
అపరాధిఁగాను నేనపకారిఁగాను
బాపమించుక లేదు పట్టపురాజ
మిమ్ముఁగట్టఁగఁదాళ్ళు మీరె తెచ్చితిరి
మీపాలిమృత్యువు మొలఁతనాగమ్మ
యలరాజుఁ జంపిన నాపగదీర్పఁ
బట్టి చంపితిఁగాని పాపంబెఱుంగ

అని బాలుఁడు కన్నీరు కార్చెను.

నరసింహునితలకోసి ఒకచేత పట్టుకొనెను; ఒకచేత పేగులు ఎత్తుకొనెను; సామంతరాగోల చంకనబెట్టెను; తండ్రివద్దకు బయలుదేరెను. బ్రహ్మనాయుడు చూచి, ఎదురుగాపోయి వినయముతో తలనుతీసికొనెను. బంగారుపీటమీద బంగారు పచ్చడముకప్పి గంధము కస్తూరి చల్లిరి. దానిపై తలనుపెట్టిరి. బ్రహ్మనాయుడు, వీరులు, అందరూ, తలకు మ్రొక్కిరి. బ్రహ్మనాయుడు తలనుజూచి దుఃఖించెను. బ్రహ్మనాయునిఅన్న బాదరాజు, నరసింహభూపతి తలను పట్టుకొని కన్నీరు గడ్డాన జార ఏడ్చెను. కొమ్మరాజు విలపించెను. సుంకరులు వగచిరి. గండువారు దుఃఖించిరి. కమ్మవారు చింతపడిరి. "నిన్ను రాజు పిలవలేదు. వచ్చినవాడవు వచ్చినట్లుండక, సైన్యమంతా చూచుకొంటివి, నరసింహభూపతిని చంపితివి," అని బ్రహ్మనాయుడు కుమారుని దూషించెను. బాలచంద్రునికి ఎక్కడలేని కోపము వచ్చినది. "కొమ్మరాజు కొడుకును అలరాజును శత్రువులు చంపినప్పుడు ఇదుగో పగతీర్చును, అని నన్ను కొమ్మరాజుకు ఒప్పగించితివి. అందుకై నేను యుద్ధముచేసితిని." అని బాలుడు పలికెను. బ్రహ్మనాయుడు చేసిన చెడ్డపనులను, బాలుడు వరుసగా వివరించెను. బ్రహ్మనాయునికి ఆమాటలు ములుకులైనవి. "కొడుకా! నేను పగఱకు వెన్నిచ్చి వచ్చెడు వీరుడను గాను. నీవు వెన్నిచ్చివచ్చితివి" అని బ్రహ్మనాయుడు బాలచంద్రునితో అనెను. ఈమాటలు బాలచంద్రునికి బాణము

లైనవి. పట్టరాని కోపముతో యుద్ధరంగమునకు బాలుడు పోయెను. కామాక్షినితలంచి కమ్మరకాచన్న ప్రాణములువదలెను. పాతాళగంగను ప్రార్థించి, చాకలచందన్న యుద్ధరంగమునకూలెను. మాచెర్ల చెన్నుని మదిలోన తలంచి వేలమదోక్ష్ణుడు కలనికొరిగెను. బాలచంద్రుని తక్కిన తమ్ములు కలనికి ఒరగిరి. బాలుడు రోషముపట్టలేక చేత వ్రేలాడు ప్రేవులు *గంగధారలో కలిపి కలనికివచ్చెను ; తమ్ములను చూచి కన్నీరు విడిచెను; శత్రుసైన్యమును చేతనైనంతమట్టుకు తుత్తునియలు చేసెను; చివరకు అలుగులమీద బాలచంద్రుడు వ్రాలెను. శత్రువులు అతనిని గ్రుచ్చిపట్టి యెత్తిరి. పల్నాటి బాలచంద్రుడు తమ్ములదగ్గరకు పోయెను; వీరస్వర్గముచేరెను. ప్రొద్దుగ్రుంకినది. చీకట్లుక్రమ్మినవి. యుద్ధరంగము భయంకరముగా ఉన్నది.

* నాగులేటిలో కొంతభాగమునకు కారెంపూడియందు గంగధార అని పేరు.

THE INDIA PRINTING WORKS, MADRAS.